సక్సస్‌ఫుల్ కాలేదు. ఈ ప్రభుత్వం కూడా ఈస్టు ఇండియా కమర్షియల్ కంపెనీతోటే కాక ఇంకా వేరు వ్యక్తుల తోటి సంప్రతింపులు చేసినా ఫలిత్తం రాలేదు ఇప్పుడు ఈ ముగ్గురి కౌలుదారుల గురించి చర్చలు చేస్తున్నారు. అక్కడి కార్మికులకు ఇంకా దాదాపు రూ 4 లక్షలు పేమెనుగా రావలసి యున్నది అవే కాకుండా ప్రావిడెంటు ఫండ్, గోసుగన్న సిడియస్ ఇవి అన్నీ కూడా కౌలుకు ఇచ్చే ముందుగానే వీరికి చెల్లించే ఏర్పాట్లు చేయాలి. ఇందులో పనిచేసే వారు అందరు బర్మా రిపార్ట్రియేట్స్, కౌలుకు తీసుకున్నవారు వీరు ఏనికిరారని,ఇంకా కారణాలుఏమీ చెప్పకుండా వీరందరికి పనిఇవ్వాలి.ఒక్కొక్క కార్మికునికి రూ 200 నుంచి రూ 500 దాకా రావలసిన పరియర్సు ఉన్నాయి. అవి అన్నీ ఖచ్చితముగా చెల్లించేటట్లు చూడాలి. ఈ కౌలు పైనలేజన్ ఎప్పుడు పైనలైజు చేస్తారు?

శ్రీ పి. వి. చౌదరి:—గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఆ ప్రాంతములో ఉన్న టువంటి మిల్లును నేను సందర్శించడం జరగలేదు. అయినా ఆ కార్మికులవల్ల, ఆ ప్రాంతపు శాసన సభ్యుల వల్ల వారి యొక్క సమస్యలు నేను పూర్తిగా అవ గాహన చేసుకోవడం జరిగింది ఇది కారముగా ఉన్నప్పటికి 1977 వరకు ఎంతో ప్రయత్నము చేసినా సరే రు 1 50 కోట్లు నష్టము వచ్చిన సందర్భముగా దానిని మరల పునఃప్రారంభించి అక్కడి కార్మికులకు పని కల్పించాలి అనుకుంటే స్పిన్నింగు మిల్లు, వీవింగు మిల్లు రెండూ ప్రారంభించాలి అంటే దాదాపు రు 50 లక్షల దాకా కావలసిన అవసరం ఏర్పడింది. అది పైనలైజు చేయడానికి ముందు మరొక తూరి లీజ్‌కు ఇచ్చినట్లయితే ఇది ఉపయోగపడుతుందనే ఉద్దేశం తోటి టెండర్సు కాల్‌ఫర్ చేయడం జరిగింది దానికి 4 టెండర్సు వెట్టారు. అందులో ఒకరు ఏలూరు నుంచి వచ్చిన ఈస్టు ఇండియా కమర్షియల్ కంపెనీ వారు మేము ఇచ్చిన నిబంధనలను అనుసరించి వెట్టడం జరిగింది. వారిది ఒక్కటి మాత్రమే వేలిడ్ టెండరుగా ఉంది. మరి మిగతా ముగ్గురులో ఇ యమ్.డి చెల్లించనటువంటి వారు ఇద్దరు ఉన్నారు. ఒక్కటి మాత్రమే మేము చెప్పిన నిబంధనలకు అనుసరించి ఉంది. కండిషన్సు, నిబంధనలు విషయ ములో ఎగ్రిమెంటు జరిపే ముందు సంప్రదించడానికి ఫైనాన్సు జాయింటు సెక్రటరీ, ఇండస్ట్రీస్ జాయింట్ సెక్రటరీ, హాండలూమ్స్ డైరక్టరుతో మీటింగు 28—12—78న ఏర్పాటు చేయడం జరిగింది అయితే కంపెనీకి సంబంధించిన ప్రతినిధులు ఎవరూ రానందువల్ల అది వాయిదా వేయడం జరిగింది వారితో సంప్రదించిన తరువాత 29—1—79న మేము నియమించిన నిబంధనలు, కొన్ని కండి షన్సు విషయములో వారితో సంప్రదించిన తరువాత డ్రాఫ్టు అగ్రిమెంటుకు ముందు వారు లీగల్ ఒపీనియన్ తీసుకొని ఇస్తామని వెళ్ళిపోయారు. రెండు రోజుల క్రితం మేము ఫోన్ ద్వారా వారిని సంప్రదిస్తే వారు మెమకు పోయి నట్లుగా వారి అభిప్రాయం తెలియజేశారు వారి నుంచి వ్రాత మూలకంగా ఈ దినమో రేపో అవసరం లేదని చెప్పి చెప్పడం జరుగుతుంది. వారు చెల్లించిన ధరావత్తు రు. 25 వేలు కోల్పోయే దానికి వారు ఇష్టపడివారు. ఇప్పుడు అఖ రుగా పీటిని తీసుకున్నటువంటి ఎ వి కంపైన్స్ వారు ఇవ్వవలసివవి మూడు మాసాల వేజెస్ మాత్రమే ఉన్నాయి. మొట్ట మొదట ఎ.పి. కంపైన్స్‌ను అప్పచెప్పేటప్పుడు లేబర్ కమీషనరు, ఎ. పి. కంపైన్స్‌వారు,

వర్కర్సు యూనియన్ వారు సంప్రదించిన తరువాతనే వారికి అప్పచెప్పడం జరిగింది. ఈ ఎ పి కంబైన్స్ వారు ఈ మూడు నెలలు పరియర్సు పర్ఫార్మెన్సు ఇప్పించేలా కూడా మేము ప్రయత్నము చేస్తున్నాము వారికి అప్పచేసే లెటర్ నోటీసు కూడా ఇవ్వడం జరిగింది. ఏమయినా ఇప్పుడు ఈ మూడు మాసాలవి తప్ప మిగతా వేజెస్ వారికి ఇవ్వడం జరిగింది

9-10 a.m

ఇప్పుడు ఆఖరుగా రేపు తేదీనే ఒక సమావేశం కార్యదర్శంతో ఏర్పాటు జరిగింది పర్తి సారి ఈ విధంగా కాలుకు యిచ్చి వారు పైనకకు పోవడం, మరల కొండర్స్ పిలవడం యిదంతా కాలం పోవడమే కాకుండా పర్తి నెలకు లక్షా 80 వేల రూపాయలు వారి వేజెస్ కింద యివ్వవలసిన అవసరం వున్నది, ఆ విధంగా పర్తి నెల మనం భరి చేసానికంటె పర్భుత్వమే రెండు మిల్లులు నడిపించాలనే అభిపాయానికి రావడం జరిగింది స్పిన్నింగ్ మిల్. యితర మిల్లులు కూడ ఉన్నాయి ఆ మిల్లు యజమానులతో మాట్లాడి, ఆ పాలకవర్గాలతో మాట్లాడి వారి నుండి కొంత నిధులు సంపాదించుకొని తద్వారా స్పిన్నింగ్ మిల్ నడపడం, కెమికల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వీవింగ్ మిల్ నడపడానికి నిర్ణయం తీసుకున్నాము త్వరలో ఈ కార్యక్రమం జరిపి వారికి యివ్వవలసిన వేజెస్ యిప్పించే పర్యత్నంలో ఉన్నాము అని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు.—మంత్రిగారి సుదీర్ఘమైన సమాధానం చెపుతూ తిరిగి పర్భుత్వమే నడిపించడానికి నిర్ణయించినట్లు పర్కటించారు పర్భుత్వం సాహసమైన నిర్ణయం చేసినందుకు సంతోషం, అయితే యింతవరకు జరిగిన కర్మకాండను దృష్టిలో పెట్టుకొని ఒకటిన్నర కోట్ల రూపాయలు వెచ్చించి-ప్పటికి దుర్భరమైన పరిస్థితులు పునరావృతం కాకుండా పర్భుత్వం యిప్పటి నుంచి తగిన కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ఈ కార్యక్రమాన్ని నడిపిస్తుందా?

శ్రీ పి. వి. చౌదరి —ఒకటిన్నర కోట్లరూపాయల దాకా నష్టం వచ్చింది అనే విషయంగా నాలుగు కారణాలు ఉన్నాయి. మొదట స్థాపించడానికి పట్టణానికి చాల దూరంలో ఆ స్థలం నిర్ణయం జరిగింది. ఏ చిన్న వస్తువు కావలసినా పట్టణానికి వెళ్లవలసిన అవసరం వున్నది. అక్కడ పని చేస్తున్న వారంతా కాందిశీకులు. ఇందులో అనుభవంకలిగిన వారు కారు, టెక్నికల్ పీపుల్. సూపర్ వైజింగ్ స్టాఫ్ వారు కూడ అక్కడ స్థానికంగా ఉండేవారితో పూర్తి పని తీసుకొనే చానకి అవకాశం లేని పరిస్థితులలో వారు పెరు పెంటనే వెళ్లిపోవడం, సూపర్ విజన్ తగ్గిపోవడం కూడ వున్నది పీట్నాటికంటె పర్ధానంగా అక్కడ 12000 స్పిండిల్స్ నడిపించడానికి కావలసిన వర్కింగ్ కాపిటల్ లోపంవల్ల యింతవరకు ఈ నష్టం రావడం జరిగింది అందుచేత మొట్ట మొదట 6000 స్పిండిల్స్ అనుకొన్నాము కాని 12000 స్పిండిల్స్‌తో నడిపించక పోతే పిలు లేదనే ఉద్దేశ్యంతో ఆర్థిక వనరులు తక్కువగా ఉన్నప్పటికి మిగతా కోఆపరేటివ్ మిల్లుల సహకారంతో ఆర్థిక వనరులు కల్పించుకొని పెంటనే పని పారంభించే దానికి ముందు చెప్పిన కారణాలన్నిటిని సడలించి సహాయ కార్య

క్రమాలు కూడ ఆఫీసర్స్ ఉండడానికి మిగతా కార్యక్రమాలు జరిపించి గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎలాంటి అనుమానాలకు కారణం లేకుండా చూస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య —వారికి మూడు మాసాల జీతం యివ్వ లేదు ప్రావిడెంట్ ఫండ్, సి.డి ఎఫ్ వగైరాలు యివ్వలేదు నెలకు యింత యిస్తాము అనే పద్ధతిలో వారు అంటున్నారుగాని యింత పొడుగ్గా వారు చెప్పిన సమాధానం మాకు రుచించ లేదు. మూడు మాసాలలో కార్మికులకు యివ్వ వలసిన మొత్తం, జీతాలు, సి.డి ఎఫ్ యిప్పిస్తాము అని చెప్పాలి. అలా కాకుండా వేరే చెపితే లాభం ఏమి ? నేషనల్ కోక్ స్టయిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వున్నది గదా ? హాయ్యెస్ట్ బాడి. వారికి ఎందుకు అప్పగించడం లేదు వారితో సంప్రదించడం లేదు. దీనిపై చాల పెద్ద చర్చ జరిగింది మంత్రిగారు అక్కడకు పోయి కూలంకషంగా నేషనల్ కోక్ స్టయిల్ కార్పొరేషన్‌తో చర్చిస్తారా ?

శ్రీ పి వి చౌదరి :—మొదలే నేను మనవి చేశాను. అక్కడికి పోక పోయినా వివరాలు అన్నీ తుణ్ణంగా తెలుసు ఇవ్వవలసిన పి ఎఫ్., సి.డి. గాని వెంటనే రూ 20,30,000లు చెల్లించవలసిన అవసరం వున్నది నిధుల కొరత వున్నదని మనవి చేయడం జరిగింది మొట్టమొదట ప్రారంభించి వంతుల వారీగా చెల్లించే ప్రయత్నంలో ఉన్నాము. కార్మికులకు అవసరమైన సహాయం చేయక పోతే మిల్లు నడవదు అనే విషయం గౌరవ సభ్యులకు తెలియనటువంటిది కాదు. వెంటనే కావాలంటే డబ్బు కొరత వున్నది. మూడు నెలలు అంటున్నారు చట్టరీత్యా ఆలోచించినట్లయితే ప్రభుత్వం చెల్లించవలసిన అవసరం లేదు. కారణం ఏమ టే—ఎ.పి. కంజ్యూమర్స్ వారికి లీజ్‌కు యిచ్చే సందర్భంలో వారు అట్లా అంగీకరించారు. వారి కాంలో వారు జీతాలు యివ్వవలసివున్నది. ప్రభుత్వానికి సంబంధం లేదు అని 6-1-73వ తేదీ అగ్రిమెంట్‌లో అంగీకరించారు. అయినా కూడా ప్రభుత్వం ఆ విధంగా వారికి చెల్లించాలి. వారితో వసూలు చేసుకోవాలి. ప్రభుత్వం కూడ వసూలు చేసి యిస్తామని గత సమావేశంలో కూడ చెప్పాను అప్పుడు కూడ చెపుతున్నాను. అప్పుడే వారికి లీగల్ నోటీసు యివ్వడం జరిగింది. వారితో వసూలు చేసుకోడానికి ప్రయత్నం జరిగినా కూడ మా నిధులు కొంత మెరుగు అయినట్లయితే వాటిని కూడ చెల్లించే దానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

Accident in the Coal Mine at Manuguru

258—

*8748 Q —Sarvasri M. Venkaiah Naidu and M. Yerraiah Reddy —Will the Chief Minister be pleased to state

(a) whether it is a fact that there was an accident in the Coal Mine in Manuguru on December 31st, resulting in the death of six and serious injuries to several others,

(b) if so, whether any enquiry was conducted into the accident; and

(c) if so, the findings of the enquiry?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—(ఎ) అవునండీ మణుగూరు డివిజనులోగల ప్రకాశం ఖని 2వ ఇన్‌క్లయిను ప్లేకప్పు 3-12-1978 తేది మధ్యాహ్నం గం. 12 00ల సమయంలో కూలిపోవడంవల్ల ప్రమాదం సంభవించింది. ఆ ప్రమాదంలో 6 మంది చనిపోయారు ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి మరో అయిదు మందికి స్వల్పగాయాలు తగిలాయి.

(బి, సి) హైదరాబాదులోని గనుల భద్రతా విషయాల డెప్యూటీ డైరక్టరు జనరల్ ఈ ప్రమాదం గురించి విచారణ జరిపారు ఆయన విచారణ ఫలితాలను కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖకు సమర్పిస్తారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు —సి.లో అయినవో విచారణలో తేలిన వివరాలు ఏవి అని ఉన్నది. అవి తెలియజేస్తారా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి —రిపోర్ట్ రాలేదు. విచారణ ఫలితాలు కేంద్రీ కార్మిక మంత్రిత్వ శాఖకు సమర్పిస్తారు. ఇది సెంట్రల్ గవర్నమెంట్ వారు ఎంక్వయిరీ చేసేది. డిప్యూటి డైరక్టర్ జనరల్ ఉన్నాడు. కేంద్ర ప్రభుత్వం వారి అధ్వర్యంలో పని చేసేటటువంటి ఆయన సేఫ్టి ఆఫ్ మైన్స్ వారు చూస్తూ ఉంటారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:— ఎంక్వయిరీ వారు జరిపించినా వివరాలు మనం తెప్పించుకోవచ్చు. అది వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు సభకు తెలియ జేస్తే బాగా ఉంటుంది ఆరు మంది చనిపోయారు ఈ ఆరు మందిని లారీలో తీసుకువెడుతూ ఉన్నప్పుడు లారీ కొంత మంది మీదకు ఎక్కి కొంతమంది చని పోయారు అనే వార్తలు వచ్చాయి. ఆ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చినదా? చనిపోయిన కుటుంబాలకు సింగరేణి కాలరీస్ గనుల యజమాన్యం నష్టపరిహారం చెల్లించినదా? ఆ విషయాలు తెలియజేస్తారా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి —రిపోర్టు వచ్చినప్పుడు తెలుపబడుతుంది ఎక్స్‌గ్రేషియా 500 రూపాయలు యిమీడియేట్‌గా యివ్వారు ఒక్కొక్కరికి కాంపెన్‌సేషన్ ఎకార్డింగ్ టు లా డిటర్‌మిన్ చేసి యిస్తారు. లారీలో వెళుకు పోయినప్పుడు యాక్సిడెంట్ అయి చనిపోయినారనేది యదార్థం కాదు

श्री ज्ञानप्रकाश (दर्सी) . मोन्नूगूर कोएले की खान मे जो दुर्घटना हुई उसका कारण क्या है ? चेसनाले की दुर्घटना के बाद सेफटी डिविजन आर्गनाइजेशन स्थापित किया गया था । फिर भी यह दुर्घटना क्यो हुई क्या सेफटी डिविजन बराबर काम नही कर रहा है ? क सैमेन कमपेनजेशन एक्ट के अनुसार क्या उन लोगो को पेमेन्ट किया गया ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — చస్నాలా ఎక్వయిరి తరువాత సేఫ్టికి సంబంధించిన చర్యలు తీసుకోడానికి రిఆర్గనైజ్ చేయబడింది. దానికి అనుగుణంగా యివ్ స్పెక్షన్స్ పిడియాడికల్‌గా చేస్తున్నారు. ఇది ఎందుకు జరిగింది, ఏమి కారణం అని వారి రిపోర్టు వస్తేగాని చెప్పలేదు. కాంపెన్‌సేషన్ లేబెల్టుగా ఏమి

ఉన్నదో ఆ బేసిస్ మీద యివ్వబడింది. రిపోర్టు తరువాత ఎక్స్‌గ్రేషియా లాంటి యిస్తాము అన్నారు. ఆ వివరాలు యింకా రాలేదు.

శ్రీ సి హెచ్. కాశయ్య:— ఈ సంఘటన 31వ తేదీ జరిగింది గనిలో కార్మికులు చనిపోయారు ఈ కార్మికులు కొత్తగూడెం వారు. 40 మైళ్ళ దూరంలో కొత్తగూడెం చేర్చడానికి సింగరేణి యాజమాన్యం లారీలు ఏర్పాటు చేసినది ఆవేశనలో ఉన్న అనేక మంది కార్మికులు, స్నేహితులు బంధువులు డెడ్ బాడీస్‌ను కొత్తగూడెం రెండు లారీలలో బయలుదేరడం, ఒక లారీకి చారిలో 9.20. a. m. యాక్సిడెంట్ కావడం, యాక్సిడెంట్‌లో నలుగురు చనిపోవడం, 20 మందికి గాయాలు తగలడం, అందులో కాళ్లు విరిగిన వారు ఉన్నారు, నేను స్వయంగా హాస్పటల్‌కు వెళ్ళి చూడడం జరిగింది చనిపోయిన కుటుంబాలకు కాంపెన్‌సేషన్ వున్నది చనిపోయిన కుటుంబాలలో వారికి ఒకరికి ఉద్యోగం యిచ్చే సాంప్రదాయం వున్నది. ఏదో రిహాబిలిటేషన్ జరుగుతుంది. చేతులు విరిగి, కాళ్లు విరిగి మూడు మాసాలు, ఆరు మాసాలు హాస్పటల్‌లో ఉండవలసిన వారు ఉన్నారు పెంపరరీ ఎంప్లాయీస్, మూడు సంవత్సరాల నుంచి నాలుగు సంవత్సరాల నుంచి చేస్తున్నవారు. వారు హాస్పటల్‌లో వైద్యం చేసుకొన్నటువంటి రోజులలో వారి కుటుంబాలకు తిండి గడవడానికి ఏర్పాటు లేదు. ముఖ్యమంత్రిగారు సానుభూతితో పరిశీలన చేసి లారీ యాక్సిడెంట్‌లో కాళ్లు చేతులు విరిగి, గాయలు అయి సింగరేణి కాలరీస్ హాస్పటల్‌లో ట్రీట్‌మెంట్ పొందుతున్న వారికి ఆ కుటుంబాలు జీవించడానికి హాస్పటల్‌లో ఉన్నంతవరకు వెల వేతనం యిచ్చి ఆర్థిక సహాయం చేస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా. ఆ వివరాలు నా వద్ద లేవని మొదటనే మనవిచేశాను మీరు చెప్పిన యాక్సిడెంట్‌లో చెబ్బలు తగిలినవన్నారు. ఆ వివరాలన్ని కనుక్కుని' వారికి ఏ విధంగా సానుభూతితో సహాయం చేయడానికి వీలుంటుందో పరిశీలన చేస్తానని మనవిచేస్తాను.

Declaration of Sircilla and Jagtiyal Tqs. as Disturbed Areas.

259—

*3930-G-Q -Sarvasri Ch Rajeswara Rao and Ch Kasaiah :— Will the Chief Minister be pleased to state·

(a) the reasons for curbing the normal civil liberites of the people in the two taluks of Sircilla and Jagtiyal in Karimnagar district by declaring those taluks as disturbed areas,

(b) whether it is a fact that the existance of the outmoded feudal exploitation is the chief cause behind the unrest previaling in that area, and

(c) if so, the steps taken by the Govhrnament to bring down the feudal forces and provide help to the rural poor?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి :—(ఎ) పెరిగిపోతున్న తీవ్రవాదుల చట్ట విరుద్ధ చర్యలను అణచి వేయడానికి కరీంనగరు జిల్లాలోని సిరిసిల్ల, జగిత్యాల తాలూకాలను కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించడం జరిగింది. అంతేకాని ప్రజల పౌర హక్కులను రద్దు చేయడానికి గాని తగ్గించడానికి గాని కాదు.

(బి) తీవ్రవాదులు తమ కార్యకలాపాలతో ప్రభుత్వ అధికారాన్ని నీరు కావాలన్న ధ్యేయంతో కీలక ప్రదేశాలలో స్థావరాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారు తీవ్రవాదుల వ్యూహంలో ఒక భాగమే ఈ ప్రాంతంలో వారు సాగిస్తున్న చర్యలు. అయితే, వారు భూస్వాముల దౌర్జన్యాలకి సంబంధించి చెదురు మదురుగా జరిగే సంఘటనలతో తమ కార్యకలాపాలను ఉదహరించ జూస్తుంటారు

(సి) బలహీన వర్గాల వారి పరిస్థితులను మెరుగు పరచడానికై ప్రభుత్వం భూగరిష్ట పరిమితులు, పేదలకు మిగుల భూమి పంపణీ, రుణ సాహాయం, వెట్టి చాకిరి రద్దు వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల అమలు, ఇళ్ల స్థలాల కేటాయింపు, పాడి పశువుల కొనుగోలు గొర్రెల పెంపకం మొదలైన వాటికి సరళ నిబంధనలపై రుణాలు ఇవ్వడం మొదలైన పెక్కు చర్యలను తీసుకొంటు నది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు — అధ్యక్షా, ప్రశ్నలో అడిగిన బి సి. లకు ముఖ్యమంత్రిగారి నుండి సూటిగా సమాధానం రాలేదు ఈ అతివాదుల దుందుడుగు కార్యకలాపాలు విస్తరించడానికి అక్కడ నెలకొని వున్న పాతకాలపు భూస్వామ్య దోపిడీ విధానం అవునా, కాదా ? గ్రామీణ పేద ప్రజలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రకటిస్తున్న భూ సంస్కరణలు మొదలయిన వాటిని సక్రమంగా అమలు జరపడం వలననే, అవి ఏమేరకు ఉరుగుసున్నాయనే సంతృప్తి ప్రజలలో కలిగినప్పుడే యిటువంటి కార్యకలాపాలు అరికట్టడానికి వీలవుతుంది. కాబట్టి, ఆ వివరాలు ప్రభుత్వం వారు చెబుతారా ? ముఖ్యంగా, తమ అనుమతితో ఒక విషయం వారి దృష్టికి తీసుకవస్తాను, ఈ భూస్వాముల దౌర్జన్యానికి ఒక మచ్చుతునక చెబుతున్నాను. సిరిసిల్ల నా నియోజక వర్గం. నిజాంబాద్ అనే గ్రామంలో వెంకటరెడ్డి అనే పట్వారీ భూస్వామి 150 ఎకరాల బంజరు భూమిని, ప్రభుత్వ భూమిని, దొంగ పట్టా తీసుకుని చట్టాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది. ఫస్టు ఆగస్టు నాడు నేను, తహసిల్దారుతో వెళ్ళి వెలిశాను. ఇప్పటికీ వెలికి రాలేదు. ఆ తరువాత, యీ మోసం చేశాడని, పైరిమాఫేసి వున్నదని పట్వారిగిరి నుంచి సస్పెండు చేశారు. ఇప్పటికి ఆరు మాసాలైంది, ఇప్పుడు జనార్ధనరెడ్డిగారి ఆర్డరుతో ఆరు మాసాలై పోయింది కాబట్టి అది తిరిగి రీఇన్ స్టేట్ చేయవచ్చు. తిరిగి ఆ భూములు ఆయన కిందకి తెచ్చుకుంటాడు. తిరిగి పాత పద్ధతిలోనే అంతా కొన సాగిస్తాడు ఇటువంటి పరిస్థితివున్నప్పుడు సస్పెన్షన్ను, కాకపోతే కమ్యూనిస్టును, కాకపోతే కాంగ్రెసువారు ఎవరైనాసరే, పరిస్థితులు యీ విధంగా కొనసాగుతున్నప్పుడు దీనిని వ్యతిరేకిస్తూ ముందుకువచ్చే అవకాశముంది. ఈ వైపైరాజకీయ చర్యలవల్ల సమస్య పరిష్కారం కాదు. ట్టుదిట్టంగా, పకడ్బందీగా అక్కడ కొనసాగుతున్న విధానాన్నే మార్చే పద్ధతిలో చర్యలు తీసుకోవాలి. వెంటనే

ఆ భూస్వాములు ప్రజలపై చేస్తున్న అక్రమాలను అరికట్టే కార్యక్రమాలను ఖచ్చితంగా తీసుకుంటారా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి — అధ్యక్షా, గౌ. సభ్యులు చెప్పిన స్పెసిఫిక్ కేసు గురించి సమాచారం ఇప్పుడు నా వద్ద లేదు. దానిని తప్పకుండా నోట్ చేసుకుని, వెంటనే చర్యలు తీసుకోమని ఆదేశాలు యిస్తాను

(శ్రీ) సి హెచ్ రాజేశ్వరరావు — ముఖ్యమంత్రిగారి దృష్టికి యింకొక సమస్యను కూడా తీసుకువస్తున్నాను జగిత్యాల, సిరిసిల్ల ప్రాంతాలలో ప్రముఖ యువక నక్సలైట్ నాయకుడు ఎం కోటేశ్వరరావును మొన్న ఏప్రిల్ 7వ తారీకున మధ్యాహ్నం అరెస్టు చేశారు. ఆయనను ఈ కేసుల్లో పెడతారు. ఈ తతంగమంతా ఉంటుంది. ఆయన తల్లిదండ్రులు నా వద్దకు వచ్చారు. మొర పెట్టుకున్నారు. మా అబ్బాయికి ప్రాణ ప్రమాదమున్నది. భూస్వాములందరూ కలిసి ప్రాణ ప్రమాదం కల్పించే పరిస్థితి వున్నది అని. ఈ విషయంలో వెంటనే ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని—న్యాయబద్ధమైన చర్యలు తీసుకోండి, అతని ప్రాణానికి తగిన రక్షణ కల్పించే భాధ్యత తీసుకోవాలని నేను మనవిజేస్తున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —ప్రాణ రక్షణకు తప్పకుండా బాధ్యత— జాగ్రత్తగా చూసుకోమని పోలీసువారికి ఆదేశాలు ఇస్తాను.

(శ్రీ) సి హెచ్. కాశయ్య —అధ్యక్షా, కల్లోలిత ప్రాంతాలు అని ప్రకటించక పోతే, ఆ రెండు తాలూకాలలో యీ ప్రభుత్వం వ్యవహరించే స్థితి లేదా? నార్మల్‌గా మీకు వున్న అధికారాలు చాలవా? కల్లోలిత ప్రాంతాలు అని ప్రకటించడం వలన—'షూట్ ఎట్ సైట్' అనే ఒక పెద్ద అధికారాన్ని తీసుకోవాలనే కుతూహలంతో చేయడంతప్ప మరొకటి కాదేమో. ఈ కార్యకలాపాలను అణిచివేయడానికి ప్రభుత్వానికి నార్మల్‌గావున్న అధికారాలు చాలవా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి :—ఎక్కడ జరుగుతూవుండే అల్లకల్లోలాన్ని అణచడానికి నార్మల్ పద్ధతులు సరిపోవనే ఆలోచనతోనే యిది చేయబడింది జనసామాన్యానికి ఒక విశ్వాసం, సెక్యూరిటీ కల్పించడం కొరకు యిది ఉద్దేశించ బడింది.

(శ్రీ) సి హెచ్. రాజేశ్వరరావు —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకువస్తున్నాను. ఈ డిస్టర్బ్‌డ్ ఏరియాస్ యాక్టులో పనిష్‌మెంట్స్ ప్రొవిజన్ పెద్దదిగా వుండగా, అదనంగా పోలీసువారికి షూట్ ఎట్ సైట్ ఎందుకు పెట్టిందీ అర్థం కావడంలేదు. కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి, జగిత్యాల తాలూకాలే కాక, మంధని తాలూకాలో కూడా పెట్టారట. అది ఇంకా తియ్యలేదు. ఇది నామకార్థం, పనిష్‌మెంట్ యొక్క స్ట్రెంత్ తప్ప ప్రభుత్వ కార్యకలాపాలకు అడ్డంవచ్చే దేమీలేదు. మీకువున్న సి. ఆర్. పి. సి., ఐ. పి. సి. ప్రకారం, ప్రభుత్వంయొక్క పోలీసు సిబ్బంది జాగ్రత్తగా పనిచేస్తే అక్కడ ఏమి జరిగినా కంట్రోలు చేసే శక్తి మీకువున్నది. ఈ కల్లోలిత ప్రాంతాల ప్రకటన—

అనవసరంగా భారతదేశవ్యాప్తంగా తెలంగాణాలో ఏదో సాగుతున్నదని — బ్రహ్మాండమైన కల్లోలాన్ని కలిగిస్తున్నది. ఈ పరిస్థితుల దృష్ట్యా కల్లోలిత ప్రాంత ప్రకటన ఉపసంహరించుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —పరిస్థితి మెరుగుపడితే, ఉదాహరణకు, శ్రీకాకుళంలో మొన్న మేము విత్ డ్రా చేసినట్లుగా తప్పకుండా చేయడం జరుగుతుంది.

Location of Alluminium Factory in Vizag District

260—

*3165 Q-Sarvasri V Sanyasi Naidu, S. Alwar Das and K Govind Rao.—Will the Chief Minister be plesed to state:

(a) whether it is a fact that a team of foreign experts has conducted survey in K.O. Peta, and Srungavarapukota areas in Visakhapatnam district for the location of Alluminium Factory;

(b) if so, the place decided to be suitable,

(c) the persons who participated in the survey on behalf of the Government of Andhra Pradesh along with the said team of experts; and

(d) if no person participated, the reasons therefor?

డా. యం. చెన్నారెడ్డి —(ఎ) సభ్యులు ప్రస్తావించినది అల్యూమినా ప్లాంటును గురించి అయితే సర్వే జరిపిన మాట నిజమేనండీ.

(బి) సోవియెట్ సలహాదారుల బృందంవారి సిఫారసులు ఇంకా అందలేదు

(సి) సోవియట్ బృందం విశాఖపట్టణం జిల్లాలోని వివిధ ప్రాంతాలను సందర్శించినప్పుడు వారితోపాటుగా ఈ క్రింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార్లు పాల్గొన్నారు.

1. ప్రభుత్వ కార్యదర్శి పరిశ్రమల, వాణిజ్యశాఖ.
2. గనులు, భూగర్భశాఖ డైరెక్టరు, హైదరాబాదు.
3. జిల్లా కలెక్టరు, విశాఖపట్టణం
4. ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పోరేషను జనరల్ మేనేజరు
5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి చేయిర్మను, ఇతర సీనియరు అధికార్లు.
6. పబ్లిక్ వర్క్స్‌శాఖ నీటిపారుదల సూపరింటెండింగు ఇంజనీరు
7. రోడ్లు, భవనాల సూపరింటెండింగు ఇంజనీరు.
8. పాంతీయ అభివృద్ధి అధికారి పరిశ్రమలు, పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టరు.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నంగాదు,

శ్రీ కె గోవిందరావు —వారికి సూచించిన స్థలం ఏది ? అందులో 9-30 a.m. ఫైనలయిజేషన్ ఏమయినా జరిగిందా ?

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి :—పోవియట్ ఎక్స్‌పర్ట్స్ అన్ని స్థలాలు దర్శించిన తరువాత శృంగవరపుకోట, కృష్ణదేవిపేట (సప్లర్ల డిపాజిట్లకు దగ్గరగా) రెండూ బాగుంటాయని ఆలోచిస్తున్నట్లు తెలిసింది సప్లర్లవద్ద ఎక్కువ క్వాంటిటీ బాక్సైటు డిపాజిట్లు ఉండడంవల్ల కృష్ణదేవిపేటకు ప్రిఫరెన్స్ ఇస్తున్నట్లు కనబడింది. కాని ఫైనలు నిర్ణయం ఏమీ కాలేదు.

శ్రీ ఎస్. ఆళ్వారుదాసు :—ఈ అల్యూమినియం ప్లాంటు ఎక్కడ పెడతారు? ఎంత టైములో ఫ్యాక్టరీ కన్‌స్ట్రక్షన్ ప్రారంభిస్తారు ?

డా ఎమ్ చెన్నారెడ్డి ఇది అల్యూమినా ప్లాంటు, అల్యూమినియం ప్లాంటు గురించి కేంద్రప్రభుత్వ ఆలోచనలో లేదు, సంవత్సరం లోపల రిపోర్టు ఇస్తామని వారు అన్నారు ఇంకా రావలసివుంది కేంద్ర ప్రభుత్వం ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రెంటిలోను ఉన్న డిపాజిట్లక్రింద ఎంత ఇన్వెస్ట్ చేయాలనే నిర్ణయం తొందరలోనే ప్రకటిస్తాం అంటున్నారు. అది జరిగిన తరువాతగాని మనకు సరిగా తెలియదు

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి —ఒరిస్సాలో ఒకచోట ఆంధ్ర ప్రదేశ్‌లో ఒకచోట కేంద్రప్రభుత్వం పరిశీలన చేస్తున్నది. ఇక్కడ రావడంవరకు ఖాయమే గదా. ఎప్పటిలోగా మెటీరియలైజ్ అయే అవకాశం ఉంది. అంచనాగానయినా సూచించగలుగుతారా ?

డా. ఎమ్. చెన్నారెడ్డి —ఇక్కడ రావడం ఖాయం ప్రాజెక్టు రిపోర్టు రావడానికి వారు స్టడీ చేస్తున్నారు. అది రావాలి. కొన్ని మాసాలలో రిపోర్టు ఎక్స్‌పెక్టు చేయవచ్చు ఈ సంవత్సరం ఎంత ఇన్వెస్ట్‌మెంట్ చేస్తారన్నది కేంద్ర ప్రభుత్వం పరిశీల చేస్తున్నది రెండు ఫ్యాక్టరీలకు ఎంత డబ్బు పెడతారో దానిని బట్టి ఊహించుకోవచ్చు.

శ్రీ పి. శ్రీరామమూర్తి :—ఇప్పటికే విశాఖపట్టణం చుట్టుప్రక్కల పరిశ్రమలు ఎక్కువైపోయి పొల్యూషన్ ఎక్కువైపోవడం చూస్తున్నాము. శ్రీకాకుళం వెనుకబడిన జిల్లా, ఎక్కువ సముద్రతీరం ఉంది, కొండప్రాంతం కూడా ఉంది అటువంటిచోట్ల పరిశ్రమలు పెట్టే ప్రతిపాదన ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తారా ?

డా. ఎమ్. చెన్నారెడ్డి :—డిపాజిట్లు ఎక్కడ ఉన్నాయో అక్కడ పెట్టాలి కృష్ణదేవిపేటవద్ద సప్లర్లవద్ద డిపాజిట్లు ఎక్కువగా ఉన్నాయి. దానిని ఆధారంగా చేసుకుని ఆలోచిస్తున్నారుతప్ప మరొకటి కాదు. మరొక విధముగా చేయడం సాధ్యం కాదు.

శ్రీ గౌతు లచ్చన్న :—రష్యన్ కొలాబరేషనుతో అల్యూమినా ప్లాంటు మాత్రమే కాకుండా స్టీలు ఫ్యాక్టరికికూడా వారినుంచి టెక్నికల్, ఫైనాన్షియల్ సహాయం తెచ్చుకోవాలనే కార్యక్రమం ఉంది. రెండూ ఒకేసారి జరిగే అవకాశం ఉందా ? ఇందువల్ల ఆలస్యమయే అవకాశం ఉందా ?

డా. ఎమ్. చెన్నారెడ్డి —రెండూ క్లాష్ అయే పరిస్థితి ఉండదు. రెంటికి దారికే కేంద్రప్రభుత్వ నిధులు దృష్టిలో పెట్టుకుని రష్యన్లు వేర్వేరు సంస్థలతో రిపోర్టులు తయారు చేయిస్తున్నారు. ఆపని చేసేవారు ఈపనికి, ఈపని చేసేవారు ఆపనికి అడ్డం రారు.

(శ్రీ) కె రంగారావు —ఆన్ ఎ పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్, సర్ — ఇందాక జవాబు చెబుతూ ఆర్. దమయంతీదేవి బదులు విజయలక్ష్మి అని జవాబు చెప్పాను. ఈ సవరణను మన్నించవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు —వారు చెప్పిన సమాధానం సవరించుకోడానికి వారికి అవకాశం ఉంటుంది. చైర్మన్ పేరు విజయలక్ష్మి అని చెప్పినప్పుడ అది కరక్టేనా అని అడిగాను అప్పుడుకూడా విజయలక్ష్మి అన్నారు. దమయంతీదేవి పేరు చెప్పడం ఇష్టంలేక తద్వారా బైటకు వెళ్ళడానికి విజయలక్ష్మి పేరు క్రొత్తగా కల్పించి చెప్పారా?

(శ్రీ) కె. రంగారావు .—వెంకయ్యనాయుడుగారు చెప్పిన దురుద్దేశం ఏమీ లేదు. పొరపాటు తప్ప మరేమీ ఉద్దేశం లేదు.

Reorganisation of State Excise Dept

262—

*3622-Q-Sri Kasu Venkatakrishna Reddi:—Will the Minister for Excise be pleased to state:

(a) whether the Government propose to reorganise the whole set-up of the State Excise Department;

(b) if so, the reasons for the same; and

(c) when the reorganisation is likely to take effect from?

ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ) పి. గంగారెడ్డి.—

(ఎ) అట్టి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదు.

(బి), (సి): ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

Control On Molasses of Khandasari Sugar Factories

263—

*3333 Q –Sri V. Sobhanadreeswara Rao:—Will the Minister for Excise be pleased to state:

(a) whether the Government propose to lift the control on molasses of Khandasari Sugar Factories to enable them to withstand the new sugar policy; and

(b) if so, the time by which the control will be lifted ?

(శ్రీ) పి. గంగారెడ్డి:—

(ఎ) ఖండసారి మొలాసిస్సుపైగల కంట్రోలు ఎత్తివేయాలన్న ప్రతిపాదన ఏది ప్రభుత్వ పరిశీలనలో లేదు.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—కొన్ని వందల ఖండసారి ఫాక్టరీలుంటే ఈ సంవత్సరం కొద్దిగా కూడా పని చేయడం లేదు. అవి నిలదొక్కుకోడానికి సహకారం ఇవ్వాలి కదా. మొలాసిస్ పై కంట్రోలు వీరికి తీసివేస్తే రైతులకు ఏమైనా ఇప్పించడానికి వీలుంటుంది. ఈ ప్రతిపాదన ఆలోచించకపోడం విచారకరం. పునఃపరిశీలన చేస్తారా ?

(శ్రీ పి. గంగారెడ్డి —దీనిపై దీర్ఘంగా ఆలోచించాను. 45 వేల టన్నులు ఎస్‌టిసి ద్వారా ఎగుమతి చేయాలని నిర్ణయం చేసాము.

Short Notice Questions and Answers

Death of a Harijan Youth in Shaipeta Village

264–A

S N Q No.3940-J–Sarvasri Ch. Rajeswara Rao, Poola Subbaiah:- Will the Chief Minister be pleased to state

(a) whether it is a fact that a harijan youth Kondayya, a tractor driver was beaten to death on 13–1–1979 in Shaipeta village of Kavali Taluk in Nellore district; and

(b) if so, the action taken by the Police?

డా. ఎమ్. చెన్నారెడ్డి :—

(ఎ) అవునండీ.

(బి) మొత్తం ఆరుగురు నిందితులను (1) జి. కొండయ్య, (2) జి. వెంకటేశ్వర్లు, (3) జి. రమణయ్య, (4) జి. రమణమ్మ (5) జి. సుబ్బమ్మ, (6) జి లక్ష్మమ్మలను అరెస్టు చేయడం జరిగింది. వారిపై కావలిలోని జుడీషియల్ ఫస్టుక్లాసు మెజిస్ట్రేటు కోర్టులో 27-2-1979 తేదీన ఛార్జిషీటు దాఖలు చేశారు ఆ కేసు విచారణలో ఉంది. మొదటి ముగ్గురు ముద్దాయిలు జైలులో ఉన్నారు. మిగతా ముగ్గురికి జామీను ఇవ్వబడింది.

(శ్రీ పి. సుబ్బయ్య :—చచ్చిపోయిన హరిజనుడు కొండయ్య కుటుంబానికి ఏమైనా నష్ట పరిహారం ఇవ్వడానికి ఆలోచిస్తారా ?

డా. ఎమ్. చెన్నారెడ్డి :—చట్టం ప్రకారం జరుగుతుంది.

Traffic Problem near Shankaramath

264—B :

S.N.Q.No.3937–P Sarvasri B. Machendra Rao, Ch. Lakshmaiah :—Will the Minister for Home be pleased to state.

(a) Whether the Government have appointed any Committee with the City MLAs for obtaining suggestions to control the traffic problem near Shankaramath. Nallakunta junction as assured by the Minister;

(b) if so, the date of appoaintment of the committee and the suggestions offered by them;

(c) if not, the reasons therefor,

(d) whether it is also fact that in the small lane opposite to Shankaramath leading to Excise Co'ony, traffic is being jammed every day near the railway bridge, particularly during the peack hours and also in the nights upto 9 00 p.m ,

(e) the remedial measures prospsed to be taken by the Government to avoid the traffic jam thereby causing delay of hours together of passeagers to cross the 20 ft. length under bridge, and

(f) whether the Government proposed to the Railway authorities to wide the bridge as has been done near Malakpet and if so when?

9-40 a m Sri M M Hashim —(a)Advisory Committees have been formed in each of the 6 traffic circles of City in June 1978 The Advisory Committee of traffic circle, Nimboliadda under which Shankramath, Nallakunta Junction folls have offered suggestions that pushcarts near Tourist Hotle 'T' junction and at other places should not cause obstruction to the free flow of traffic and the auto drivers should be made to stand at the place alloted for autorickshaw in front of Tourist hotel and that those autorickshaws that refuse to ply on meter charges at Kachiguda Railway Station should be booked and the auto stand at Fever hospital should be kept clear for auto parkiug.

(c) Does not rise.

(d) & (e) It is a fact that there is heavy volume of vehicular traffic during peak hours in the lane opposite to Shankermutl connecting the Excis colony under the railway bridge In order to relieve congestion on this bit of narrow road, one way is being introduced from 9 to 11 A.M. and 5to 8 P.M This will cosiderbly help in clearing the congestion

(f) The proposal will be taken up with the Railway authorities.

Sri B. Machendra Rao —Are you calling for the objections from the public before the imposition of the one way traffic?

Sri M.M. Hashim —I have been told by the Commissioner of Police that the meetings of the Committees were being called for and the attendence is very low. He also called for the objections and advice by the Committees at various places but the response is very low

Sri B Machindra Rao — What are the steps taken to avoid traffic congesion in the peak hours?

Sri M M. Hashim :—As I said they have adopted one way traffic at different timings.

Sri S Jaipal Reddy —Is it not true that on account of under hand dealings in the office of the City Commissioner of Police, that licences are being given to Theatres indiscriminately, leading to traffic congestion? Will the Government scrutinise this matter more closely?

Sri M M Hashim —It is not connected with the question, Sir However, I will examine that

Sri B Machinder Rao —Is there any coordination between the Municipal Carporation, Urban Development Authority and Police Department in formulation of these one way traffics and issuance of licences to Theatres?

Sri M M. Hashim —The question was about a particular place i e Shunkar mutt, Sir, and I have answered that If the member want to answer their questions,they can put a separate question I will certainly answer their (Interuptions) questions

Sri B Machindra Rao —Is there any motivation from others in making these one way traffics?

Sri M M Hashim —There is no motivation Sir For the convenience of the public, these one way traffics were imposed If there is any inconvenience we can re examine

Yesterday, I clearly asked the Members to cooperate with me. When we are going on with a particular new thing, there will be objections. Some shop-keepers and some foot-path vendors, somebody would object and we cannot stop doing good things.

Sri B Machindra Rao —There must be some coordination. There is no coordination now Let him reconsider the whole issue, Sir.

Sri P Subbaiah.—In view of the inconvenience caused to the public. would the minister re-consider the one way traffic imposed? To go to a furlong in Chikkadpally, one has to go one and half mile round about the way This is causing much inconvenience and would the Minister reconsider this?

Sri M M Hashim —Definitely I will re-consider But one clarification I want to make, Sir. when I do some thing there is opposition . when I do not do some thing there is the opposition.

Sri S Jaipal Reddy —The problem of traffic congestion in certain areas is making havoc and causing much inconveninece to the public They are largely caused by the indiscriminate issue of licence to the theatres Will the Government take suitable steps to see that these issue of licences are properly scrutinised?

Sri M M. Hashim —I will examine all the suggestions.

శ్రీ యం వెంకయ్యనాయుడు :—నగరంలో పెట్టిక ట్రాఫిక్ కంట్రోలు వల్ల ప్రజలలో అసౌకర్యము, అసంతృప్తి ఏర్పడింది. పత్రికలలో కూడా చాలా వార్తలు వచ్చాయి ఏవో కారణాలు మనస్సులో పెట్టుకుని వన్ వే ట్రాఫిక్‌ను పెట్టారనే వదంతులు కూడా వున్నాయి కనుక పోలీసు వారు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి వారు, కార్పొరేషన్ వారు కలసి కూర్చుని చర్చించి ఒక అభిప్రాయానికి వచ్చి ఒక కొత్త సిస్టమ్ ఎవాల్వ్ చేయాలి.

Sri M M Hashim —I will examine.

MATTERS UNDER RULE 329

re (1) Fire Accident in Visakhapatnam on 7-3.1979 resulting in the loss of lives and property

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —దీని గురించి ఒక విషయం మనవి చేయాలి

మిస్టర్ స్పీకర్ —నిన్న చెప్పారు కదా. ముఖ్యమంత్రిగారు ఏమి చెబుతారో ముందుగా వినండి. తరువాత. . . .

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —నిన్న చెప్పాను ఇవాళ కూడా చెప్పాలి. 329 క్రింద ఒక విషయం సభ దృష్టికి తీసుకురాదలచుకున్నప్పుడు ముందు మేము చెప్పాలి, తరువాత దానికి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :—నిన్న చెప్పారు. రెండోసారి మరల చెప్పడం. . .

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి .—ఎలా జరిగిందో, ఏ పరిస్థితులలో జరిగిందీ చెప్పలేదు.....

మిస్టర్ స్పీకర్ —ఈ ప్రాక్టీసు మంచిది కాదు, ఇకముందు ఒక వద్దతి పెట్టుకుంటే బాగుంటుంది. మంత్రిగారు వున్నప్పుడే మాట్లాడదాము. రెండు సార్లు ఎందుకు ? .

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ముఖ్యమంత్రిగారు నిన్న లేదు చెప్పవలసిన అంశాలు చెప్పలేదు. డెలిబరేట్‌గా చెప్పలేదు. ఒక విషయం మాత్రమే తమ దృష్టికి తీసుకువచ్చాను.....

మిస్టర్ స్పీకర్ —రెండు సార్లు మాట్లాడటం మంచిది కాదు. ప్రాక్టీసు మార్చుకొందామంటే బిజినెస్ ఎడ్వైజరి కమిటీలో కూర్చుని మార్చుకుందాము.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —అక్కడ మాట్లాడుకోవచ్చు. ప్రిన్సిపల్ మాట్లాడుకుందాము. ఇప్పుడు నేను ముఖ్య మంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలు తీసుకురావలసివుంది.

9-50 a.m.

అధ్యక్షా, విశాఖపట్నములో కనీవినీ ఎరగనటువంటి ఘోరమైనటువంటి అగ్ని ప్రమాదం జరిగింది. మొత్తం పది వేల మంది నిర్వాసులైపోయారు. రెండు వేల పూరి పాకలు పూర్తిగా ధ్వంసం అయిపోయి సర్వస్వం కోల్పోయారు ఏ రకమైన దిక్కు మొక్కు లేనటువంటి పరిస్థితిలో పడ్డారు. ఇందులో 5 మంది చనిపోయారు. ఆరుగురు ఆడవారు, యిద్దరు పిల్లలు ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చేది ఏమంటే దాదాపు 100, 150 గజాల దూరములో ఫైరు స్టేషను వుంది, కాని వారు సహాయానికి రాలేదు పోర్టు ట్రస్టు నుండి ఫైర్ సర్వీసువారు ఎన్ ఎ డి నుండి వారు వచ్చారు. కాని దగ్గరలో వున్నటువంటి ఫైరు డిపార్టుమెంటు వారు తగిన సహాయం అందజేయలేకపోయారు ఎందుకు? అయితే కేవలం వారిని మాత్రం నిందిస్తే లాభం లేదు వారు నీరు దొరకడం లేదు అంటున్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ ఎడిషన్‌లో వ్రాసింది చదువుతాను Mr. Srinamulu Naik Regional Officer said that water scarcity is a major problem in fighting the fire. He said that there were 17 static water tanks in Visakhapatnam, but since all of them were in a dilapidated condition they were of very little use in the emergency 17 వున్నవి, ఒక్క చానిలో నీరు లేదు మొత్తం అన్ని పాడు అయి వున్నవి అంటే విశాఖపట్నంలాంటి మేజరు సిటీలో ఘోరమైన అగ్ని ప్రమాదము జరిగితే నీరు నిలవ చేసుకునే అవకాశం లేని పరిస్థితులు అక్కడ వున్నవని ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను దానిని రెమిడీ చేయడానికి ప్రయత్నం చేయాలి ఆ పరిక్కడే 100, 150 గజాల దూరంలో ఫైరు స్టేషను వుంది, వారు ఉదాసీనంగా వచ్చారని చెప్పారు, ఒకవేళ 150, 200 గజాల దూరములోనే పోలీసు బ్యారెక్స్ వుంటే వారి సహాయం పొందవలసింది అటువంటిది జరిగినట్లు వార్తలు లేవు అటువంటివి వుంటే ఇన్వెస్టిగేట్ చేయాలి కానిస్టేబులరీ వున్నప్పటికి ఏ రకమైనటువంటి సహాయం జరుగలేదు అంటే యిదే పదే పదే జరుగుతున్నది, ఏదైనా పర్మనెంటుగా నిర్మాణం చేయాలనే ప్రయత్నం జరిగింది. ఇప్పుడు యిక్కడ ఉన్న వినాయక్ గారు స్పెషల్ ఆఫీసరుగా వున్నప్పుడు ఏదైనా చేయాలని ఎంతో ప్రయత్నం చేశారు, కాని ఒక యిబ్బంది వచ్చింది, మొత్తం 10 ఎకరాల స్థలం. అందులో 7 ఎకరాలు ఎండోమెంట్సు వారివి. ఎకరాకు రెండు వేల రూపాయల చొప్పున యిస్తామని మున్సిపాలిటీలో తీర్మానం పాసు చేసి మేము తీసుకొని పక్కా బిల్డింగ్సు కడుతామని ఆ అవకాశం ఇవ్వమని వారు అడిగారు. అయితే ఎండోమెంట్సువారు భీష్మించి కూర్చున్నారు. 80 రూపాయలకు చదరపు గజం చొప్పున యివ్వాలన్నారు. పని జరగలేదు డబ్బు వుంది. స్లం యింప్రూవ్‌మెంటు క్రింద నోటిఫై చేశారు. కాని ఎక్వయిరు చేయడానికి అవకాశం లేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని మొత్తం భూమిని స్వాధీనం చేసుకొని పర్మనెంటు భవనాలు నిర్మిస్తే తప్ప లాభం లేదు.

ఇక 150 రూపాయల చొప్పున సాధారణంగా యిచ్చే దానివల్ల లాభంలేదు ఎక్కువ సహాయం కావాలి. తీసుకన్నటువంటి మెజరు తెలియజేశారు వర్మ నెంటు బిల్డింగ్సు కడతామనే మాట యీ సందర్భములో ప్రకటన చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్ ఆల్వార్ దాసు —అధ్యక్షా, చాలా ఘోరం జరిగిపోయింది ఎమర్జన్సీ మెజర్సు ఎంతైనా అవసరముంది. ప్రభుత్వముద్వారా వారికి పెంచినే రిలీఫ్ కావాలంటే ముఖ్యమంత్రిగారి ద్వారా మనవి చేసుకుంటేనే అది సాధ్యం అందుచేత సావధానంగా రెండు మాటలు చెప్పడానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

తమకు తెలుసు. అది నా నియోజకవర్గపు నడిబొడ్డున వున్న మురికివాడ. విశాఖపట్నం అంతా మురికివాడలే. 2200 హట్స్ వున్న ప్రదేశం. 15 వేల మంది హరిజనులు జాలరులు నివశిస్తున్నారు. వారందరు కూలినాలి చేసుకొని రిజా తొక్కుకొని జీవించేవారు సంపాదించుకున్నదానిలో ఏమైనా మిగులుతే బ్యాంకులో దాచుకొనే అలవాటు వుండనివారు ఏదో కుండలోనో పెట్టెలోనో దాచుకుంటే అవి కూడ కాలిపోయి సర్వనాశనం అయిపోయి స్మశానంలాగా తయారు అయిపోయింది ఆనాడు దివిసీమలో ఎంత ఘోరం జరిగిందో యీనాడు అంత ఘోరం జరిగింది కట్టడానికి బట్ట లేదు పెట్టరు లేదు భోజనం లేదు ఏ ఆస్థి లేదు. అందరు ఆర్ఫన్స్ అయిపోయారు. ఎంతైనా ఆదుకోవలసిన అవసరముంది. వెంటనే వారికి రెండు వారాలు ఎక్కువైనా అన్నదానం కల్పించి భోజనం ఏర్పాటు చేయాలి. చెంబు తపాలా అన్ని పోయినవి 150 రూపాయలు యిస్తే సరిపోవు. 1956లో స్లం యింప్రూవ్‌మెంటు యాక్టు వచ్చినా క్రిందటి ఏడాది ఒక 30 కోటిపై చేశారు. అందులో ఒకటి యీ కొబ్బరితోట ఒక కోటి 5 లక్షలతో మల్టీస్టోరీడ్ బిల్డింగు కట్టడానికి ఆ రోజు హౌసింగు మినిష్టరుగా వున్న దాసుగారు స్కీము వేయడం జరిగింది ఆ హౌసింగు స్కీం వెంటనే సాంక్షన్ చేయాలి స్పెషల్ రిలీఫ్ ఇవ్వాలి. ఇవి అన్ని ఎనౌన్స్ చేయాలి. ఆ మురికివాడల్లో మన తోటి సోదరులు జంతువులకన్నా కష్టంగా బ్రతుకుతున్నారు అలాంటిచోట్ల ఎప్పుడు అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడలాంటి చోట్ల మురికివాడల యింప్రూవ్‌మెంటుకు పథకాలు చేపట్టాలి. దీనిగురించి ముఖ్యమంత్రిగారు సెలవు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. బి. సిద్ధయ్య —అధ్యక్షా, 150 రూపాయలు యిచ్చే బదులు గాకుండా ఒక్కొక్క గుడిసెకు 500 రూపాయలు యిస్తే బాగుంటుంది. 8 మంది చనిపోయారు. చనిపోయినవారికి ప్రత్యేకంగా—ఒక కుటుంబంలో ముగ్గురు చనిపోయారు—ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల చొప్పున నష్టపరిహారం యిస్తే బాగుంటుంది. ఆ కుటుంబాలవారికి తాత్కాలికంగా గుడిసెలు వేసుకోడానికి అడవి కర్రలు, మట్టలు యిచ్చేదానికి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

Dr M Chenna Reddy —Kobbari thota is a slum area located in Visakhapatnam town covering an area of 10 :7 acres A major fire accident occurred in this slum are on 7-3–1979 at 11–30 A M It started in the house of Smt Kadavala Appayyamma, wife of Late Samudiam and spread to the entire Kobbari thota slum area due to strong winds at that time Entire area gutted in one hour Fire engines worked till late in the evening and put off the entire fire

2 The following persons were caught in the fire and charred to death

1 Smt Devali Narasamma, W/o Late Gata, aged 60 years.

2 Smt Akkireddi Chellamma, W/o Achaiah aged 55 years

3 Smt Pusarla Appalanarasamma aged 30 years

4 Smt Dunepakala Achamma, W /o Late Pentaiah aged 60 years

5 Smt Mcehikalla Laxmi,W/o Ramana. aged 28 years

6 Smt Pothabathula Laxmikantam, W/o Nelam Kondayya, aged 38 years

7 Sri Aakkireddy Achayya, aged 60 years.

8 Kum Akula Ammajee. D/o Amrutham, aged 4 years

3 Enquiries revealed that the cause of the fire is purely accidental

4 Ten Bags of rice have been cooked and feeding arreangments were made to the fire victims on the night of 7-3– 979 Feeding arrangements for lunch on 8-3–1979 were made at Government cost Dock Labour Board workers, Sai Baba Sangham and Business people of the area have comeforward to feed the victims on 8-3–1979 night and on 9-3–1979 also.

5. House to house enumeration completed. Number of houses gvtted 1824 Number of extensions gutted 621. The Collector, Visakhapatnam ordered payment of of Rs. 500/— each to the legal heirs of the deceased The Collector has also sanctioned an amount of Rs 3,20,175/–towards relief and rehabilitation. (Rs 150/- for each of the 1824gutted houses aud Rs 75/- for each of the 621 gutted extenstons)

6 Eight persons sustained burn injuries and four of them were sent to the hospital for treatment and they are progressing. Relief will be given to the injured persons basing on injuries sustained by them. Two nearby School buildings are arranged for temporary stay

of fire victims. Flood lights and water supply have been arranged by the Municipality Arrangements were made for the cremation of the dead bodies after inquest with the help of Prema Samajam Police night patrol arranged

7. The total estimated loss is Rs 7,57,450/-

అధ్యక్షా, దానితోబాటు గౌరవనీయులైన సభ్యులు చెప్పిన విషయాల గురించి నేను రెండు, మూడు మాటలు చెబుతాను. ఇది ప్రతి సంవత్సరం జరుగుతున్న దురదృష్టకరమైన విషయం. ఇప్పుడు గౌరవసభ్యులు ఒక మాట చెప్పారు. ఎండోమెంట్సు భూమి కావడంవల్ల, నెగోసియేషన్సు కాకపోవడంవల్ల పర్మనెంటుగా సెటిల్ కావడం లేదని అన్నారు ఆ విషయాన్ని నేను వివరంగా విచారణ చేసి అది తొందరలో పరిష్కారం అయ్యేట్లు ప్రయత్నం చేస్తాను. దగ్గరగా ఉన్న ఫైర్ ఇంజనులు ఎందుకు రాలేదు, దూరంగా ఉన్నవారు వచ్చారు అని గౌరవసభ్యులు అన్నారు. దానిలో వారికి రిటివసతి లేక జరుగుతున్నదనే మాట చెప్పారు. ఇదివరకు ఆ లోటును తీర్చడానికి ఆ ఆఫీసరు ఏమైనా ప్రయత్నం చేసాడేమో నాకు తెలియదు. కాని అది ఏమైనా ఉంటే దానిని పరిష్కారం చేయడానికి తొందరలో ప్రయత్నాలు చేయమని ఆదేశాలు ఇస్తాను లాండు పెటిల్ చేసి స్లం ఏరియాలకు పర్మనెంటుగా కట్టడానికి, డెవలప్ చేయడానికి అవకాశాలు ఏమి ఉంటాయో, మేము ఏవిధంగా చేయగలుగుతామని వివరంగా పరిశీలన చేయాలని వారికి ఆదేశం ఇస్తాను మేము స్వయంగా కట్టించడమా లేక హడ్కో వారినుంచి అప్పు తీసుకొని చేయించడమా అనే విషయాల గురించి పరిశీలన చేయించడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను వారికి రిలీఫ్ గురించి గౌరవసభ్యులు చెప్పారు ఇప్పుడు కొంపరరీగా వారికి కొన్ని షూలు బిల్డింగ్సులో ఏర్పాటు చేశారు. రిలీఫ్ అండ్ రిహబిలిటేషను రెండింటిని దృష్టిలో ఉంచుకొని ఏ చర్యలు తీసుకోవాలో విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —ముఖ్యమంత్రిగారు చేసినటువంటి ప్రకటన చాలావరకు సంతృప్తికరంగా ఉంది. వెంటనే వారు చర్య తీసుకుంటామని చెప్పినందుకు చాలా సంతోషం. అక్కడ తిరిగి ఈ 150 రూపాయలతో పాకలు వచ్చే పరిస్థితి లేకుండా హడ్కోనుంచి డబ్బు తెచ్చి పర్మనెంటుగా బిల్డింగ్సు ఏర్పాటు చేసే దానికి అవకాశం ఉందేమో పరిశీలన చేస్తామని చెప్పారు. ఆ పని మాత్రం ప్రారంభించి మళ్ళీ పాకలు లేవకుండా బిల్డింగులు లేచేట్లు చూడాలని కోరుతున్నాను. ఈ లోగా ఎండోమెంట్సుతో ఆ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. దయచేసి దానిని గురించి ఆలోచన చేస్తారా ?

డాక్టరు ఎం. చెన్నారెడ్డి :—చేస్తాము.

re (2) The death of two persons and loss of Jaggery, due to fire accident at Anakapalli, Visakhapatham Dt

(శ్రీ కె. గోవిందరావు —అధ్యక్షా, 6 వ తేది సాయంత్రం అనకాపల్లిలో ఒక బెల్లం గోడౌనులో ఒ- తీవ్రమైన ప్రమాదం జరగడం, అందులో బెల్లం లోడింగు చేసేటటువంటి ఇద్దరు కళాసీలు కాలి మసి అయిపోవడం జరిగింది దానితోబాటు వారిని రక్షించడానికి ప్రయత్నం చేసిన 5 గురు కార్మికులు అగ్నికి గురికావడం జరిగింది. ఒకటి, రెండు లక్షల రూపాయల విలువచేసే బెల్లం కాలి పోయింది మొగతా విషయాలు ఎలాగున్నా చనిపోయిన కార్మికుల కుటుంబాల రక్షణకోసం ప్రభుత్వం కనీసమైన సహాయాన్ని అందజేసి వారిని ఆదుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ దీనిమీద ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్ మెంటు చేయాలని కోరుతున్నాను

Dr M Chenna Reddy —Fire accident occurred on 5—3—79 at about 10 p m, in the godown of Sri Malla Sambasiva Rao situated in Neednamdoddi area of Anakapalli town The godown is under the lease of Sri Gouri Trading Company for storing jaggery on an annual rent of Rs 2,000/- Sri Gaju Suribabu is the Managing Partner of the Company The godown consists of three compartments, each compartment consists of three tiers erected inside the godown on wooden stuctures with bamboos The jaggery lumps are being stored on these wooden and bamboo tiers and on g ound floor On 5–3–1979 at about 10 p m while storing jaggery lumps after unloading from the lorry on the second and third tiers of the middle compartment of this godown the jaggery lumps already stored on the third tier rolled down on the second tier and the wooden frame collapsed While storing jaggery lumps the labour used kerosine lamps for lighting purposes in the godown Due to collapse of wooden bamboo frame and on account of rolling of jaggery lumps on the kerosine lamps the lampsweredamagedand the kerosine spread over the godown and caught fire The kalasis and maistries working in the godown jumped down from the tiers and tried to escape from the fire. One kalasi by name Vidarsi Brahmalu son of Sambasivarao aged 18 could not come out of the godown due to fall of one wooden rafter on him The other kalasis tried to save him but could not due to flames and smoke. The deceased were charred to death Fire services controlled the fire. Two compartments of the godown were completely damaged On 6–3-79 while clearing the debris another dead body was discovered It was in a completely charred condition It was identified as the dead body is that of Sadhu The dead body of Brahmalu was taken by his

father and none claimed the body of Sadhu Sadhu is reported to be an orphan boy and has no relatives Both the deceased are aged 18 years In this incident three other kalasis received burn injuries and they were admitted in the hospital for treatment The Collector ordered monetary relief of Rs 500/- to the legal heirs of the deceased The estimated loss of jaggery is one lakh, the estimated loss of godowns is Rs 75 000, The cause of the fire is purely accidental

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి — అధ్యక్షా, ఇక పరిమాదం జరిగింది. అది అనుకోనిది తలవని తలంపుగా జరిగింది అందులో వున్నటువంటి వస్తువులు చనిపోయారు వారికి ఏమైనా కంపెన్సేషను కావాలి. అటు ప్రభుత్వం ఇచ్చే ఏర్పాటు ఏమైనా చేస్తారా? వెంటనే ప్రభుత్వం తరపున కొంత రిలీఫ్ ఇచ్చి గొడౌన్ మేనేజిమేంటు నుంచి కూడా కొంత డబ్బు వచ్చేదానికి అవకాశం ఉంటే ఆ ప్రయత్నం కూడా చేయాలని మనవిచేస్తున్నాను ఇటువంటి ప్రమాదం మళ్ళీ జరిగినట్లు లేకుండా ఉండడానికి ఇంకా ఏమైనా నివారణ చర్యలు తీసుకోవాలి ఆ విషయంలో శ్రద్ధ తీసుకుంటారా?

డాక్టరు ఎం చెన్నా రెడ్డి — కంపెన్సేషను 500 రూపాయ చొప్పున కలెక్టరు గారు వెంటనే ఇచ్చారని మనవిచేస్తాను ఆ గొడౌను యజమానుల నుంచి కూడా నష్టపరిహారం క్రింద ఇచ్చేటటువంటిది ఏమైనా ఉంటే అది కూడా చూడమని కలెక్టరుకు ఆదేశం ఇస్తాను. ఇటువంటి సంఘటనలు జరుగకుండా సేఫ్టి లేబర్ లాస్ ప్రకారంగా సేఫ్టి ప్రొవిజన్ కోసం ఉండే చర్యలను అమలులో పెట్టడానికి, వాటి వివరాలు చూడడానికి ఏర్పాటు చేస్తాము.

(3) Search warrent issued for the search of the house of Sri T Venkatappaiah M L C

Dr M Chenna Reddy— According to the information given by the Collector and the Superintendent of Police Khammam no documents having bearing on Bonded Labour were found during the search done on 7-3-1979 A copy of the search proceedings was handed over to Sri T Venkatappaiah by the Sub–Inspector of Police in-charge of the search warrent

10-10 a m (శ్రీ ఎం వెంకయ్యనాయుడు .—అధ్యక్షా, నిన్న మనవి చేశాను. ముఖ్య మంత్రిగారుకూడా నిన్న లేరు ఈ విషయం, రాష్ట్రంలో వున్నటువంటి మన శాసన సభ్యులనే కాకుండా యావత్తు ఆంధ్ర ప్రజానీకాన్ని కలవర పరచినటువంటి విషయము దీంట్లో ఏదో నిగూఢ విషయం ఏదో దాక్కుంది అనే ఉద్దేశంతో దీనిని ఆలస్యము చేస్తున్నారు అనే భావము కల్పించడంకోసం కొంత మంది ప్రయత్నం చేయడం జరిగింది. మరి నిన్న జరిగినటువంటి సోదా ఈ విషయములో స్పష్టత మనకు బయటపడింది. సెర్చి సందర్భంలో జరిగిన అవకతవకలు

కొన్ని నేను సభ దృష్టికి తీసుకువచ్చాను. ముఖ్యమంత్రిగారు, మరి ఆరోజు శాసన మండలి అధ్యక్షులు, (వెంకటప్పయ్యగారు, నేను కొత్తగూడెము వెడుతున్నాను అని చెప్పిన తరువాత) వారు ముఖ్యమంత్రిగారికి తెలియజేశారు ముఖ్యమంత్రి గారు నేను ఈ విషయాన్ని ఖమ్మంజిల్లా అధికారులకు తెలియజేశాను అని చెప్పడం జరిగింది మేము కొత్తగూడెం వెళ్ళిన తరువాత ఖమ్మం జిల్లా అధికారులను విచారిస్తే, సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుతో మాట్లాడినప్పుడు, ప్రతిపక్ష నాయకులు గౌరవనీయ రోశయ్యగారు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుని, సబ్ కలెక్టరుని కాంటాక్టు చేసినప్పుడు వారు మాకు ఎటువంటి ఇన్ఫర్మేషను రాలేదు, వెంకటప్పయ్యగారు ఇక్కడికి వస్తున్నారు అని చెప్పి మాకు తెలియదు, మేము సెర్చికి సిద్ధముగా లేము అని చెప్పడం తరువాత సబ్ ఇన్స్పెక్టరుని, సర్కిల్ ఇన్స్పెక్టరుని కాంటాక్టు చేసినప్పుడు వారుకూడా మాకు ఇన్ఫర్మేషన్ లేదు అంటూ దొరికితే అప్పుడు మేము ప్రయత్నము చేస్తాము అని చెప్పడం జరిగింది. మరునటి రోజు ఉదయం 9 గంటలకు మరల మేము సెర్చి చేస్తాము అని చెప్పివారు 10-20 నిమిషాల వరకుగూడా సెర్చి చేయడానికి అక్కడికు రాలేదు, మరి ప్రభుత్వము ఇక్కడ శాసనసభలో వాయిదా ఇచ్చినప్పుడు, అదేవిధంగా శాసనమండలి అధ్యక్షులుగానే వెంకటప్పయ్యగారు చెప్పినప్పుడు మరి ఈ విషయం ఎందుకు జిల్లా అధికారులకు తెలియదు? తెలిసినా ఊరికే కావాలి అనే దెబ్బలేటుగా వారు, ముందు మనం సెర్చి చేయవద్దు అని చెప్పి ఎఫిడవిట్స్ దాఖలు చేశాము కాబట్టి. వాయిదా అడిగాము కాబట్టి ఇప్పుడు మీరే అడిగినప్పుడు మేము ఎందుకు చేయాలి అనే ధోరణిని వారు తీసుకున్నారా? వారు అనాడు ప్రదర్శించిన మొండి పట్టుదలనే ఈనాడూ ప్రదర్శించాలి, కొనసాగించాలి అనే ధోరణి వారిలో స్పష్టంగా కనబడిందని నేను మీద్వారా సభకు తెలియచేస్తున్నాను. లేకపోతే వారు వేయిట్ చేస్తే, నైటు సైము సెర్చి చేసినా నాకు అభ్యంతరం లేదు అని వారు నేను సిద్ధముగా ఉంటాను అనిచెప్పి చైర్మన్‌గారికి వ్రాసి యిచ్చినపుడు క్రింద ఉన్న అధికారులకుకూడా నేను అవిధంగా వ్రాసిఇస్తాను అని చెప్పినప్పుడు వారు సెర్చి చేయకుండా కావాలి అని ఆలస్యము చేయడంలో ఉన్న ఔచిత్యము ఏమిటో నాకు అర్థము కావడంలేదు. అదేవిధంగా సెర్చికి తీసుకువచ్చిన పంచాస్ విషయములోకూడా ఇంతకు ముందు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. వారికి ఆ ఏరియాలో గౌరవప్రదమైన వ్యక్తులను పంచాస్‌గా తీసుకురావలసి వుండగా ఆ ఏరియా గానివారిని దూరంలో వుండేవారిని తీసుకురావడం మరల ఇంకా ఇద్దరిని తీసుకువచ్చి ఏమయ్యా నలుగురిని తీసుకువచ్చారు అని అంటే ఆ ఇద్దరికి ఆరోజు మీరు అభ్యంతరం చెప్పారు మరి ఈరోజు మరల ఇద్దరిని తీసుకవచ్చాము అని అన్నారు. ముఖ్యమంత్రిగారి దృష్టికి ఒక విషయము తీసుకవస్తాను. పోలీసు ఆఫీసర్లు ఏమి అన్నారు అంటే మీ సెర్చిలో ఉన్న నిబంధనల ప్రకారం ఆ పంచాస్ ఇద్దరు గౌరవప్రదమైన వ్యక్తులుగా ఉండాలి అని అంటే గౌరవప్రదమైన వ్యక్తులు కావాలి అంటే చాల సైము పడుతుందండి అందుకని వీరితో సెర్చి కొనసాగిస్తున్నాము అని చెప్పడం జరిగింది. ఇది నాముందు, ప్రతిపక్ష నాయకులు రోశయ్య

గారి ముందు ఇంకా రామారావుగారు అనేకమంది శాసనసభ్యులు ఉండగా చెప్పారు. అంటే వారికి ఇవ్వబడిన ఆదేశాలను, వారికి ఉన్న ప్రొవిజనులు వాళ్ళంతట వాళ్ళే వైలేట్ చేశారు అన్న విషయం దీనిద్వారా స్పష్టంగా తెలిసింది. ఈ సోదాలో అక్కడ ఏమీ లేదు అని ఇప్పుడు మనకు తెలియడంద్వారా సబ్ కలెక్టరు ఆనాడు దురుద్దేశంగా వ్యవహరించాడు అన్న విషయం స్పష్టంగా తెలిసింది అని చెప్పి మీద్వారా మనవిచేస్తున్నాను, ఇప్పటికయినా ప్రభుత్వము ఈ విషయంలో ఏమి ధోరణిని అవలంబించుతోంది, ప్రభుత్వము ఏమి చర్య తీసుకోబోతోంది? ప్రభుత్వం ఏవిధంగా ఈ విషయాన్ని పరిశీలించబోతోంది అన్న విషయాన్ని స్పష్టం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇలాంటి విషయాలలో ఇంతకుముందు అనేక మారులు వచ్చినప్పుడు ఎంక్వయిరీ పెండింగు ఉండగా, ఆఫీసర్లు ఇచ్చిన ఉత్తర్వులు పొరబాటు అని ఆర్.డి.ఓ.ను వారికంటే క్వాజీ జుడిషియల్ అథారిటీ ఉన్నప్పటికీకూడా, ఇన్ కమ్‌టాక్సు ఆఫీసర్స్‌ని వారికికూడా క్వాజీ జుడిషియల్ పవర్సులో వారు చెక్కి చేసినప్పటికీకూడా ట్రాన్స్‌ఫర్ చేసిన ఉదంతాలు, వారిపై చర్యలు తీసుకున్న ఉదంతాలు అనేకం మన ఆంధ్రప్రదేశ్‌లో గాని బయట రాష్ట్రాలలోగాని జరిగిన ఉదంతాలు మనకు తెలుసు కొన్ని ఉదంతాలు మన శాసనసభ దృష్టికి తీసుకురావడం జరిగింది. మరి ఈ దృష్ట్యా ఇప్పుడు జరిగిన సంఘటన దృష్ట్యా రాష్ట్రములో ఉన్నటువంటి శాసనసభల యొక్క గౌరవాన్ని కాపాడడంకోసం, శాసన సభ్యులయొక్క హుందాతనాన్ని కాపాడడంకోసం ప్రభుత్వం ఏమి చర్య తీసుకోబోతోంది తెలియజేయవలసిందిగా మీద్వారా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

Sri S Jaipal Reddy —Sir, when this question arose for consideration in the House, an impression was created by the Government that the Member concerned had somethin to add; and he Member had been fortunately cleared of that cloud and the dirt The stand of the Opposition stands vindicated and the Government's stand is condemned. It is not merely the honour of the Member which has beenvindicated but it is the honour of the House that has been vindicated. What the Government has to say on this?

Mr. Speaker:-It is not the Government's case that there is some incriminating material in the house of Sri T. Venkatappayya, M.L.C. That is not the Government's plea.

శ్రీ సిహెచ్. కాళయ్య :—ఈ సంఘటనలో వెంకటప్పయ్య గారి పరువు ప్రతిష్టలు చాల తీవ్రముగా దెబ్బ తిన్నాయి అన్న వాస్తవాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. మనమందరము అర్థము చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం కూడా బాధ్యతతో ఈ విషయాన్ని అర్థము చేసుకోవలసిన అవసరం ఉంది. కొందరు అధికారులు దురుద్దేశంతో అనుభవం లేకుండానో లేక ఈగో వల్లనో చేస్తున్నటువంటి వ్యవహారాలు ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రభుత్వము ఎంత బదనామ్ అయ్యే పరిస్థితిలో పడిపోయిందో మరి చాని పట్ల వెంకటప్పయ్య గారికి జరిగిన అవమానంగాని, శాసన సభ్యులకు జరిగిన అవమానం

గాని, అధికారుల చేష్టలవల్ల ప్రభుత్వానికి ముఖ్యమంత్రి గారికి జరిగినటువంటి ఈ పరాభవమునుగాని ప్రభ లదృష్టిలో ఏదైతే పడిపోయిందో దాని పట్ల వివరంగా ముఖ్యమంత్రి ఆలోచనచేసి చర్య తీసుకోవలసిన అవసరం ఉందని నేను మీ ద్వారా ముఖ్య మంత్రి గారికి జ్ఞాపకం చేస్తున్నాను.

(శ్రీ సి.పెంచల్ జంగారెడ్డి :—అలు ఈ బాండెడ్ లేబరు ఏక్టు క్రింద వ్యవసాయ పాలేర్లు ఏ విధంగా వస్తారో నాకు అర్థము కావడంలేదు. ఈ విధంగా జరిగితే సామాన్య జనం చాలా బాధ పడుతున్నారు. అధికారులు తమ యొక్క అధికారాలు దుర్వినియోగం చేస్తూ చాల ఇబ్బంది పెడుతున్నారు. కాబట్టి ఇది మిస్ యూజు చేసేప్పుడు దాని మీద ఆపకుండా చర్య తీసుకోవాలని ముఖ్య మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

డాక్టరు ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, గౌరవనీయులైన లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు పంపించిన సమాచారము ఖమ్మం జిల్లా అధికారులకు అందజేయబడింది. కాని మాకు అది అందలేదని వారు గౌరవనీయ సభ్యులతోచెప్పినట్లుగా చెప్పారు. చీఫ్ సెక్రటరీగారు స్వయంగా సెక్రటరీపొలిటికల్ వారు ఇద్దరిలో ఎవరో ఒకరునేరుగానే హరికి చెప్పినారు. అయినా అవి క్రిందకు కూడా పంపించినాము.అయితే సెర్చి మీరు ఇన్ని గంటలకు చేయడి, చేయకూడదు అనేమాట నేను చెప్పలేదు. వారు రాత్రి పూట చేయకూడదు అనుకున్నారు. అది అంతా వారు చేయవలసిన బాధ్యత. మేము కలగించుకోవడం బాగుండదు అది ఇది వరకు చాల స్పష్టంగా చర్చించాము కాబట్టి నేను తిరిగి పునశ్చరణ చేయదలచుకోలేదు. వారు తెచ్చినటువంటి సాక్షులు (పంచాస్) వారు కూడా సరి అయిన వారా కాదా అనేది తగిన చోట చెప్పడం బాగుంటుందిగాని మేము ఏమీ చెప్పలేము. మెటీరియల్ ఉందేమో అన్నప్పుడు, సెర్చి వారెంటు వచ్చినప్పుడు ఉన్నది ఏమో అనే అనుమానంతో ఇస్తారు. అసలు ఉన్నది అనే విశ్వాసంతో ఇచ్చినాడా లేదా అని కాదు. ఉన్నదేమో అన్న అనుమానం మీద ఇస్తారు. నేను మొదటి నుంచి మీకు స్పష్టపరుస్తు వచ్చాను ఏదో ఉంది అని మాకు దీంట్లో ఏమీ బోక్యము లేదు. వారి దగ్గర ఆ మెటీరియల్ లేకపోతే మేము సంతోషపడతాము. ఉంటే ఆ కేసు నడుస్తుంది. అంతకుతప్ప మాకు, ఎట్లా లేదో చూస్తాము అని మాత్రం లేదు, ఏదో ఉంది అని చెప్పి మేము లెజిస్లేటరుకి వ్యతిరేకంగా ఒక స్టాండును తీసుకొని ఏదో ఉంది అని చెప్పే మాట మేము ఎప్పుడూ చెప్పలేదు. చాసివల్ల మాకు పరాభవము అని గౌరవ సభ్యులు అన్నారు గాని అది వారు ఎట్లా అర్థము చేసుకున్నారోగాని అది సరి అయినది కాదు. ఉన్న పొజిషన్ క్లారిఫై చేసి, ఉన్న పొజిషన్‌లో ఏ విధంగా మేము ఏక్టు చేయగలుగుతామో అన్నది చెప్పడానికి చెప్పినానుగాని అంతకుమించి ఇందులో పరాభవముగాని గెలుపుగాని లేదు. వెంకటప్పయ్యగారి ఇంటిలో ఏమీ దొరకనందుకు వారితోబాటు నాకు కూడా చాల సంతోషంగా ఉంది. దానికి వారిని అభినందిస్తున్నాను. నాకు ఏమీ ఇందులో అయ్యో పట్టుపడలేదు అనే బాధ

లేదు. బాండెడ్ లేబరు గురించి గౌరవనీయులు గంగారెడ్డి గారు చెప్పినట్లు అది పేరుగా ఉంది. దానిపైన పరిశీలన చేస్తాము. అవసరమైతే నేను వారితో చర్చ కూడా చేస్తానని మనవి చేస్తున్నాను.

(శ్రీ గౌతు లచ్చన్న :—ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వారు ఏదో కలగచేసుకున్నారు, చేశారు అని కాదు మేము తెచ్చిన సమస్య ఏమిటంటే ఒక విధాన సభ సభ్యుని యొక్క, గౌరవానికి భంగము కలిగించే సంఘటన జరిగింది కాబట్టి ప్రభుత్వం దీనికి బాధ్యత వహించి తగినటువంటి రక్షణ కల్పించాలని చర్య తీసుకోవాలని అనే దృక్పథము మాత్రమే తప్ప ఇందులో రాజకీయము ఏదో చేసింది అని కాదు. ఆ గౌరవ సభ్యునికి జరిగిన అమర్యాద గురించి ప్రభుత్వంలో ఇంతవరకు చలనం లేదు అని బాధ పడుతున్నాము తప్ప మరేమీ లేదు. నేను మనవి చేసేది ఏమంటే ఈ కేసు వ్యవహారం గురించి విడిచిపెట్టి, ఒక ఉద్యోగి, సబ్ కలెక్టరు, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ హోదాలో అధికార దుర్వినియోగం చేయడం అనేది రుజువు అయినప్పుడైనా ప్రభుత్వం తగిన చర్య తీసుకుంటుందా ?

14-20 a.m. (శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—మన అందరికి ఆతృత కలిగించే విషయం ఒకటి ఉంది. వెంకటప్పయ్యగారికి అవమానం జరిగిన విషయం మేము చాలా తీవ్రమైన విషయంగా తీసుకుంటున్నాము. వాళ్ళు వాళ్ళ ధోరణిలో పార్టీ మనస్తత్వంతో వ్యవహరిస్తున్నట్లుగా మేము అర్థం చేసుకుంటున్నాము. వారు కాదన్నా మాకు అభ్యంతరం లేదు. మేము వెంకటప్పయ్యగారికే కాదు వీరన్నగారికి అవమానం జరిగినప్పుడు కూడా బాధపడ్డాము. శాసనసభ్యులు ఎవరికి అన్యాయం జరిగినా అందరం బాధపడినప్పుడే మనం న్యాయం చేసిన వారం అవుతాము. జనం దగ్గిరకుపోయి ఎవరు చెప్పుకునేది వారు చెప్పుకుంటారు అనుకుంటాను. People are the ultimate Judges మేము కూడా దానిమీద ఇంకా వత్తిడి చేసే పోరపాటు చేయదలచుకోలేదు. వెంకటప్పయ్యగారు క్లియర్ అయ్యారు కాబట్టి ప్రభుత్వం ఓడిపోయింది అనుకుంటున్నాను, వారు కొప్పుకోక పోయినా, మేము కొత్తగూడెం పోయినప్పుడు అక్కడ వేలాది రైతులు ఏమి చెప్పారంటే, మీ ఎమ్.ఎల్.సి.కి అన్యాయం జరిగింది, వారిపైన బాండెడ్ లేబర్ ఏక్టు క్రింద కేసు పెట్టారు కావాలనే సబ్ కలెక్టరు పెట్టారని అనుకుంటున్నారు. కాని రేపు మామూలు రైతును ఇదేవిధంగా కక్ష తీర్చుకోడం కోసం, ఆర్. డి. ఒ. నో, తాసిల్దారో, డబ్బు ఇవ్వలేదు అనే ఇబ్బంది వచ్చినప్పుడు బాండెడ్ లేబర్ ఏక్టు క్రింద చర్య తీసుకుంటే ఎట్లా, ఆ చట్టంలోని ప్రొవిజన్సు మాకు అర్థం కావడం లేదు. మీకు జరిగింది కాబట్టి తీవ్రమైన సంచలనం వచ్చింది, కాని సామాన్య రైతులను కూడా ఈ విధంగా హెరాజ్ చేస్తూనే ఉన్నారు అని అక్కడ జనం ఆందోళన చెందుతున్నారు. సాంఘిక సంక్షేమ మంత్రిగారు వేపర్లో ప్రకటించారు కొన్ని వేలమందిని వదిలించినట్లు, ఇంకా మూడు వేలదాకా వదిలి పెట్టవలసిన వారు ఉన్నారని. మూడు వేల మందిని వదిలిపెట్టాల్సి ఉందనే సమాచారం మంత్రి దగ్గర ఉన్నప్పుడు ఎందుకు వారిమీద చర్య తీసుకోడంలేదు ? ముఖ్యమంత్రిని కోరేది ఏమంటే, 1976 బాండెడ్ లేబర్ ఎబాలిషన్ చట్ట

ప్రచారం రు అన్ని మిడ్ అయిన్ చేయకుండా ఉండడం కోసం, ఒక విజిలెన్సు కమిటీని వేయాలి. ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్‌కు, మిస్ యూజ్ జరగకుండా ఉండేందుకు ఎన్ని విధివిధానాలు రూపొందించినా, మేము అందులో పెద్దాళ్లు కేస్టును, పెద్దాళ్లు ట్రయిబ్సు వారితో సహా కొంతమంది పబ్లిక్ రిప్రజంటేటివ్స్, ఆఫీసర్సు ఉండాలని బలంగా నిర్దేశించబడింది. ఆ సమయం ఎప్పుడో గడిచిపోయింది, వారి కట్టుదిట్టాలు వారికి ఉన్నాయి అనుకోండి. ఎమర్జెన్సీ సమయంలో మీద ఈ చట్టం దుర్వినియోగం జరుగకుండా, అధికారులు తమ స్వంత పనుల్లో ప్రజలతో ఆడుకోకుండా ఉండేటట్లు, పబ్లిసిటీగా వీళ్లు మాట్లాడుతూ ఈ చట్టంలోని రూల్సు ఏమిటో, పాటని అన్ని పోలీసు కేంద్రాలలో, ఫిర్యాదు కేంద్రాలలో రెవెన్యూ డిపార్టుమెంట్ ద్వారా గాని, పబ్లిసిటీ ద్వారా గాని బహిర్గతం చేయవలసిన అవసరం ఎంతో ఉంది. వారు ఒక ప్రశ్న అడిగారు- మేము వెయ్యి రూపాయలు ఇచ్చాము, ఎవరి వద్ద, 500 రూపాయలు ముందు అడిగుచూడు, ఇప్పుడు ప్రామిసరీ నోటులా లేదా, అని అడగడం జరిగింది. మా దగ్గిర సమాధానం లేదు, వీరు ఏమి చెప్పలేక పోయాము. వాళ్ళు ఒకటి అడిగారు- ఎంప్లాయి పండుగ ఎడ్వాన్సు అడుగుతాడు. ఎడ్వాన్సు ఇస్తే, రెండు ఎంప్లాయిని మానేస్తాడు, ఇంక్రిమెంట్ లేటర్ డేట్ క్రింద ఆ ఎంప్లాయిని అరెస్టు చేయబోతున్నారా? ఇంక్రిమెంట్సు బేసిస్‌లో వీళ్ళు సంవత్సరాలు పనిచేస్తాడని ఎగ్రిమెంట్ అవుతాడు, కొంత డబ్బు లీసుకుంటాడు, పనిలో మానేస్తాడు, కాంట్రాక్టుఉంది కనుక కోర్టుకు పోతున్నారు. ఎంతమందిని ఎంతమంది బాండెడ్ లేబర్ క్రింద అరెస్టు చేయగలరు? అలాంటి ప్రాక్టికల్ కష్టాలు వీళ్లకు, ఉద్యోగస్తులకు, అధికారులకు ఒక రూలు, రైతాంగానికి, వీళ్ళవారికి ఒక రూలా అనే అనుమానం అక్కడ ఉన్న రైతులు చాలామంది వ్యక్తం చేయడం జరిగింది. మా దగ్గిర స్పష్టమైన సమాధానం లేదు. నిజాని దానిగురించి క్లారిటీ లేదు. ఈ బాండెడ్ లేబర్ పట్టి గురించి జనబాహుళ్యానికి అర్థం అయ్యేట్లుగా బహిర్గతం చేయాలి. వారు మూడు వేల కేసులు గవర్నమెంటు అన్నారు. ఆ కేసుల గురించి ముఖ్యమంత్రి ఏమి చర్య తీసుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ భూట్టం శ్రీరామమూర్తి — లభ్యతా, 22వ క్రింద ఏమి జరిగింది అన్ని సమాచారం అడగడం మాత్రమే కాబట్టి దీని బిల్లుకి నేను పోలేదు. బాండెడ్ లేబర్ పట్టి, అందులోని ప్రొవిజన్స్ అమలు చేయవలసిన విధానం ఇటువంటి విషయాల గురించి మాట్లాడవలసి ఉంటే మాత్రం మాకు కూడా కొన్ని పాయింట్స్ ఉన్నాయి. ఈ బాండెడ్ లేబర్ పోవాలి. తగిన చర్యలు తీసుకోవాలి. కట్టుదిట్టంగా జరగాలి, పదో అప్పు ఇచ్చాము, పంచకు ఇచ్చాము అని సాకు చెప్పినంత మాత్రాన తుమించడానికి వీలులేదు. ఇది భూమి మీద లేకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన చర్యలు ప్రభుత్వం ఏమి తీసుకున్నప్పటికి సంపూర్ణంగా ప్రభుత్వంతో సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. అటువంటి చర్య ఏమన్నా కొనసాగిస్తే, సపరేట్‌గా తరువాత వర్కాటుచేస్తే, అందులో మా అభిప్రాయాలు

కూడా ఇవ్వడానికి తయారుగా ఉన్నాము. ప్రస్తుతం ఈ కేసు మీద ఏమి జరిగింది, ఏమి జరగలేదు అనే దానికే లిమిట్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—ఇందులో నిజంగానే మనం బాండెడ్ లేబర్ వివరాలలోకి పోవడం ఇప్పుడు సందర్భం కాదు కానీ వారు చెప్పిన విషయాలు, భాట్టం శ్రీరామమూర్తి గారు తరువాత చెప్పిన విషయాలు అన్నీ కూడా ఆ సందర్భంలో ఆలోచించినప్పుడు దృష్టిలో పెట్టుకుంటామని, లేకపోతే మీ అందరితో ఇన్ ఫార్మల్ గా చర్చ జరపడానికి-హౌసులో కాన్నా ఇన్ఫార్మల్ చర్చ జరిపితే ఎక్కువ ఉపయోగంగా ఉంటుందేమో-నేను దానిపైన ఆలోచన చేస్తానని మనవి చేస్తున్నాను. ఆ సందర్భంలోనే ఈ ఏక్టు క్రింద రూల్సుప్రకారం ఏమి చేయాలి అనే దానిమీద నేను ఇప్పుడు వెంటనే చెప్పడానికి నా దగ్గర ఇన్ఫర్మేషన్ లేదు. అని కనుక్కుని తగిన చర్యలు ఇదివరకు తీసుకోకపోతే తీసుకోడం కూడా జరుగుతుంది. ఈయన కాండక్టు మంచిగా ఉందా లేదా అనేది జుడిషియల్ ఎంక్వయిరీలో ఏమన్నా స్టిక్చర్సు వస్తాయో, పాస్ అవుతుందో అనేటువంటి మాట-నేను మళ్ళీ మనవి చేస్తున్నాను అటువంటి దానిని దృష్టిలో పెట్టుకొని చర్య తీసుకోబడుతుంది. ప్రభుత్వం గెలవడం, ఓడిపోవడం అనేది సరైంది కాదని మళ్ళీ మనవి చేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇన్ఫార్మల్ కాకుండా రెండు గంటల చర్చ పెడితే బాగుంటుంది. దాని పూర్వాపరాలు చర్చించవచ్చు.

Mr Speaker :—I am postponing the next 329 since the Health Minister is not present.

re : Agitation by the I T I. Students in the State to achieve their Demands.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, ఇది ఐ టి.ఐ విద్యార్థులకు సంబంధించిన సమస్య దీనికి సంబంధించిన మంత్రి కార్మికశాఖ మంత్రి సామాన్యంగా కష్టపడేవారి యందు సదభిప్రాయం కలిగిన మనిషి. విద్యార్థులను ప్రోత్సహించవలసిన వ్యక్తి. కాబట్టి ఈ సమస్యను ముందరనివ్వవద్దు ఇది పెరగనివ్వ వద్దు. కొద్దోగొప్పో కొన్ని పనులు చేశారు. 25 రూపాయలు స్టయిఫండ్ ఉంటే 45 రూపాయల వరకు పెంచారు. ఇది చిన్న విషయమని అనుకోవడం లేదు. దానికి అభినందిస్తున్నాను కూడా. ఇప్పుడు ఉన్న పరిస్థితులను బట్టి వారు ఇది చాలదు అని అన్నట్లయితే అది కూడా కొంచెం సానుభూతితో మీరు పరిశీలన చేయవలసిన అవసరం ఉంటుంది దానిని కొంచెం అభిమానంతో సానుభూతితో పరిశీలన చేయవలసి యుంటుంది కొన్ని వేలమంది విద్యార్థులను రచ్చకు ఎక్కించవద్దు, నడిబజారులో పెట్టవద్దు. వారు ఉద్యమాలు నడిపే పరిస్థితి తీసుకురావద్దు. అవసరమైతే ఇంకోసారి చర్చ చేయండి. మాకు సంబంధించినంతవరకు ఇది రెచ్చగొట్టాలనే ఉద్దేశం మాకు

లేరు. తగవు ఇంతటితో పరిష్కారం కావాలని ఉంది. వారి న్యాయసమ్మతమైన కోర్కెలు ప్రభుత్వం చెల్లించాలని మాకు ఉంది. అటువంటి దృష్టి మీరు పెట్టుకొని ఆ పని చేయాలని వారికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

10 30 p m.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఇప్పుడు ఐ.టి.ఐ. విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నారు. సమ్మెకు సిద్ధమయ్యారు సమ్మెకు పిలుపు ఇచ్చారు 15-12-78న 3-1-79న రెండు రోజులు వారు సమ్మె చేశారు. ఈ విషయములో అన్నీ అప్పుడే మంత్రిగారి దృష్టికి వచ్చి ఉండాలి. వారు అడుగుతున్న కోర్కెలు కూడా న్యాయమైనవి, సమ్మతమైనవి, ఇబ్బందికరమైనవి కావు. ఒక్క స్టైపెండ్ని యుల్ ఇంప్లి కేషన్ తప్పితే మిగతా కోర్కెలు సమంజసముగా ఉన్నవి. ఈ ఐ టి ఐ. పాసయిన విద్యార్థులందరికీ అపాయింటెడ్ సౌకర్యము కలుగచేయాలని వారు కోరుతున్నారు పూర్తిగా ఉద్యోగము కాకుండా అపాయింటెడ్ షిప్ ఇవ్వమని స్టయిఫండు 45 రూపాయల నుంచి రూ 100 కు వెంటనే పెంచాలి అంటున్నారు రూ. 45 స్టయిఫండు అంటే రోజుకు రూ. 1-50. ఈ రోజులలో రూ 1-50 కి ఏమి వస్తుందో మనకు తెలుసు వారు హాస్టలు వసతి కూడా కల్పించమంటున్నారు. ఐ.టి.ఐ.లో మొదటి సంవత్సరం ప్రవేశపెట్టిన పరీక్షను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతున్నారు. వైద్య సౌకర్యము కల్పించమని కూడా కోరుతున్నారు. అలవెండెన్సు 80 శాతం నుంచి 65 శాతంకు తగ్గించమని ఐ టి.ఐ పాసయిన వారికి పాలిటెక్నిక్‌లో ప్రత్యేక వీర్పాటు కల్పించాలని కూడా కోరుతున్నారు. అంచనాల వారీగా యంత్రాలు మార్పిడిని ప్రభుత్వం చేపట్టవ సినదిగా కూడా కోరుతున్నాను. అంటే పనికిరాని యంత్రాలను రిప్లేస్ చేయమని కోరుతున్నారు. గ్రంథాలయ సౌకర్యము కావాలంటున్నారు. ఇది కనీస కోర్కె ప్రిన్సిపాల్స్‌ను, ఇన్‌స్ట్రక్టర్లను మూడు సంవత్సరములకు బదిలీ చేయమంటున్నారు. దీనితో నేను ఏకీభవించడం లేదు. ఇది డిపార్టుమెంటు వారికి సంబంధించినది, వారి మీద ఏమయినా ఆరోపణలు వస్తే చేయవచ్చు స్టైనోగ్రఫీ, పైపు పాసయిన వారికి ఇచ్చే సర్టిఫికేట్లు విడివిడిగా చిదురల చేయాలని చెప్పాను. ప్రభుత్వం అనుకుంటే ఇది పెద్ద ఇస్యూ కాదు. క్రొత్తగా పరీక్ష పెట్టినటువంటి క్రేడ్స్‌కు అదనపు గ్రాంటులు మంజూరు చేయవలసినదిగా వారు కోరడం జరిగింది. ఇవి అన్నీ చాలా సింపుల్‌గా ఉన్నాయి. వారంతా మొన్న అసెంబ్లీకి ఊరేగింపుగా ముఖ్యమంత్రిగారిని కలుసుకోవాలని వస్తే ముఖ్యమంత్రిగారు వారితో కనీసం మాట్లాడలేదని తమ కోర్కెలను వినలేదని వారు ఆందోళన చెంది, ప్రభుత్వం వారి గురించి పట్టించుకోవడం లేదని నిర్ణయానికి రావడం జరిగింది ఆ తరువాత వారు పరిమిత నాయకులతో మాట్లాడితే వారిని శాంతిపరచి వారి కోర్కెలు ముఖ్యమంత్రిగారికి చెప్పి వీలైనంత తొందరలో వారి సమస్యలు పరిష్కారం చేయిస్తామని చెప్పడం జరిగింది. ఇప్పుడు లేబర్ మినిస్టరు గారు వారికి ఒక డేట్ ఫిక్స్ చేయబోతున్నామని చెపితే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారికి తీరిక లేకపోతే లేబర్ మినిస్టరుగారు వారిని పిలిచి వారి సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

డాక్టరు యం. చెన్నారెడ్డి:— నేను వారితో మాట్లాడ లేదనే మాట గౌరవసభ్యులు చెప్పారు. నేను 15 నిమిషాలు వారితో మాట్లాడాను. లేబర్ మినిస్టరు గారితో కూడా అన్నీ పరిశీలన చేయిస్తామని చెప్పారు. కాని వారు అక్కడికి అక్కడే ఆన్ ది స్పాట్ డిసైడు చేయమంటే అది సాధ్యము కాదని అది సమయానికి దీనిని కేబినెట్ వరకు తీసుకువెడతారని కూడా ఆ సమయంలో నేను కేబినెట్‌కు కూడా తీసుకవెళ్ళారు. గౌరవసభ్యులు ప్రస్తావించినట్లు లచ్చన్నగారితో వారు ఏ ధోరణిలో అన్నారో నేను ఇప్పుడు చెప్పలేదు. గౌరవసభ్యులు చెప్పినది సరియినది కాదు.

శ్రీ జి వెంకటస్వామి —అధ్యక్షా, వారి మొదటి డిమాండు స్టయిఫండు రు. 45 నుంచి రు 100 చేయాలని ఉన్నది. అధ్యక్షా, మీకు తెలుసు కొత్త ప్రభుత్వము ఏర్పాటుకాగానే ఇంతకు ముందు స్టయిఫండు స్టూడెంటుకు రు. 75 ఉండి అది కూడా మూడవ వంతు స్టూడెంట్సుకు దొరుకుతూఉంటే దానిని నేను రాగానే వారి డిమాండును తీసుకుని ఒప్పుకున్నాను. ఈ రు 45 పూర్తిగా మొత్తం అందరి స్టూడెంట్సుకు ఇస్తామని చెప్పి ఈ విషయాన్ని నేను ఆర్థిక మంత్రిగారితోటి, ముఖ్యమంత్రిగారితోటి చెప్పి 80 లక్షల రూపాయిలు ఖర్చు అయినా ఈ డిమాండును కన్సిడర్ చేశాము. గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు ఈ విధంగానే ఇతర రాష్ట్రాలవారిని కూడా చేయమని ట్రై చేస్తే ఇతర రాష్ట్రాల వారు రు 40 చేయడం జరిగింది. అది కూడా 50 శాతం మందికి మాత్రమే ఇవ్వడం జరిగింది. మొత్తం ఇండియాలోనే అందరికన్నా ఎక్కువగా పనము ఇస్తున్నాము మొత్తం స్టూడెంట్సుకి స్టయిఫండు ఇస్తున్నాము. దీనిని ఇంకా ఎక్కువ చేయాలంటే బడ్జెటు విషయం మీకు తెలుసు. తరువాత ఇది పాలిటెక్నిక్ స్టూడెంట్స మీద కూడా రిఫ్లెక్టయి ఐటిఐ వారికి ఇస్తున్నారు మాకు కూడా ఇవ్వండనే డిమాండు వస్తుంది అందుచేత దీనిని ఎట్లా కన్సిడర్ చేయాలో వెంకయ్యనాయుడుగారు, భాట్టం శ్రీరామమూర్తిగారు సలహా ఇస్తే నేను దానిపైన ఆలోచన చేయడానికి సిద్ధముగా ఉన్నానని మనవి చేస్తున్నాను.

అప్రెంటిస్ సమస్య కూడా ఉంది: అప్రెంటిస్ చేస్తున్నవారు సెక్రటేరియట్ ముందు హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారు. ఏ ఇండస్ట్రీలో అయితే అప్రెంటిస్‌షిప్ చేశారో అదే ఇండస్ట్రీలో ఉద్యోగాలు కావాలని డిమాండు ఈ డిమాండుపైన ముఖ్యమంత్రిగారి సలహా తీసుకొని ఏ ఇండస్ట్రీలో అయితే వారు అప్రెంటిషిప్ చేశారో ఆ ఇండస్ట్రీలో వచ్చే ఉద్యోగాలలో వీరిని 50 శాతం తీసుకోవాలని అలా చేస్తే బాగుంటుందని వారు చెప్పిన తరువాత, 50 శాతం ఉద్యోగాలు ఇచ్చేలా జీ.వో. ఇష్యూ చేయడం జరిగింది, ఇంప్లిమెంటేషన్ జరుగుతూ ఉంది. వారి కోర్కె— ఎక్కడయితే వారు అప్రెంటిస్ చేస్తున్నారో అక్కడే మొత్తం ఉద్యోగాలు కావాలి అంటున్నారు. వెంకయ్యనాయుడు గారు ఇండస్ట్రియలిస్టులకు సలహా ఇస్తే, వారు జమేదారి తీసుకుంటే వారి కన్నా నేను ముందడుగుగా ఉంటానని మనవి చేస్తున్నాను.

హాస్టలు ఎకామడేషను విషయం సెలవిచ్చారు వాస్టలు వసతి ంతమట్టుకు పిలైతే అంతవరకు పొర్తివైడు చేశాము. కొన్ని కొన్ని చోట్ల ఇళ్లు దొరకడం లేదు. అందుచేత కొన్ని చోట్ల హాస్టల వసతి ఏర్పరచలేము చేసే దానికి ప్రయత్నము చేస్తున్నాము కొన్ని మిగిలిపోయాయి అతి తొందరలో ఇళ్ళు తీసుకొని హాస్టలు సౌకర్యము పొర్తివైడు చేస్తామని మనవి చేస్తున్నారు.

మొదటి సంవత్సరం పరీక్ష లేకుండా చేయాలని అన్నారు దానికి ఒప్పు కోవడం జరుగుతుంది వారికి మొదటి సంవత్సరం పరీక్ష జరపకుండా పాసు చేయడం జరుగుతుంది.

మెడికల్ ఫెసిలిటీస్ విషయములో కూడా చెప్పారు. ఇంతమట్టుక ఎక్కడ నుంచి కూడా కంప్లయింట్సు లేవు. డిమాండు పెట్టారు ఎక్కడయినా పెన ట్లయితే తప్పకుండా చేస్తామని వారికి మాట ఇస్తున్నాను.

80 శాతం నుంచి 65 శాతం వరకు పాస్ మార్కుల విషయములో డిమాండు చేశారు. దీని విషయములో కేంద్ర ప్రభుత్వపు ర్కులర్ ఉన్నది ఇది చేయడానికి పీలులేదు. మేము 80 నుంచి 75 శాతం ఒప్పుకోవడం జరిగింది. పాలిటెక్నిక్స్‌లో ఎడ్మిషను కొరకు పెచ్.యస్ సి స్టూడెంట్సుకు 25 శాతం ఎగ్జంప్షన్ ఇవ్వడం జరగింది. కొన్ని బ్రేడ్స్ విషయములో డైరక్టరు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు వీరికి ఇవ్వాలని వాళ్ళిశ మాకు కూడా ఈ విషయములో శ్రద్ధ ఉంది ఐ.టి.ఐ. వారు పాలిటెక్నిక్‌లలో పాస్ కావాలనే దానికి డైరక్టరు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు వ్రాశాము అతి తొందరలోనే ఇది అయిపోతుందనే నమ్మకము ఉందని మాత్రము మనవి చేస్తున్నాను.

ఓల్డ్ మెషనరి మీద ట్రెయినింగు నేర్చుకోవడం కష్టముగా ఉంది అనే విషయములో మేము కూడా ఫీలవుతున్నాము. కాని ఈవేళ ఒకేసారి అన్నిటిని మార్చి చేయాలంటే రు. 8 కోట్లు ఖర్చవుతుంది. అందుచేత ఒక ఫేస్‌డు పొగ్రాము గా చేసేదానికి నిర్ణయము చేసుకొన్నాము. అది చేస్తూ ఉన్నాము.

లైబ్రరీస్ కొన్ని చోట్ల ఉన్నాయి, ఇంకా ఇంప్రూవ్ చేసే ప్రయత్నం చేస్తామనే మాట ఇస్తున్నాను.

పిన్సిపాల్స్ ట్రాన్స్‌ఫర్స్ విషయములో చెప్పారు. ప్రభుత్వం దీనిపైన ప్రయత్నము చేస్తున్నది. 8 ఏళ్ల తరువాత మిప్పు చేయవచ్చు. అది లేకపోతే చేసే అవసరం లేదు.

దాదాపు 11, 12 వేల ఐ.టి ఐ. స్టూడెంట్సును నక్సలైట్సు తమలో చేర్చుకొని ఎక్స్‌ప్లాయిట్ చేయాలనే ఒక ప్రయత్నం చేస్తున్నారు. వారు మీకు స్టయిఫండు 25 నుంచి రు. 45 మేమే చేయించాము. ఇప్పుడు ఉన్న 45 నుంచి దానిని మేము రు. 100 చేయిస్తాము. మీరు ప్రతి ఇన్‌స్టిట్యూట్ నుంచి ఇక్కడకు రండి. ఇది ఏజిటేషను చేస్తే కాని దొరకదని చెప్పి వారు వాళిత పూర్వకంగా చేస్తూ ఉన్నారు. ఈ వివరాలు నేను గౌరవసభ్యులకు

ఇస్తున్నాను. ఏజిటేషన్ చేస్తేనే కాని ఏవి జరగవని సక్సలైట్ల ప్రోత్సాహంతోటి ఇది జరుగుతూ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఐటిఐ లు చూపెండ్లకు కేరళ మొత్తం కన్నా ఎక్కువ స్టయిఫండు, ఎక్కువ స్టైపెండ్ ఇస్తున్నామని మాటి
10-40 a m చేస్తున్నాను. ఐటిఐ పాస్ కాగానే అప్రెంటిస్‌కు మూడు నాలుగు నెలలు పట్టే మందికి ప్రతి సంవత్సరం పంపిస్తున్నాము డైరక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్‌కు చెప్పాము అప్రెంటిస్ కాగానే 50 పర్సంట్ అబ్‌జార్బ్ చేయమని చాలామంది చేసే లెక్క ప్రకారంగా ఆర్ టి సి.లో పూర్తి చేస్తున్నాము. 50 పర్సంట్ కంటె ఎదికే పోయింది. దానిమీద చర్య తీసుకుంటున్నామని భ్యులకు మనవి చేస్తున్నాను వారు చీఫ్ మినిస్టర్ దగ్గరకు పోయారు నా ఇంటి మీదకు వచ్చారు. నేను ఇంట్లో లేను ఆరోజు మొత్తం గేటుమీద ఉండే బల్బులు పగలకొట్టారు నా బోర్డు తీసి కాలబెట్టారు ఫామిలి ఉండేదికూడ లెక్కచెట్టకుండా ఇంట్లోలోపలకు వచ్చి, ఏమిటి మీరు చేసిన అన్యాయం? మనం తివర్గంలోకి వచ్చిన తరువాత వంగిపోయే గతి పట్టినదా వెంకటస్వామికి అని ఆలోచన చేయవలసి వస్తున్నది. వారు చేసిన సాకర్యాలు ఏమిటి? అవి చేశారు, ఇది చేశారు ఉన్నారు తరువాత చీఫ్ మినిస్టర్ రూమ్‌లోకి పోయి చీఫ్ మినిస్టర్ చైన ఎటువంటి చేంజెస్ ఉన్నదో సభ్యులకు తెలియజేయాలి చెన్నారెడ్డిగారు ఇవ్వాళ ఉండవచ్చు, వేరు పోవచ్చు కాని చీఫ్‌మినిస్టర్ మీద ఏ విధంగా వారు మాట్లాడినారో, ఏ విధంగా ఇన్‌సల్టు చేయాలని ప్రయత్నం చేశారో అది బాగా లేదు అని మనవి చేస్తున్నాను.

(శ్రీ) ఖాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, కొంత ఆవేశంతో మరికొంత ఉద్రేకంతో మంత్రివర్యులు సమాధానం చెప్పారు. కొన్ని వారమ్స్ పాటించడం అవసరం కొంత మర్యాదతో పర్యవర్తించడం అవసరం అది విద్యార్థులు గాని, ఎవరుగాని అది మితిమీరి పోయినప్పుడు కృతి మించినప్పుడు ఎవరూ హర్షించరు. మేము ఆనలే ప్రోత్సహించము మంత్రి, అంతకుమించి ముఖ్యమంత్రి వారిని అగౌరవ పరచే పద్ధతిలో ప్రసంగించాలి అని తూలనాడాలి అని ఆ పద్ధతిలో వారి దగ్గర వ్యవహరించాలి అని ఎవరైనా అనుకుంటే తప్పు అని చెప్పడానికి మేము కూడ సిద్ధంగా ఉన్నాము. ఇందులో సక్సలైట్స్ ఉన్నారు. వారు ఉన్నారు. వీరు ఉన్నారనేది. మీ కడుపులో ఏదైనా అటువంటి అనుమానం ఉంటే దయతో మీ మనస్సులోనే ఉంచుకోండి. అది ఎంతవరకు నిజమో కాదో మీరు కనిపెట్టి చూడండి. ఈ విధంగా రెచ్చగొట్టే పద్ధతులు దయచేసి మంత్రిగారు మాట్లాడవద్దు. వారి కోరికలు చెప్పారు కష్టాలు చెప్పారు ఏది చేయగలుగుతారో చెప్పండి. ఏది చేయలేమో చెప్పండి. కొంచెం సంప్రదింపులు జరపవలసియుంది. వారు ఉద్రేకంలో ఉన్నప్పుడు ఇవ్వాళ పదవిలో ఉన్నారు కాబట్టి కొంచెం గర్జిస్తారు చేయాలి. వారు తెలిసి తెలియక ఉద్రేక పడితే మీరుకూడ రెచ్చిపోయి మాట్లాడితే బాగా ఉండదు అని చెపుతున్నాను మాకు సంబంధించినంతవరకు ఖచ్చితంగా స్పష్టంగా మనవి చేస్తున్నాను. విద్యా సంస్థలలో ప్రశాంత వాతావరణం ఏర్పడాలి

అందులో తిరుగుబాటు, దౌర్జన్యకాండ జరగటానికి వీలులేదు దానిని ప్రోత్సహించే ఉద్దేశ్యం మాకు ఏ కోశాన లేదు అందులో అనుమాన పడాల్సిన అవసరం లేదు సంపూర్ణంగా ప్రభుత్వంతో సహకరించడానికి సిద్ధంగా వున్నాము ప్రభుత్వం వారి కోరికలు కూడా చూడాలి. హాస్టల్ ఫెసిలిటీస్ ఏమి లేకపోవటంవంటి ఐ.టి.ఐ.లు ఉన్నాయి. ఏరకమైన హాస్టల్ ఫెసిలిటి లేదు. వారు ఎప్పుడో చూస్తారు. ఇమిడియేట్‌గా ఎందుకు చూడరు? వెంటనే యిక్కడే ఏకటన చేయమని కోరుతున్నాను హాస్టల్ ఫెసిలిటీస్ ఎక్కడ లేవో అక్కడ మీరు పెట్టి తీరాలి చిన్నదో, పెద్దదో, ఎన్నో కొన్ని గదులలో, కొంతమందికి ఈ మారు చేశాము, వచ్చే రెండేళ్లలో చేస్తాము, మూడు ఏళ్లలో చేస్తాము ఏదో ఒక నమ్మకం దయతో కల్పించండి. మెడికల్ ఫెసిలిటీస్ లేవు మెడికల్ ఫెసిలిటీస్ యివ్వాలా వద్దా చెప్పండి. ఎర్పాటు చేస్తున్నాము అంటే ఏర్పాటు ఏదైనా ప్రారంభించండి మెడికల్ ఫెసిలిటీస్ దొరికిన పోయే మనిషి వస్తే యివ్వాలి ఎక్కువెన్స్ తగ్గించాలి అన్నారు నేను దానికి అంగీకరించడం లేదు వారు బడికి రావాలి బడికి రావడం మాసి యింటిలో కూర్చుని పరీక్ష పాస్ అవాలనే పద్ధతి అంటే నాకు ఏమి సమ్మతం లేదు. మీరు ఏదైనా చర్చ చేయవచ్చు. సులువుగా చేయగలిగి హాస్టల్ ఫెసిలిటి, మెడికల్ ఫెసిలిటి పాలిటెక్నిక్‌లో చదువుకోడానికి అవకాశం కావాలి అని అడుగుతున్నారు. ప్రక్కన ఉన్న మంత్రితో మాట్లాడి ఎందుకు నిర్ణయం చేయరు? ఉత్తరం వ్రాశాము అంటారు అక్కడ నుంచి జవాబు రాలేదు అంటారు. తరువాత ఏదో చేస్తారు అంటారు? ఎంత కాలం పడుతుంది? పళ్లు పూళ్ల పట్టాలా? మనలో ఉన్నటువంటి లోపాలుదిద్ది తొందరలో వారికి సంతృప్తిని యిచ్చి,వారిలో ఏవైనా పొరపాటు ఉంటే సముదాయించి వారి కోరికలు తీర్చడం మన తాలూకు కర్తవ్యం మన బిడ్డలు వారు ఆదృష్టితో ముందుకు వెళ్ళండి ఈ సమస్య పరిష్కారం చేయండి యాజిటేషన్ తలఎత్తకుండా చూడండి. మేము కూడ సహకరించడానికి సిద్ధంగా వున్నాము.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు — అధ్యక్షా, మంత్రిగారు చాల ఆవేశంగా, బాధగా చెప్పారు. అలాంటిది జరిగి ఉంటే మేము కూడ బాధపడుతున్నాము. వారి యింటి దగ్గర, ముఖ్యమంత్రిగారి గురించి అసభ్యంగా మాట్లాడి ఉంటే, స్టూడెంట్స్ అయినా స్టూడెంట్స్‌కు ఏమి ఎక్జంప్షన్ లేదు పొరపాటు పొరపాటే. దానిలో అనుమానం లేదు. ఒక విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మీరు జనవరిలో ప్రామ్సే చేశారు. డిశంబరులో ప్రామ్సేచేశారు అంతకుముందు కూడ చెప్పారు. విద్యామంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. వారు ఒక యిస్యు వచ్చినప్పుడు, వారు యిస్యును రెసిజ్ చేసి అట్టి మేటమ్ యిస్తున్నారు గదా? అది స్టూడెంట్స్‌కు అవాటు ఫలానా రోజున మా కోర్కెలు తీర్చకపోతే మేము రాష్ట్రవ్యాపితంగా ప్రత్యక్ష కార్యాచరణ సంఘం ఏర్పాటు చేసుకొని చర్యకు దిగుతాము అని యివన్నీ చెపుతారు. రాజకీయ శక్తుల ప్రోత్సాహం వున్నదని వారు అన్నారు. రాజకీయ శక్తుల ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుంది. అది మీరు నేను నిరోధించలేము. రాజకీయాలు ఉన్నంత కాలం రాజకీయ శక్తుల ప్రోత్సాహం ఉంటుంది. ప్రతిపార్టీ వాళ్ళకి స్టూడెంట్స్

యొక్క వింగ్స్ ఉన్నాయి. వారి వింగ్స్‌ను ఎంకరేజ్ చేస్తారు. ప్రతి వింగ్ కూడ మేము ఎఫెక్టివ్‌గా స్టూడెంట్స్ యొక్క గ్రివెన్సెస్ బాగా ఫోకస్ చేశాము అని అనిపించుకోవాలని ప్రయత్నం చేస్తారు. బానిని మరీ దురుద్దేశ్యంగా బజారుపాలు చేయడం, అశాంతిని రెచ్చగొట్టడం వంటివి చేసే శక్తులు ఉంటే ప్రభుత్వానికి ఎ ప్రూ పవర్ ఉన్నది. వాటి మీద చర్య తీసుకోవచ్చు. ఇంతకు ముందు ప్రభుత్వం తీసుకుంటూ ఉన్నది కూడ అలాంటి యిబ్బంది వచ్చినది అనుకుంటే, వారంతా అవుట్ సైడ్ ఎలిమెంట్స్ అనుకుంటే కాలేజెస్‌లో ఐ టి ఐ లు ఉన్నాయి వాటన్నిటికి యూనియన్స్ ఉన్నాయి. వాటికి ప్రెసిడెంట్స్ ఉన్నారు వారిని పిలిచి మాట్లాడవచ్చు. స్టూడెంట్స్ యూనియన్ ఆర్గనైజేషన్స్ ఉన్నాయి వాటికి ఎలక్టెడ్ రిప్రజంటేటివ్స్ ఉంటారు వారినిపిలిచి మాట్లాడవచ్చు. వారు సమ్మె చేయకముందు మనం యిస్యును చేకప్ చేసే నూతన పద్ధతిని ప్రవేశపెట్టకపోతే వారు సమ్మెచేయడం రెస్పాన్స్ లేకపోవడం మళ్ళీస్టేట్ లెవెల్‌లో కలుసుకోవడం, ఒక మీటింగ్ వేసుకోవడంతరువాత ఏమి చేయాలి అని ఆలోచించుకోవడం, ఆ తరువాత హైదరాబాద్‌కు రావడం, శాసనసభ ముందు ప్రదర్శనలు చేయడం, యింత గొడవ జరిగేంత పరిస్థితి వచ్చేవరకు ప్రభుత్వం గమనించ ఉండకుండా భవిష్యత్తులోనైనా యిలాంటి సమస్యలు ఉత్పన్నం కావుతాయి అన్నప్పుడు-ఏ డిపార్టుమెంట్‌లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అయితే ఆ డిపార్టుమెంట్ మినిస్టర్ He must be vigilant ఎక్కడ ఏమి జరుగుతుందో తెలుసుకోవాలి. మన యింటిలో ఏమి జరుగుతూ ఉన్నదో సాయంత్రం ఆ యింటి పెద్ద వచ్చి తెలుసుకుంటారు, ఆ విధంగా ఆ మంత్రిగారు డిపార్టుమెంట్‌లో ఎక్కడెక్కడ ఏ కళాశాలలలో ఏమి జరుగుతుందో విషయాలు తెలుసుకొని దానిని పరిష్కారం చేయడం కోసం యింతవరకు మేము చేయగలుగుతాము అని వీరే స్టూడెంట్స్ లీడర్స్‌ను పిలిచి వారితో డిస్‌కస్ చేస్తే బాగా ఉంటుంది ఎవరైనా మంత్రిగా ఉండవచ్చు. మంత్రిమీద వ్యతిరేక భావన ఉంటుంది అని అనుకోను. అయన మరీ ప్రజలకు వ్యతిరేకంగా ఉండే మంత్రి అయితే తప్ప. కాబట్టి అలాంటి ధోరణి అవలంభించవలసిందిగా కోరుతున్నాను. కొన్ని కన్‌సిడర్ చేశామని వెంకటస్వామిగారు చెప్పారు. లైబ్రరీ, హాస్టల్ ఫెసిలిటీస్, అప్రెంటెన్సెస్ సీట్స్ విషయంలో కొన్ని చేశాము అన్నారు. ఇంకా చేయవలసినవి ఉన్నాయి. త్వరలో చేస్తాము అంటున్నారు. పిలైనంత తొందరగా చేయండి. Even now You call the Student Leaders. వారు స్ట్రయిక్ చేసే మూడ్‌లో ఉన్నారు. They are not satisfied. వారిని పిలిచి మాట్లాడండి. అవసరం అయితే ప్రతిపక్ష నాయకుల సహకారం తీసుకోండి. ఇస్యును పెటిల్ చేసి సమ్మెకు వెళ్ళే పరిస్థితి కల్పించబోకండి. బైట శక్తుల యొక్క పోషణం అని దానిని ముందే కనుక పరిష్కారం చేయగలిగితే వారికి అవకాశం ఉండదు They will be exposed అందువల్ల ఆ ధోరణి అవలంభించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ జి. వెంకటస్వామి :—అధ్యక్షా, కొంత మిస్ అండర్ స్టాండింగ్ జరిగినట్లు వున్నది. క్షమించాలి. నాకు ఉండే బాధతో తీవ్రంగా మాట్లాడినందువల్ల సభ్యులు మిస్ అండర్ స్టాండింగ్ చేసుకొని ఉండవచ్చు 45 నుంచి 100 చేస్తామని స్టూడెంట్స్ ఎవరికి లేదు. అవుట్ పైడర్స్ వారికి ఉత్తరాలు వ్రాయడం, పిలిపించడం మేము చేస్తామని చెప్పడం-నా దగ్గర ప్రూఫ్ వున్నది. కావాలంటే మీ దగ్గరకు పంపిస్తాను మల్లేపల్లి ఐ టి ఐ. యిక్కడ వున్నది. అన్నిటికన్న పెద్ద ఐ టి ఐ వారు అందులో పాల్గొన లేదు దీనికి ఎక్కడైనా గాని ఎంట్ ఉండాలి ఇప్పుడు మేము చేస్తున్నది వేరే స్టేట్స్ కన్నా మంచిగా చేస్తున్నాము. ప్రతి వారి వారితో నేను మాట్లాడుతున్నాను. ప్రతి డిమాండ్ పైన వారితో చర్చ చేస్తున్నాను. వారికి విశ్వాసం యిస్తున్నాను. ఇవ్వాళ కూడ మహేంద్ర ఎమ్.ఎల్ సి. ఫోన్ చేసి వారి విషయంలో మాట్లాడుతాము అంటే రండి, అని చెప్పాను. యివ్వాళ కూడ మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నానని మనవి చేస్తున్నాను. లైబ్రరీస్ విషయంలో మనవి చేశాను ఇప్పటికి అన్ని స్థలాలలో వున్నది. కొన్ని స్థలాలలో తక్కువ ఉన్నాయి. ఇంప్రూవ్ మెంట్ చేయాలి దానికి యాక్షన్ తీసుకుంటాను హాస్టల్స్ విషయంలో యిండ్లు దొరకడం లేదు, ఇప్పటికి మెజారిటి యిన్ స్టిట్యూషన్స్‌లో హాస్టల్స్ ఉన్నాయి. రన్ చేస్తున్నాము. పైన వారితో చార్జు చేయడం లేదు. ఆనందంగా వారు దానిలో ఉంటున్నారు. హాస్టల్స్ కూడ తొందరగా చేస్తున్నామని మనవిచేస్తున్నాను, అందరిని పిలిచి మాట్లాడి వీలైనంత మటుకు వారి డిమాండ్స్‌మీద కన్‌సిడర్ చేయాలని సభ్యులు చెప్పారు వారు చెప్పిన ప్రకారంగా నేను మాట్లాడి తప్పకుండా చేస్తానని హామి యిస్తున్నాను.

Calling attention to matters of urgent public importance

re : Decision of the Government to entrust the printing work of ballotipapers for the local bodies elections to private printers 10.50 a.m.

(శ్రీ పి. గంగారెడ్డి — అధ్యక్షా, ఈ కాలెటన్ షన్ మోషన్ నోటీసులో పంచాయతీ, పంచాయతీసమితికి, మునిసిపల్ ఎలక్షన్లకు సంబంధించిన బాలెట్ పేపర్లు ప్రైవేటు ప్రెస్సులలో ప్రింట్ చేయిస్తున్నారని వారన్నారు, అది వాస్తవం కాదు. ఇవి మన గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్సులో, చెక్‌స్టుబుక్ ప్రెస్సులో, యూనివర్సిటీ ప్రెస్సులో ప్రింట్ చేయబోతున్నారు, ప్రైవేటు ప్రెస్సులలో మాత్రం కాదని మనవిజేస్తున్నాను.

(శ్రీ ఎం. ఎర్రయ్యరెడ్డి:— అధ్యక్షా, ఇప్పుడు మునిసిపల్, పంచాయతీ సమితి, పంచాయతీల ఎన్నికలకు సంబంధించి బాలెట్ పేపర్లు డూప్లికేట్‌లో ప్రైవేటు ముద్రణాలయాలలో ముద్రించడానికి ఎందుకని పంపించారు ?

(శ్రీ పి గంగారెడ్డి :— ప్రైవేటు ప్రెస్సులలో ప్రింట్ చేయడం లేదు, గవర్నమెంటు ప్రెస్సులోనే ప్రింట్ చేస్తున్నామని క్లీయర్‌గా చెప్పాను.

Cailing attention to matters of urgent Public Importance
re: Harassment of M/s Ratnalu Dayanidhi etc by the Circle Inspector Police Palasa and Additional S I. Kasibugga.

(2) Harassment of M/s Ratnalu Dayanidhi, Balaji, etc by Circle Inspector, Palasa and A S I Kasibugga

Sri M. M Hashim.— On 7 1-1979 at about 10 p m Inspector of Police, Kasibugga and additional Sub-Inspector Kasibugga during their night rounds on national highway stopped van A P S 3955 as it was going with over load The inmates Ratnala Dayanidhi, R mana Balaji, Ratnala Krishna Rao, Kambu Krishnamurthy and other threatened the driver not to stop the vehicle as they know Inspector and Additional Sub-Inspector The Circle Inspector followed the van stopped it and demanded the driver for the records of the vehicle The inmates who are in drunken state abused the Police and the Government Hence the vehicle and inmates of the vehicle were brought to Police station and they were arrested under section 186, 187, 506 I P C read with 75 Madras City Police Act in petty cases numbers 7 to 18/79 of Kasibugga Police Station which are pending trial They were immediately released on bail Due to strong action taken by the Circle Inspector against Ratnala Dayanidhi and others for the defiance of Law they bore-grudge against the Inspector and Additional Sub-Inspector, a pamphlet was published alleging the Inspector and Additional Sub-Inspector forcibly took away Rs 8,000/- from them The Additional Superintendent of Police, Srikakulam personally enquired into the matter and the allegations were found to be false and baseless

The alleged harassment of Ratnala Dayanidhi and others by Circle Inspector and Additional Sub-Inspector Kasibugga through unprovoked arrest and forcible extortion of Rs 8,000/- is false.

(శ్రీ గొతు లచ్చన్న :—అధ్యక్షా, మంత్రిగారు తనకు వచ్చిన రిపోర్టు చదవడం అనేది సాధారణ సాంప్రదాయం, ఆ సాంప్రదాయం ప్రకారమే వారు చదివారు. కాని, వాస్తవాన్ని నేను రుజువు చేయగలను — అనే కండిషన్ పై నేను వాస్తవాన్ని వారికి తెలియజేస్తున్నాను. ఆరోజున, ఆ వాన్ — అదొక రెంటెడ్ వాన్ — శ్రీకాకుళంలో ఒక గవర్నమెంటు ఆక్షన్‌లో బిడ్‌కు వెళ్ళి, తిరిగి — రత్నాలు దయానిధి మొదలయిన వారు — ఇప్పుడు మంత్రిగారు ఏ పేర్లు చదివారో వారు — వాన్‌లో వస్తుంటే, రాత్రి పదిగంటలప్పుడు వారు కాశీ బుగ్గలో ఒక కాఫీహోటల్ వద్ద కాఫీ తీసుకుని తిరిగివస్తుంటే, వినుమాకు భార్యతో సహా వెళ్ళి తిరిగివస్తున్న సర్కిల్ ఇనస్పెక్టర్ గారు — సారా దుస్తుల్లో వున్నారు — వారు వాన్ ఎక్కి స్టార్ట్ చెయ్యడం, పీరు ఆసమనడం, వారు మేము తిరిగి ఇళ్ళకు పోతున్నామని చెప్పడం జరిగింది — ఆ సమయంలో యీ వాన్‌లో ఉన్న వారు తాగి వున్నారా, లేక ఆ సర్కిల్ ఇనస్పెక్టర్ గారు తాగివున్నారో మంత్రి గారు సత్యం తెలుసుకోవలసి ఉన్నది. ఆ సర్కిల్ ఇనస్పెక్టర్ గారు తాగివున్నారనేది రుజువు చేయగలం. ఆ తరువాత స్టేషన్‌కు వెళ్ళి అక్కడనుండి అప్పటికి మూడు నాలుగు మైళ్ళు వెళ్ళిన ఆ వాన్‌ను టవర్ చేసి అడ్డంగా జీపును ఆపి,

ఇప్పుడు వారు, రోడ్డుపై తిరుగుతున్నారు అని ఒక కన్ కాక్టెడ్ స్టోరీ చెబుతున్నారు. దానిపైన పోయేవారు ఇటువంటి తప్పుడు వదులు చెప్పుతారు అంతేకాక, పోలీసువారు రోడ్డుపై రౌండ్స్ వేసే అవకాశమే లేదు. కొన్నిసార్లు డి - యిటన్ వచ్చాయి. బస్సుపై దోపిడి జరిందని ఇప్పుడు, దయవలన, ముఖ్యమంత్రిగారు ఇప్పుడు పెదవిరుస్తున్నారు. అటువంటిదేమీ అక్కడా జరగలేదు ఇదిగో పచ్చి అబద్ధం, వారిని పోలీసు స్టేషన్‌లోకి పెట్టి నేరం వేసి ఆపితే, మీరు ఇంకేమీ అని నానా దుర్భాషలాడి, దౌర్జన్యంచేసి వేసే — ఇదిగో దానికి మేము విరుస్తున్నామని ఎం.పి, డివై. యస్ పి. నేను కాంఫరెన్స్ చేసినప్పుడు చెప్పారు. శాసనసభలో కొచ్చేసరికి ఇంకొక స్టోరీ బిల్డప్ చేశారు. ఇప్పుడు నేను ఇచ్చిన వర్షన్ తప్పు అయితే నేను తగిన ప్రాయశ్చిత్తానికి సిద్ధంగా వున్నాను లేక, మంత్రిగారు చెప్పినదే తప్పయితే దానిపై మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటారు? దీనిపై విచారణ, ఉన్నతస్థాయి విచారణ జరగాలి. ఇది కంకాక్టెడ్ స్టోరీ అని రుజువు చెయ్యలేకపోతే ప్రాయశ్చిత్తానికి నేను సిద్ధమే అది రుజువు చెయ్యలేకపోతే మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటారు? మంత్రిగారి విషయంలో ఆయనకు ప్రాయశ్చిత్తం అనేది లేకున్నా, వారు ఏమి చర్య తీసుకుంటారో చెప్పాలి. అక్కడ సబ్—ఇన్‌స్పెక్టర్‌పై పైకిమాఫేసి ఎస్టాబ్లిష్ అయింది, ఓపెన్ ఎంక్వయిరీలో పైకిమాఫేసి ఎస్టాబ్లిష్ అయింది, ఇప్పటివరకు ఆయన్ని అక్కడనుండి కదపలేదు. ఈ విధంగా రెచ్చగొట్టడమే గవర్నమెంటు పాలసీయా? అందువలన, మంత్రిగారు సరియైన సమాధానం ఇవ్వాలి, ఓపెన్ ఎంక్వయిరీ చేయించాలని నేను అడుగుతున్నాను. వారు చదివిన స్టేట్‌మెంట్ నూటికి నూరుపాళ్ళు పచ్చి అబద్ధం, అది నేను రుజువు చేస్తాను. దీనిపై ఓపెన్ ఎంక్వయిరీ చేయిస్తారా, లేదా? ఈలోగా అక్కడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను వెంటనే ట్రాన్స్‌ఫర్ చేస్తారా, లేదా?

(శ్రీ) బి. నారాయణస్వామి :— అధ్యక్షా, నేను ఆ దినం అక్కడవున్నాను. సారా హోటలు కొరకని 8 వేల రూపాయలు కూడా వాయిదా వున్నది. అందులో రూ. 350 వుంచుకుని మిగతా డబ్బంతా ఇచ్చేశాము. అది సత్యం వారిని బైల్లోవేసి కొట్టారు వారు పోలీసు స్టేషన్‌లో ఒక రిపోర్టు కూడా వ్రాయలేదు అడిషనల్ యస్. ఐ. పై, సర్కిల్ ఇన్‌స్పెక్టరుపైన, నేను కలెక్టరువారి వద్దకు వెళ్ళి ఒక రిప్రజెంటేషన్ కూడా ఇచ్చాను. దానిపైన కలెక్టరుగారు ఎంక్వయిరీ చేయిస్తామన్నారు నేను ఏమి కోరానంటే — నిష్పాక్షికమైన ఎంక్వయిరీ చేయించండి. పోలీసువారిని మాత్రం వెయ్యవద్దు, పోలీసువారుగాక, మీరుగాని, సబ్—కలెక్టరుగాని ఎంక్వయిరీ చేస్తే సరియైన విషయం తెలుస్తుంది అంటే, ఆ విధంగా గాకుండా ఒక అడిషనల్ యస్. పి ద్వారా ఎంక్వయిరీ చేయించినందువల్లనే యిందులో సరియైన విధంగా, న్యాయం జరగలేదు. అంతేగాక, వారు చేసిన నేరాన్నుంచి తప్పించుకోవడానికి వీరిని తిరిగి నేరస్థులుగా ముద్దాయిలుగా చిత్రిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని, శాంతిభద్రతలను, ప్రజలకు రక్షణను

ఇవ్వవలసిన పోలీసువారు ప్రజలను యీ విధంగా భయపెడుతున్నారు. దాడిచేసి, వారినుండి డబ్బు లాక్కుని, జైల్లోవేసి, కొట్టి, తిరిగి వారిని ముద్దాయిలుగా చిత్రిస్తున్నారు అక్కడ కేసు రిజిష్టరు చెయ్యలేదు సరిగదా, సరియైన దర్యాప్తు లేదు సరిగదా, తిరిగి వారిపైనే కేసు నమోదుచేసే పరిస్థితి యీ ప్రభుత్వంలో వున్నది అంటే ఇంక ఆ ప్రాంతంలో ప్రండే షీకర్ సెక్షన్స్, సామాన్య ప్రజానీకం ఎలాంటి భయోత్పాతానికి గురియౌతారో వేరే చెప్పనక్కర్లేదు అందువలన, ప్రత్యేకంగా సరియైన దర్యాప్తు జరిపిస్తారా అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను?

11-00 a.m Sri M M. Hashim —Sir, on the information given by the hon members, I will ask the S P. to enquire into the matter.

(శ్రీ గౌతులచ్చన్న :—ఇంక్వయిరీ కాదు నేను అడిగేది వచ్చిన సమాధానం చదివారు. ఎస్ పి. వ్రాసిన రిపోర్టు ఐ.జి. ద్వారా సెక్రటేరియటు ద్వారా వారికి వచ్చింది ఇక్కడ చదివారు అంతకంటె ఎక్కువ చెబుతాడా ఎస్పీ? నేను ఓపెన్ ఇంక్వయిరీ కోరుతున్నాను. ఎవరిని దొంగ అంటామో ఆ దొంగనే తిరిగి విచారణ చేయమనే పోలీసు పద్ధతి మారాలి. అది మంచిది కాదు. ఫిబ్రవరి 24వ తేదిన నేను మంత్రి గారికి లెటరు వ్రాసాను. I sent a letter to the Minister. What happened to that letter? I do not know I want an open enquiry If I fail to prove my allegations, I am prepared to make myself liable for any ort of prosecution If my allegations are proved or established what action will the Honble Minister take?

Sri M M Hashim :—Sir, the information is given I will ask the S P to enquire into it.

Sri Gouthu Latchanna —There is no question of having a departmental enquiry. I want an open enquiry Meanwhile why can't the Circle Inspector be transferred from that place I had already given letter to the Hon'ble Minister on the 24th February The Minister cannot say he has no information.

Sri M M Hashim —On the basis of that only this is given

Sri Gouthu Latchanna .—What is the good of having that sort of enquiry?

Sri M. M. Hashim :—Look to the events, we can take further steps

Sri Gouthu Latchanna —What further steps will you take?

Sri M M Hashim .—The S P. will enquire.

Sri Gouthu Latchanna —Through S.P only you got the report Did not the S.P. sign the report?

Sri M M Hashim :—I will ask the S P to enquire into the matter based on the information given by the hon Member and on the lines which the hon Member is demanding

Sri Gowthu Latchanna:—Why is the Minister hesitating to have an open enquiry

Sri M Venkaiah Naidu —The Speaker must come to our rescue Sir The hon, Member has made serious allegations and he is ready to take up the responsibility, The paper which has been read by the hon'ble Minister is signed by the SP of Police, what is the use of asking the S P again to enquire into the matter Do you think he will revise his version Let the Hon'ble Minister have sympathy towards the victim and send the Home Secretary to conduct an open enquiry Why should he feel shy of it?

Sri M M. Hashim.—I want further information in this connection to announce that type of enquiry. That is why I am requesting the hon Member to pass on information

Sri Gowthu Latchanna.—I have already passed on the information Did not the Minister receive my letter on this point giving all the particulars on the 24th February

Mr. Speaker.—Suppose the DIG enquires?

Sri Gowthi Latchanna:—I have no objection.

Sri M M Hashim:—I will send it to the DIG.

Sri G Latchanna:—What abuot my letter?

Mr Speaker:—Was it received by you?

Sri M M Hashim·—On that letter I asked them to take action·

మిస్టర్ స్పీకర్ —ఎస్. పి కాకుండా డి ఐ జి. ఇంక్వైరీ చేస్తారు.

re· (3) Deley in setting up of Nagarjuna Co-operative Sugar Factory at Gurajala 11-00 a.m.

(శ్రీ) కె. వి. నరసప్ప — నాగార్జున సహకార చెక్కర ఫ్యాక్టరీని 1979 డిసెంబరులో ప్రారంభించాలని మొదట తలపెట్టబడింది ఆమోదించబడిన ఆర్థిక సహాయ విధానం ప్రకారం ఆ పథకానికి అయ్యే ఖర్చును ఈ క్రింది విధంగా భరించవలసి ఉంటుంది.

		రూ. లక్షలలో
సభ్యుల వాటా మూలధనం 10%	..	60 00
రాష్ట్ర ప్రభుత్వ వాటా మూలధనం 25%	..	150 00
గడువు రుణాలు 65%	..	390 00
మొత్తం	..	600.00

సభ్యుల వాటా మూలధనంగా సంఘం ఇప్పటి వరకు రూ 49.91 లక్షలను వసూలు చేసింది రాష్ట్ర ప్రభుత్వం తన వాటా మూలధనంగా రూ. 150 లక్షలను లోగడనే సమకూర్చింది. రుణం కోసం సంఘం పెట్టుకొన్న దరఖాస్తు కేంద్ర ఆర్థిక సహాయ సంస్థల వద్ద పెండింగులో ఉంది చెక్కరపై కంట్రోలు తీసివేయడం వల్ల కొత్త చెక్కర ఫ్యాక్టరీలకు ఇవ్వవలసిన ప్రోత్సాహకాలకు సంబంధించి భారత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొన్న తదుపరి కేంద్ర ఆర్థిక సహాయ సంస్థలు ఈ దరఖాస్తు పరిశీలిస్తాయి ఈ ప్రాజెక్టుపై ఎట్టి పెట్టుబడి వ్యయం తలపెట్టవద్దని భారత పారిశ్రామిక ఆర్థికసంస్థ సంఘానికి లేఖ ఇచ్చింది

సంఘం రూ 3,96.198 ల ఖర్చుతో 114.82 ఎకరాల స్థలాన్ని సేకరించింది. రూ. 360 లక్షల విలువ గల యంత్రాల సరఫరా కోసం సంఘం రూ. 90 లక్షల బయానా చెల్లించింది. యంత్రాల సరఫరాదార్లు యంత్రాలను పంపడం ప్రారంభించారు ఇటీవలే రూ. 9 95 లక్షల విలువ గల యంత్రాలు వచ్చాయి. సివిల్ పనులకు సుమారు రూ. 100 లక్షలు వ్యయం కాగలదని అంచనా వేయబడింది. రూ 98,400 ల విలువగల పనులు జరుగుతున్నాయి

సుమారు రూ. 90,000 ల ఖర్చు కాగల ఫలహార, విశ్రాంతి శాల నిర్మాణం పని శీఘ్రపరంగా జరుగుతున్నది

రూ. 150 లక్షల మధ్య కాలిక రుణం మంజూరు చేయవలసిందని ఈ సంఘం జాతీయ సహకార అభివృద్ధి సంస్థను కోరింది జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుండి తుది సమాధానం రావలసి వుంది.

నిధుల కొరత దృష్ట్యా, ఈ సంఘం తన నిర్మాణ కార్యక్రమాన్ని నెమ్మదిగా నిర్వహించుకోవలసి ఉంటుంది. అందుకు అనువుగా కార్యక్రమాన్ని తిరిగి నిర్ణయించుకోవలసి ఉంటుంది. కొత్త ప్రోత్సాహకాలపై భారత ప్రభుత్వం తన విధానాన్ని ఇంకా ప్రకటించవలసి ఉన్నది భారత పారిశ్రామిక ఆర్థిక సంస్థ వైఖరి కూడా తెలియవలసి ఉన్నది.

శ్రీ గౌతు లచ్చన్న :—1978 లో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉండిన వెంగళరావుగారిచేత దీని యొక్క పునాదిరాయి వేయబడి ఆరు సంవత్సరాలైనది ఇప్పటి నుంచిగారే అప్పుడు కూడా ఈ శాఖకు మంత్రిగా ఉండేవారు ఇప్పుడు లెక్కలు, స్కీము అమలు చేయడంలో ఉన్న ప్రతిబంధకాలు, డాక్యుమెంటరీతిగా వివరించారు. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రిగారిచేత పునాదిరాయి చేయబడి

నపుడు ఈ సమస్యలన్నీ న్యాయంగా పరిష్కరింపబడి ఉండాలి. ఎటువంటి పరిష్కారం పీటికి లేకుండానే పునాది రాయి వేస్తాం అంటే పొలిటికల్ పబ్లిసిటీ కోసం వేశారని మంత్రిగారి సమాధానం బట్టి అర్థంచేసుకోవలసి ఉంటుంది. వాస్తవంగా చేదాం అనే రీతిలో చాలా ఆదుర్దాతో భూములలో చెరుకు పండించాలనే ఉద్దేశంతో అందుకై అనేక పెట్టుబడులు, అప్పులు, అనేక అవస్థలలో పడిన వారు వారికి ఒక మెమో రాండం పంపిస్తూ నాను ఒక కాపీ పంపించిన తరువాత ఇంత క్లియర్‌గా ఇది ఉందనే ఉద్దేశంతో నేరు కాల్ ఎత్తివేసినను ఆపడం జరిగింది. దీనిపై మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటే పనులు తొందరగా జరుగుతాయి గురజాల, మాచెర్ల ప్రాంతం ఎంత వెనుకబడిన ప్రాంతమో చెప్పనక్కరలేదు. దైవికంగా నాగార్జునసాగర్ రాబట్టి ఆ ప్రాంతానికే కాకుండా రాష్ట్రానికి, దేశం మొత్తానికి కూడా, ఆహారం విషయంలో స్వయం సమృద్ధి సాధించ గలిగిన అవకాశం కలిగింది. ఇటువంటి చోట ఫ్యాక్టరీకి పునాది రాయి వేసి ఆరు సంవత్సరాలైనప్పటికి సమాధి రాయిగా విడిచి పెట్టే పరిస్థితి రాకుండా ఒక స్పెషల్ బౌండ్ కార్యక్రమం తీసుకుని చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ జి. మల్లిఖార్జునరావు అధ్యక్షా, ఇది తలపెట్టబడింది 1971 సంవత్సరంలో, అంటే బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు తలపెట్టబడింది. పి. వి. నరసింహారావుగారి కాలంలో లైసెన్స్ వచ్చింది. వెంగళరావుగారి కాలంలో ఫౌండేషన్ వేశారు. ఇప్పుడు చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నారు. ఇంతవరకూ దీనికి మోక్షం కలుగలేదు దానికి షేర్ కాపిటల్ కట్టిన వారంతా సన్నకారు రైతులు, నాలుగు వేల మంది సన్నకారు రైతులు, వేయి మంది స్త్రీలు షేర్ హోల్డర్సుగా వున్నారు. వారంతా అయిదు సంవత్సరాల కిస్తీతం డబ్బు కట్టారు. వారి వద్ద డబ్బు లేకపోతే బంగారం తాకట్టు పెట్టి, భూములు తాకట్టు పెట్టి డబ్బు తెచ్చి కట్టారు అయిదు సంవత్సరాల నుండి ఆ అప్పుకు బయట వడ్డీలు చెల్లిస్తున్నారు అక్కడ వున్న స్టాఫ్‌కే ప్రతి నెలా 30 వేలు రూపాయలు ఖర్చు అవుతున్నది. తమ షేర్ కాపిటల్ అంతా వారి జీతాల కిందనే పోతున్నదని రైతులు భయపడుతున్నారు ఫ్యాక్టరీ వస్తుందో రాదోనని భయపడుతున్నారు. గురజాల చాలా వెనుకబడిన ప్రాంతమని ప్రభుత్వానికి తెలుసు ప్రభుత్వం తిరుపతి దేవస్థానం నుండి కాని, మరో కార్పొరేషను నుండి కాని 4 కోట్లు అప్పు తెచ్చి దానిని సత్వరం ప్రారంభించాలని కోరుతున్నాను. దురదృష్టం ఏమిటంటే నాగార్జున పేరు మీద ఏది ప్రారంభించినా పని చేయడం లేదనిపిస్తున్నది. నాగార్జునసాగర్ 25 ఏండ్ల కిస్తీతం ప్రారంభించినా ఇంకా పూర్తి కాలేదు నాగార్జున యూనివర్సిటీ చెక్కలు ముక్కలయి సరిగా పని చేయడం లేదు. ఈ షుగర్ ఫ్యాక్టరీకి కూడా అదే పేరు పెట్టటంవల్ల ఇక్కడ కూడ పని కావడం లేదు. పేరులో వుందో లేక అది ప్రజల దురదృష్టమో అర్థం కావడం లేదు. మిగిలిన నాలుగు ప్రాజెక్టులతో దీనిని పోల్చకూడదని, ఇది ప్రత్యేకంగా వెనుకబడిన ప్రాంతం కాబట్టి దీనిని ప్రత్యేక దృష్టితో పరిశీలిం

11.10 a.m.

చాలని కోరుతున్నాను ప్రత్యేకంగా దీనికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పి వెంటనే ప్రారంభిస్తామని వారే హామీ ఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ ఎల్ ఈశ్వరరావు :—అధ్యక్షా. నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి పరిశ్రమలను ప్రోత్సహించవలసివుంది. ముఖ్యంగా కోస్తా ఆంధ్రలో ఎక్కువ పరిశ్రమలు స్థాపించటానికి ఎక్కువ అవకాశాలు వున్నాయి గురజాల పార్శియం వెనుకబడిన పార్శియం, అక్కడ ప్రారంభించే ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం ఫండ్సు ఇవ్వడం లేదని చెబుతున్నారు. చక్కెరపై కంట్రోలు తీసేశారు కాబట్టి వారు ఇవ్వడం లేదంటున్నారు. నాలుగు కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఈ ప్రాజెక్టు కడితే బాగుంటుంది పోస్ట్‌పోన్ చేస్తూవుంటే పోను పోనూ ఖర్చుకూడా పెరుగుతూవుంటుంది గుమాస్తాలకు, 2, 3 వేలమంది కూలీలకు ఉద్యోగం దొరికే అవకాశం వుంది. ఎలాగైనా డబ్బు కేటాయించి దీనిపై సత్వర చర్యలు తీసుకుని ప్రారంభించాలని కోరుతున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :—ఇందులోవున్న యాక్చ్యువల్ డిఫికల్టీ ఏమిటో ఎందుకు ఆలస్యం అవుతున్నదో ఆ వివరాలు మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బి నరసప్ప —అధ్యక్షా, లచ్చన్నగారు చెప్పినట్లుగా ఇది పొలిటికల్ పబ్లిసిటి కాదు. మాకు పొలిటికల్ పబ్లిసిటి అక్కరలేదు. గురజాలతోపాటు మరి ఆరింటికి లైసెన్సులు వచ్చాయి ఆలేరు, హనుమాన్ జంక్షన్‌లలో మూడు కోట్ల ఖర్చుతో కొంత పని జరిగింది. నంద్యాల, తెనాలి మరో రెంటికి ఐ డి ఎ. వారు, ఐ.ఎఫ్ సి. వాను కొంత డబ్బు శాంక్షన్ చేశారు. దురదృష్టవశాత్తూ గురజాల, తెనాలి చివరి దశలో వున్నాయి. లైసెన్స్ ప్రకారం 79 డిసెంబర్ నాటికి పూర్తయి 1980లో గానుగ ఆడితేనే సంపత్ కమిటి ఇన్‌సెన్‌టివ్సు వస్తాయి, కొంత లాభం వస్తుందని కోవరేటివ్ సెక్టారులో స్థాపించడం జరిగింది కేంద్ర ప్రభుత్వం షుగర్‌ను డికంట్రోల్ చేసిన తరువాత వ్యవహారం తలక్రిందులు అయింది. కేంద్ర ప్రభుత్వం డబ్బు విషయం మాట్లాడటం లేదు 45, 50 లక్షలు షేర్ కాపిటల్ వసూలు చేశాము. కోటి కోటిన్నర రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది సివిల్ వర్క్సు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం చేసేది లేదు. ప్రొడక్షన్‌కు రావాలంటే 20 కోట్లు కావాలి. ఎన్. సి. డి. సి. వారివి అడిగాము. పరిస్థితులు అనుకూలంగా వున్నాయి. అన్ని హంగులు త్వరగా సమకూరుస్తున్నాము. డిసెంబర్‌లో ప్రొడక్షన్‌లోకి తేవటానికి అన్ని విధాలా ప్రయత్నిస్తామని హామీ ఇస్తున్నాను.

శ్రీ జి. మల్లికార్జునరావు :—కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపోతే రాష్ట్రప్రభుత్వ ఫండ్సునుండి మొదలుపెట్టండి

శ్రీ కె. బి. నరసప్ప :—ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితిబట్టి ఇప్పుడే చెప్పలేము.

(శ్రీ ఎం వెంకయ్యనాయుడు —అధ్యక్షా, మంత్రులు ఎవరైనా ఒక హామీని ఇస్తే అది జరగకపోతే మాకు వుండే మార్గం ఏమిటో మీరు చెప్పండి.

మిస్టర్ స్పీకర్ —నేను చూస్తాను

PAPERS LAID ON THE TABLE

Sri K B Narasappa —Sir, I beg to lay on the Table a copy of the Annual Report of the Andhra Pradesh State Trading Corporation Limited, for the year 1976-77 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with Section 619 A (3) of the Indian Companies Act, 1956

Mr Speaker —Paper laid

Sri E Ayyapu Reddy —Point of order Sir Hon'ble Minister said that the Annual Report of the A P State Trading Corporation Limited for the year 1976-77 was laid together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India thereon " His statement is not true That means he has not even looked into it The comments of the Comptroller and Auditor General of India are not placed on the Table. అది ఇక్కడ టేబుల్ పై కన్పించడం లేదు టేబుల్ మీద 76-77 యాన్యువల్ రిపోర్టు మాత్రమే వుంది. ఇంత ఆలస్యంగా ఎందుకు పెడుతున్నారో అర్థం కావడం లేదు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్సులో ఆడిటర్ రిప్రెజెంటేటివ్ పేర్లు వున్నాయి. 76లో రిపోర్టు 79లో ఇస్తున్నాడు లేకపోతే రిపోర్టు ఎప్పుడు ఇస్తారో తెలియదు. ఎందుకు ఆలస్యంగా ఇస్తున్నారో కూడా ఎక్స్‌ప్లనేటరీ నోటులో లేదు. పెట్టాము అని చెప్పింది కూడా టేబుల్ మీద లేదు.

(శ్రీ కె. బి నరసప్ప -టేబుల్ మీద లేకపోతే పెట్టిస్తాము

మిస్టర్ స్పీకర్.—ఏదైతే పెట్టామన్నారో అవి అన్ని పెట్టాలిగదా. అవి పెట్టకుంటే ఎట్లా?

(శ్రీ కె.బి నరసప్ప·—మిస్టేక్ వుంటే సర్దుకుంటాము.

Mr. Speaker·—Be careful in future.

(శ్రీ కె బి. నర్సప్ప: —అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన యిన్ఫర్మేషను కరక్టు కాదు లాస్ట్ పేజీలో వుంది. పేజ్ 16 కామెంట్స్.

Please page 16, Sir, It is mentioned like this—

"Comments of the Comptroller & Auditor General of India under Section 619 (4) of the Companies Act, 1956 on the accounts of A.P. State Trading Corporation Limited for the year ended 31st March, 1977· "

Sri E. Ayyapu Reddy.—In the agenda, it is stated—

"A copy of the Annual Report of the Andhra Pradesh State Trading Corporation Limited, for the year 1976-77 together with the Audit Report....

టుగెదర్ విత్ యాన్వెల్ రిపోర్టు 76-77 అన్నారు. సెపరేట్ రిపోర్టు అనేది ఏమీ లేదు.

Mr. Speaker.— In page 16 of the Report, the comments of the Comptroller & Auditor General of India are there

(శ్రీ ఇ అయ్యపురెడ్డి.—దయచేసి ఫస్ట్ పేజి చూడండి బోర్డు ఆఫ్ డైరక్టర్సుని అన్ని రిపైరు అయినవారి పేర్లే వున్నవి

(శ్రీ కె.బి. నర్సప్ప —అప్పుడున్న డైరక్టర్సు.

Sri M. Venkaiah Naidu,—As per the gen da, the Minister has to place the comments in compliance with Section 619 A (3) of the Indian Companies Act, 1956" దీనిలో పెట్టింది ఏమంటే ది కామెంట్స్ under Section 619 (4) of the Companies Act, 1966

క్లాజు 3 అయితే క్లాజు 4 పెట్టారు. దానికి దీనికి సంబంధం ఏమిటి?

(శ్రీ కె.బి. నర్సప్ప.— ప్రింటింగ్ మిస్టేక్

(శ్రీ యం వెంకయ్యనాయుడు —పోతి దానికి ప్రింటింగ్ మిస్టేకేనా?

Mr Speaker —That will be looked into,

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి —కేబులు మీద పెట్టేదానికి ముందు వారు వెరిఫై చేసి పెట్టాలి. అలాగే లేబెల్సు పెట్టడం లేదు, అదిచూడాలి

మినిస్టరు స్పీకరు :—ఎప్పటిదో రెండు ఏండ్లనాటిది పెడితే బ్రతికి వున్నారో చచ్చిపోయినారో తెలియదు.

re: Notification issued under the Andhra Pradesh Industrial Desputes Rules, 1958

Sri G Venkataswamy -Sir, I beg to lay on the Table a copy of the notification issued in G O Ms NO 905, Labour, Employment and Teachnical Education dated 22nd August, 1978 wherin Form K. 3 under the Andhra Pradesh Industrial Disputes Rules, 1958 has been ameuded, under sub-section (4) of section 38 of the Industrial Disputes Act 1947.

Mr Speaker.—Paper laid on the Table.

11-20 a.m.

Papers Placed on the Table

re Report on the Decisions of the Business Advisory Committee.

Dr M. Chenna Reddy:—Sir I beg to place on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 7.3.1979.

Mr. Speaker :—Paper placed.

2 re. Further information on in S N Q No 3634–B regarding posting of Presiding Officers to the District Munsiff Courts at Narasapurin west Godavary district

Sri N Amarnatha Reddy —Sir, with your permission, on behalf of the Minister for Law and Ports, I beg to place on the Table a copy of the further information in pursuance of an assurance given while answering S N Q No. 39234–B on 26-2-1979 regarding posing of Presiding Officers to the District Munsiff Courts at Narasapur in West Godary District

Mr Speaker —Paper placed

(Further Informathion placed on the Table of the Legislative Assembly in Pursuance of the promise made on the Floor of the House while Answering S N Q No 3934–B

Till September, 1978 District Munsif Courts Narsapur are manned by three officers viz , Sri M Sreedhara Rao, principal District Munsif, (2) Sri J Appalanarasimham, I Additional District Munsif and (3) Sri D Appa Kao, II Aditional District Munsif All the three officers were working at Narsapur till 7–9—1978

On 7-9-1978 F N Sri M Sreedhara Rao, Principal District Munsif was relievd on promotion as sub Judge The I Addl Dist Munsif (Sri Aappalanarasimham) was placed in full additional charge of the post of principal District Munsif, Narsapur.

On 1-10-1978 F N Sri J. Appalanarsimham assumed charge as principal District Musif' Narsapur while being in full additional charge of the post of I Addl. District Munsif Court, Narsapur Hence the I Addl Dist Munsif Court is vacant from 1-10-1978

Thus from 7-9-1978 to 2-1-1979 two officers were working at Narsapur for three courts Though the I Addl Dist Munsif Court was vacant from 1-10-1978 onwards the Prl District Munsif Narsapur was attending to the work of both the courts

On 2-1-1979 A N Sri J Aappalanarsimham, Prl.Dist. Munsif, Narsapur and incharge I Addl Dist Munsif Narspur was relieved on promotion as Sub-Judge Sri D Appa Kao, II Addl Dist Munsif was placed in full additional charge of both courts of prl Mnnsif and I Addl Dist Munsif besides his own court of II Addl District Munsif.

Thus from 3-1-1979 two out of the three courts at Narsapur were kept vacant. However, Sri D Appa Rao, II Additional District Munsif

Narsapur, was kept in full additional charge of these two courts These courts have to be kept unfilled due to non-availability of regular candidates to be selected by the Andhra Pradesh Public Service Commission and thereafter appointed As regular selection was likely to take time the High Court prepared a panel of Dist Munsifs for appointment temporarily from the category of Judicial Magistrates of the I Class

On 9-2-1979 By High Court Notification No 63-B2 two two officers were posted to Narsapur viz, Sri K V S Suryanarayanamurthy Vijayawada and Sri D R Narsimha Rao by promotion from the category of Judicial Magistrate of the Second Class.

Both the Officers did not join at Narsapur

(1) Sri K V.S Suryanarayana Murthy reqested cancellation of his orders transfer as Principal District Munsif, Narsapur and rqeuested for retention at Vijayawada for two more months and the request was accepted to by the High Court in Notification No 73-B2 dated 15-2-1979

(2) Sri D R. Narsimha Rao after relief as judicial Magistrate of the Second Class. Repalle applied for short leave from 21-2-79 on the ground of his son's marriage He is eligible for joining time of 8 days He is expected to join duty at Narsapur 9-3-79 F N

ఎన్ని మంచి మాటలు చెప్పినా నానాటికి నిత్యావసరాలకి సంబంధించిన సౌక ర్యాలు తక్కువ కావడం నానాటికి కూలిగా మారిపోతూ అనేక అవ్వలతో నానా హింస లకు గురి అవుతున్న సమయంలో కనీసం కొద్దిగానైనా, పరిస్థితులలో చేస్తు న్నంత చెడ్డగా కాకపోయినా ఉన్న అంశాలు దృష్టిలో పెట్టుకొని సరి నిర్ణయం చేసే పరిస్థితి పోకపోయినా కనీసం గిట్టుబాటు ధర కోరినారు. ఎమర్జెన్సీలో పరిశ్రమల దృష్టిగా దీనిని మార్చేదానికి ఈనాడు పునాదిగా గిట్టుబాటు ధర, న్యాయమైన ధర రైతుకు ఇవ్వవలసిన అవసరం వున్నది ఒక కమిషన్ వేసి వ్యవసాయదారులు వరి తదితర అనేక వస్తువులు ఉత్పత్తి అయ్యేదుకు ఎవిధంగా ఖర్చును ఎంత భరిస్తున్నారు అని సమగ్రంగా పరిశీలన చే న్యాయ సమ్మతమైన, శాస్త్రసమ్మతమైన గిట్టుబాటు ధర నిర్ణయం చేయడం కనీ బాధ్యత ధర్మం మనపైన వున్నది. అలా టి చర్యకు పర్యవసానంగా పూనుకోవలసిన అవసరం వున్నదని సూచన చేస్తున్నాను. వరి ధాన్యానికు ధర నిర్ణయం చేయడంలో అదివరకు కన్నా ఈనాడు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినా మంచి ధాన్యానికి 75 రూపాయలు ఉంటే రకానికు 80 రూపాయలు ఇస్తున్నారు. మధ్యరకానికి 78, మేలు రకానికి 85 రూపాయలు ఇస్తున్నారు. ఈ ధరలను చూస్తే రైతులకు ఉత్పత్తి అయ్యే ఖర్చులకు వస్తున్నదా అంటే ఉత్పత్తి అయ్యే ఖర్చులకంటాలదు అని మన పక్కనే కర్ణాటక రాష్ట్రంలో టాన్సిస్పోర్టుకు 8 రూపాయలు ఎక్కువ ఇస్తున్నారు. తమిళనాడులో వారు ప్రతి క్వింటాలుకు 10, 15 రూపాయలు ఎక్కువ యిచ్చి రైతాంగాన్ని అదుకోవలసిన అవసరం వున్నదని ఆ విధంగా ఆదుకొన్నారు భారత దేశంలో దక్షిణాది రాష్ట్రాలలో ధాన్యాగారం అని చెప్పబడే మన రాష్ట్రంలో ఇతరులకు, ఇతర రాష్ట్రాలకు అదర్శంగా ఉండవలసిన పరిస్థితి ఉన్నదని మనం కొంత ముందు చూపుతో ఇతర రాష్ట్రాల కన్న మెరుగుగా క్వింటాల్‌కు కనీసం 10 రూపాయలు అయినా అధికం ఇచ్చి మార్గదర్శకత్వం వహించవలసిందిగా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

వరి ధాన్యం ఎగుమతి చేయడం రెండో అంశంగా తెచ్చారు చాల అవ సరం. మనం ఎంతో అధికంగా ఉత్పత్తి చేస్తున్నాము. అవకాశం అయితే ఇతర రాష్ట్రాలకే కాకుండా ఇతర దేశాలకు కూడ విరివిగా ఉత్పత్తి చేసి ఎగుమతి చేసి తద్వారా అధిక ధరలను పొంది రైతులకు ఎక్కువగా యిచ్చే దుకు మనం తీవ్రమైన చర్య తీసుకోవలసిన కనీస ధర్మం ఉన్నదని చెపుతున్నాను. కొనుగోలు కేంద్రాల విషయం వారుతెలియజేశారు కోనుగోలుకేంద్రాలను ఏర్పా టుచేయలేనప్పుడు—లాండ్ డెవలప్‌మెంటు బ్యాంక్స్ ద్వారా, ఇతర ప్రభుత్వ సంస్థల ద్వారా రైతులకు ఋణాలు యిస్తున్నారో, రైతులు అమ్ముకోలేని స్థితి లోఉన్నప్పుడు ప్రభుత్వం నిర్ణయం చేసిన ధరకు ప్రభుత్వ ఏ ఏ శాఖలు అయితే ఋణాలను అందజేసినవో ఆ యా శాఖలు వరి ధాన్యాన్ని, ఇతర ధాన్యాలను తీసుకోవడం కనీస ధర్మం. ఎవరూ కొనకుండా పోయినప్పుడు అతనిపైన ఖర్చులు, ఎన్నోరకాలుగా ఒత్తిడులు తెచ్చే దానికన్న అతని దగ్గర ఉన్న వరి ధాన్యాన్ని

గాని, యితర ధాన్యాలను గాని తీసుకోవడం న్యాయంగాను ధర్మంగాను ఉంటుంది కనుక ప్రభుత్వంలోని ఏ ఏ శాఖలు ఋణాలు యిస్తున్నాయో ఆ శాఖలు రోఖంగా కావాలని ఒత్తిడి చేసే విధానం కన్న ధాన్యాన్ని తీసుకొనే పద్ధతినే అమలు చేయడం ధర్మంగా ఉంటుంది. విద్యుచ్ఛక్తి శాఖ. మా చిత్తూరు మొదలైన రాయలసీమ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి ద్వారా పంటలను ఉత్పత్తి చేస్తున్నాము. మాకు అయ్యే ఖర్చులు విపరీతంగా, కోస్తా, యితర ప్రాంతాలకన్న చాల ఎక్కువ ఖర్చు అవుతుంది. కనుక ఆ విషయాన్ని పరిధిలోకి తీసుకొని వ్యవసాయ ఖర్చులు తగ్గించేదానికి ప్రభుత్వం ఆలోచన చేయవలసి వున్నది విద్యుచ్ఛక్తి తదితర శాఖలు రోఖంగా కాకుండా ఉత్పత్తి అయ్యే ధాన్యాన్ని తీసుకోవలసిన అవసరం వున్నదని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కొనుగోలు కేంద్రాలు మేమ బోర్డర్ ఏరియాతో ఉన్నాము మేము అనేక సమయాలలో బోర్డరులో ఉన్న తమిళనాడు రాష్ట్రంలో ఉన్న కేంద్రాలకు పోయి అమ్ముకోవలసిన దుస్థితి ఏర్పడుతున్నది. ఆంధ్ర బోర్డరులో ఎక్కడా కూడ కొనుగోలు కేంద్రమే లే పోతే పళ్లెపట్టు అనండీ, తిరుత్తణి అనండీ, చిత్తూరు జిల్లా బోర్డరులో ఉన్న తమిళనాడు ఏరియాలోకి తీసుకుపోయి మన ధాన్యాన్ని వారికి అమ్మవలసిన పరిస్థితి ఈ ప్రాంతాలలో వున్నది. ఆ విధంగా కాకుండా ఎక్కువగా ఉత్పత్తి అయ్యే చోట ప్రతి ఫిర్కాకు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి విరివిగా అవసరమైనప్పుడు, ధాన్యం ఉత్పత్తి అయి అమ్ముకోవాలి అనుకొన్నప్పుడు ఈ ధాన్యాలను కొనడం కోసం ప్రతి ఫిర్కాలో అయినా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను మిత్రులు తెచ్చిన తీర్మానం రాజకీయాలకు గాని, పార్టీలకుగాని అతీతంగా వున్న తీర్మానం. దీనిని ఎలాంటి సంకోచం లేకుండా ప్రతిపక్షాలకు లోను కాకుండా మన రాష్ట్రం యొక్క రైతాంగానికి రైతాంగంపైన ఆధారపడి ఉన్న పేద,తదితర వర్గాలకు సంబంధించిన సమస్యకాబట్టి ఉత్పత్తిచేసే రైతుబాగుంటేనే రైతును ఆధారం చేసుకొని వలయాకారంలో అనేక వర్గాలు ఉన్నాయి, ఈ ధరలపైననే అందరి బాగోగులు ఆధారపడి ఉంటుంది కనుక అన్నిటికి అతీతంగా ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని బలపరచి శాసనసభలో ఈ తీర్మానం పాస్ చేసేందుకు తోడ్పడవలసిందిగా అందరిని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

12-20 p m

(శ్రీ) కాసు వెంకట కృష్ణారెడ్డి :—అధ్యక్షా, ఈనాడు (శ్రీ)నివాసుల్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానం—ప్రస్తుతం యీ రాష్ట్రంలో వున్న గ్రామీణ వాతావరణంలో నివసిస్తున్న రైతాంగం హృదయాలలో చెలరేగుతున్న ఆందోళనను మానసిక బాధలను కొంత చల్లార్చే తీర్మానంగా ప్రవర్తమంగా పరిస్తూ, దీనిని బలపరుస్తూ యీ సందర్భంలో కొన్ని ముఖ్యమైన విషయాలను మీ ద్వారా సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

మనం మొట్టమొదటి నుంచి చెప్పుకుంటున్నాం—ఈ దేశంలో ఆంధ్రరాష్ట్రం ఎక్కువగా రైతువారీ పద్ధతులలో నివసించే రాష్ట్రమని, ఆంధ్రరాష్ట్రమంటే అన్నపూర్ణ అనే మాట అనాదిగా పెద్దల దగ్గర నుండి మనవరకూ చెప్పుకుంటూ

వస్తున్నాం. అయితే యీ ప్రణాళికా పెట్టుబడులలో మనం పెడుతున్న పెట్టుబడి చూస్తే, యీ దేశంలోనున్న ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే—మనం మాటలు చాలా పెద్దగా చెప్పుకుంటున్నాంగాని, మన రైతుపై మనం పెట్టే ఖర్చు మాత్రం చాలా తక్కువ అని నేను యీ సభలోనున్న సభ్యులందరి దృష్టికి తెస్తున్నాను ఒకసారి లెక్కలు చూస్తే హిమాచల్ ప్రదేశ్ రైతుపై 28 పర్సంట్ ఖర్చు పెడుతున్నారు మధ్యప్రదేశ్ 18.6 పర్సంట్ ఖర్చు పెడుతున్నారు. మహారాష్ట్ర 16 పర్సంట్ ఖర్చు పెడుతున్నారు. వెస్ట్ బెంగాల్ 15.9 పర్సంట్ ఖర్చు పెడుతున్నారు. తమిళనాడు 13.2 పర్సంట్ ఖర్చు పెడుతున్నారు. బీహార్ 14.5 పర్సంట్ ఖర్చు పెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ మాత్రం 10.7 పర్సంట్ ఖర్చు పెడుతున్నది. మనం రోజూ యీ రాష్ట్రప్రభుత్వం రైతు అభివృద్ధి కోరకే పనిచేస్తున్నామని, రైతు దేశానికి జీవనాధారమని, వెన్నెముక అని మాటలు మాత్రం చాలా దూరం పోతున్నవి గాని, రైతు పరిస్థితిని నిజంగా గమనించి, రైతు కోరకు ఏదయినా చెయ్యాలనే సహృదయత ఇంతవరకూ యీ రాష్ట్రంలో ఏ నాయకత్వానికి లేదని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా యీ రాష్ట్ర ప్రభుత్వం వచ్చినప్పటినుండి రైతు పరిస్థితి మరింత దీనాతిదీనంగా తయారైంది. ఈ సందర్భంలో కొన్ని ముఖ్యవిషయాలు వారి దృష్టికి తెస్తాను.

ఈ రోజున, గుంటూరు జిల్లాలో, నాగార్జునసాగర్ ఆయకట్టులో వున్న రైతు కుటుంబాలకి సంబంధించిన వారు యీనాడు మొదటికారు పంటలో సుమారు పదున్నర లక్షల ఎకరాల్లో పంట వేశారు సుమారు పది లక్షల టన్నుల ధాన్యం పండించడం జరుగుతున్నది. కనీసం మార్కెట్‌లో ఆరులక్షల టన్నులయినా రావడం జరుగుతున్నది, ఈరోజున ఎఫ్.సి.ఐ వారుగాని, రాష్ట్ర సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ వారుగాని గుంటూరుజిల్లాలో ఇంతవరకు కొన్నది—ఎఫ్.సి.ఐ వారు 80 కేంద్రాలు పెట్టి నాలుగు వేల టన్నులు మాత్రం కొన్నారు, సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ వారు 300—420 టన్నుల వరకు కొన్నారు. సుమారు ఆరు లక్షల టన్నులు ధాన్యం ఒక జిల్లాలోనే మార్కెట్‌లోకి వస్తుంటే, అందులో మీరు కొన్నది ఎన్ని వంతులో ఒకసారి ఆలోచించండి. ఈ విధంగా వున్నప్పుడు రైతు ఏ విధంగా ఆర్థికంగా బయటపడగలడు? వచ్చే సంవత్సరం ఏవిధంగా పంట వేసుకుంటాడు? ముందు రోజుల్లో ఫర్వాలేదని రైతుకు ఏవిధంగా మానసిక ధైర్యం కలుగుతుంది? ఈ రాష్ట్రప్రభుత్వం నా వెనక వున్నది. మరింత ఎక్కువ పంట పండించాలనే ఉద్దేశం రైతుకు ఎట్లా కలుగుతుందో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. రోజురోజుకూ గ్రామీణ వాతావరణంలో మీ రాజకీయోద్దేశాలవలన, రాజకీయ పదవుల కోరకు చెప్పే మాటల వలన—రైతు—కూలీ పరిస్థితి దిగజారిపోయింది. అన్న, తమ్ముడు అనే మాట పోయింది, ఇది దేశానికి రాష్ట్రానికి, సమాజ మనుగడకే ప్రమాదకరమని మనవి చేస్తున్నాను

మరొక విషయం కూడా చెప్పాలి. మనం యీ మధ్య కొన్ని జిల్లాలలో ఫల్గుణా వెరైటీని పండిస్తున్నాం, సుమారు మూడు, నాలుగు లక్షల ఎకరాలలో [illegible] వచ్చే సంవత్సరం మరింత ఎక్కువగా పండించాలని

రైతు ఉత్సాహపడుతున్నాడు. కాని, మీరుగాని, కేంద్రంగాని కొన్నటువంటిది ఎంత అని చూస్తే మాత్రం చాలా తక్కువ. ఎఫ్ సి.ఐ వారి విషయంలో చూస్తే మాత్రం—అది నిజమే. ఫుడ్ అడల్టరేషన్ యాక్ట్ ప్రకారం 5 పర్సంట్ ఎక్సీడ్ అయితే ఎఫ్ సి.ఐ కొనడానికి వీల్లేదు అయితే, అందరమూ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వారు కాబట్టి, రైతుకు న్యాయం చేయాలంటే—యీ యాక్టును ఎందుకు సడలించకూడదు? ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు పంపించకూడదు. రైతుపై నిజంగా ప్రేమ వుంటే ఆ విధంగా చేయవచ్చని నేను సూచిస్తున్నాను ఈ రాష్ట్రంలో వున్న ఎఫ్ సి.ఐ వారు దీనిని న్యూట్రిషన్ లాబ్‌కు పంపించారు. వారు—దీనివలన నష్ట మేమి లేదు, యిది కేవలం వడ్లలో వచ్చే మచ్చ మాత్రమే, దీనివలన పరిమాణ మేమీ లేదు, ఇది హెనిటిక్స్‌లో వొచ్చేదే. అని స్పష్టంగా వారు చెప్పారు. తరువాత మన రాష్ట్రంలోని ఎఫ్ సి.ఐ వారు దానిని కేంద్రానికి పంపించడం జరిగింది అప్పుడు అగ్రిల్చర్ ప్రైసెస్ కమిషన్ వారు యీ బియ్యాన్ని, యీ వడ్లను 5 పర్సెంట్‌కు ఎక్సీడ్ కాకపోతే 103 రు.లకు కొనవచ్చునని చెప్పినపుడు, యీ రాష్ట్ర ప్రభుత్వం యిదే ఎఫ్ సి ఐ వారికి 80 రు లకు కొనమని వ్రాయడం జరిగింది. ఇది నేను నిరూపిస్తాను ఇదే రాష్ట్రప్రభుత్వం ఒక ప్రక్కన కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చి మిల్లర్లు వద్ద 103 రు.లకు కొనమని వత్తిడి చేస్తున్నారు. రైతు వద్ద 80 రు లకు కొంటున్నారు. ఈవిధంగా 23 రు. లు రైతు నష్టపోతున్నాడు మిల్లరు యొక్క లాభం పెంచడానికి యీ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదా, లేదా? ఇది కాదని మీరు చెప్పగలరా? అని నేను ప్రశ్నిస్తున్నాను. అందుచేత, మన రాష్ట్రం ముఖ్యంగా గ్రామీణ వాతావరణంలో వున్న రాష్ట్రం కాబట్టి, రైతును రైతు కూలిని దృష్టిలో పెట్టుకుని వ్యాపారస్తుని మధ్య దళారీని ప్రక్కన పెట్టి, ఎప్పుడయితే కార్యక్రమం తీసుకుంటామో అప్పుడే మన రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు వెడుతుందని, పంజాబువలె ముందుకు వెడుతుందని మనవిచేస్తున్నాను.

మరొక చిన్న విషయం ఈ ఫుడ్ అడల్టరేషన్ యాక్టులోనే మరొకటి కూడ చెప్పారు 'The damaged grain means, grain damaged by fungus moisture or heating and wherein the damage is not superficial but the grain is affected internally, it shall not exceed 5% by weight అని క్లియర్‌గా వారు చెప్పడం జరిగింది. కాబట్టి, వీటన్నిటినీ దృష్టిలో వుంచుకుని రాష్ట్రప్రభుత్వం రైతుకు సహాయపడే పద్ధతిలో చెయ్యాలి గ్రామీణ వాతావరణ లో వున్న అలజడిని తగ్గించడానికి ప్రయత్నించాలి ఫల్గుణా రైస్ కొనవచ్చునని అప్పులేదని న్యూట్రిషన్ లాబ్, ఇతర లాబ్స్ క్లియర్‌గా జడ్జిమెంటు ఇచ్చాయి కాబట్టి, దానికి సంబంధించి యువానిమస్‌గా ఒక రిజల్యూషన్ పాస్ చేసి పంపడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తూ, ఇంతటితో నేను సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ కె వి. సుబ్బారెడ్డి — అధ్యక్షా, ఈ రోజున శ్రీనివాసులు రెడ్డిగారు 12--30 p m
తీసుకువచ్చిన అసెంబ్లీకార తీర్మానం రాష్ట్రంలో ప్రత్యేకంగా బలహీనులుగా ఉంటున్న రైతుల ఆదోళనకు ప్రతిరూపంగా ఉందికనుక అందరూ దీనిని బలపరచ వలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. రైతు పండించిన ధాన్యం ధర, ఇతర వ్యవసాయోత్పత్తుల ధరలను ఇతర వస్తువుల ధరలను పరిశీలించి నట్లయితే ఒకటి అర్థం అవుతుంది రైతు పండించిన పంటకు సరైన, సరసమైన గిట్టుబాటు ధర దొరకడంలేదు. వారు కొనుక్కోవలసిన వస్తువుల ధరలు మాత్రం తగ్గ లేదు, పెరుగుతూనే ఉన్నాయి. ప్రతి రైతును ఆందోళన పరుస్తున్న సమస్య ఇది మిత్రులు అనేక సూచనలు చేసారు ఐదు సంవత్సరాల క్రితం మన దేశంలోని ప్రజలకు అవసరమైన ఆహారం దొరుకుతుందా లేదా అనే పరిస్థితులలో ప్రజలకు ఆహారం దొరకవలసిన అగత్యం ఉందికనుక గ్రీన్ రివెల్యూషను పేరు తోను ఇతర విధాలుగాను వ్యవసాయానికి ఎన్నోవిధాలుగా సహాయం చేయాలని రైతులను ఉత్తేజ పరచాలని ప్రయత్నాలు చేయడం మనం ఎరుగుదుము. రైతు పండించిన పంట తక్కువైనప్పటికి లెవీ అని నిర్ణయించి రైతునుండి బలవంతంగా వసూలు చేయడం కూడా మనందరికి తెలుసు లెవీ కూడా వేసి బాధ్యత తీసుకుని ప్రభుత్వం వ్యవహరించినప్పుడు, రైతు దేశానికి వెన్నెముక అని జై కిసాన్ అని చెబుతూంటాం కదా, రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర లేనప్పుడు ప్రభుత్వం ఎందుకు బాధ్యత స్వీకరించలేకపోతున్నది అనేది రైతులందరిని కలవరపరుస్తున్న సమస్య ఆంధ్ర ప్రదేశ్‌లో 80 శాతం ప్రజలు గ్రామీణ జీవితానికి అలవాటుపడి కాయకష్టం చేసుకునేవారు. 2½ ఎకరాలకు పైగా ఉన్న భూస్వాములు ఇది వరలో ఏమి బాగుపడినారోగాని ఈనాడు అటువంటి భూస్వాములు లేరు, అంతా సన్నకారు, మధ్యరకం రైతాంగం. వారు తమ స్వశక్తిపై ఆధారపడి తాము తమ కుటుంబం కాయకష్టంమీద పంట పండించేవారు. వ్యవసాయ కార్మికులు సుసంఘటితులై తమ కోర్కెలు కోరుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో రైతులను ఆదుకుని పండించిన పంటను ప్రభుత్వం తీసుకుని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడమో, లేదా ఇతర దేశాలకు ఎగుమతి చేయడమో చేస్తేతప్ప వారి సమస్య పరిష్కారం కాదు. ఇప్పుడే అమ్ముకునే పరిస్థితులు లేనప్పుడు గోడవున్న బాగుచేసి సహాయం కలిగించాలి. రైతుల పరిస్థితి ఇట్లా ఉండగా వాడకం దారులుగా మనం అనుభవిస్తూనే ఉన్నాం. రైతుకు కిలో రూ. 1—50 లుకే గిట్టుబాటు ఐతే మనకు మార్కెటులో రూ. 2—50 లకు కాని దొరకడంలేదు. దీనికి కారణం ఏమిటి? మధ్య దళారీలు, మిల్లర్లు, బ్లాకు మార్కెటీర్లు, రైతు తన స్వశక్తితో కష్టపడి, తన ఇల్లుకూడా సరిగా కట్టుకోలేని పరిస్థితిలో ఉంటూ, పంట పండిస్తే, గత 50 సంవత్సరాలుగా ఇట్లాగే జీవితం కొనసాగిస్తుంటే, మిల్లరు దేవుని దయ ఉండి కరువు కాటకాలు వస్తే ఒక్క సంవత్సరంలోనే లక్షాధికారి అయి వారిపై పెత్తనం చెలాయిస్తున్నారు. రైతు కష్టపడుతున్నాడు, వాడకందారు బాధ పడుతూనే ఉన్నాడు. మధ్య దళారి, మిల్లరు బాగుపడుతున్నాడు. రాష్ట్ర ప్రభుత్వమైనా కేంద్ర ప్రభుత్వమైనా

పరస్పరం ఒకరిపై ఒకరు బాధ్యత త్రోసిపుచ్చడం కంటె రైతుకు భాగస్వాములుగా చేసి కమిటీ వేసి ఏమైనా పరిష్కారం కనుక్కోవాలి. జమీందారులు, భూస్వాములు పోయారు. సన్నకారు, మధ్యతరగతి రైతులు గ్రామీణ ప్రాంతాలలో మిగిలారు వారు బలహీన వర్గంగా ఉన్నారు రైతు శక్తిని తక్కువ అంచనా వేయకుండా దేశానికి వెన్నెముక ఐన రైతు, అతని కుటుంబం క్షేమంగా ఉంటేనే ప్రజాస్వామ్యం నిలుస్తుంది. నిరుద్యోగ సమస్యకు కూడా దీనితో సంబంధం ఉంది. రైతు నిరాశ్రయుడైనాడు. స్వశక్తితో నిలబడలేని నాడు అనేకమంది వ్యవసాయ కార్మికులు నిరుద్యోగులయే పరిస్థితి ఉంది. రైతుల మీద ఆధారపడిన గ్రామీణ జీవితం అన్యోన్యంగా నడుస్తున్న వారి జీవితాలకు మచ్చ ఏర్పడుతుందేమో, కలుషితం అవుతుందేమో దృష్టిలో పెట్టుకోవాలి. రైతు పండించిన పంటకు సరసమైన ధర ప్రభుత్వం నిర్ణయించి ఆ ధరకు పంటను ప్రభుత్వమే సేకరించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసికొని కేంద్రానికి సప్లయి చేయడమో ఇతర దేశాలకు ఎగుమతి చేయడమో చేస్తే తప్ప ప్రయోజనం లేదు పార్టీలకు అతీతంగా సామాన్య కర్షకుల సమస్యను ప్రతిబింబించే ఈ తీర్మానాన్ని అందరూ ఉమ్మడిగా సహకరించి పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి అమ్మిరెడ్డి :—అధ్యక్షా, గౌరవనీయులైన శ్రీనివాసులరెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఇటువంటి తీర్మానం సభలో వచ్చేవరకు రైతుల పరిస్థితిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మూడు నాలుగు సంవత్సరాలుగా చూస్తున్నప్పటికి ఇంత నిర్లక్ష్య వైఖరి, మొండి వైఖరి అవలంబిస్తున్నందుకు చాలా విచారిస్తున్నాను. రైతుల పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉందని రిపెర్కిజెంటేషన్ల ద్వారాను సభా ముఖంగాను ఎన్ని సార్లు తెలియచేసినప్పటికి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదు గౌరవ సభ్యులు ఈ తీర్మానం ప్రవేశపెట్టినందుకు అభినందిస్తున్నాను. గతానికి ఇప్పటికి వ్యవసాయానికి సంబంధించిన కాస్టలిక్యులేషన్లలో చాలా వ్యత్యాసం ఉంది 1970 కి 1979 కి పోల్చిచూచినట్లయితే రెట్టింపు వ్యత్యాసం కనిపిస్తున్నది. భూమి పన్నును తీసుకుంటే ఎకరానికి మాగాణికి రు. 6 లు లుండేది ఈ రోజున రు. 70 ల వరకు ఉంది. ఎరువుల ధరలు అట్లాగే పెరిగిపోయాయి యూరియా ఫాస్ఫేటు బస్తా ధాన్యం వెలకు ఒక బస్తా ఎరువు వచ్చేది. ఈ రోజున ఒకటిన్నర, రెండు బస్తాలు పెడితే కాని ఒక బస్తా ఎరువు రావడం లేదు పెస్టిసైడ్స్ తీసుకుంటే ఫారమర్ 100 ఎమ్ ఎల్. రు 8-2గ్ లకు ఇచ్చేవారు. ఈ రోజున 7-8 రూపాయిలైనది. ఇంత పెచ్చించి కొన్నప్పటికి ఆ మందు పని చేస్తుందో లేదో తెలియదు. పెస్ట్స్ ఎక్కువై పోయినందున 100 ఎమ్ ఎల్ వాడితే సరిపోయేది ఈ రోజున 200 ఎమ్. ఎల్. 800 ఎమ్ఎల్ వాడవలసి వస్తున్నది. డెమాక్రన్ 1970 లో రు. 9 లుండేది. ఈ రోజున రు. 18 లు. ఎలుకల విషయంలో కూడా ఒక బస్తా ధాన్యం రాకిన్ ఇరాడికేషనుకు వాడవలసి వస్తున్నది. అగ్రికల్చరల్ ఆపరేషన్ను తీసుకుంటే, 1970 లో ఫెర్గుసన్ ట్రాక్టరు 28-30 వేల రూపాయలకు వచ్చేది. ఈ రోజున 50 వేల వరకు పెరిగిపోయాయి. రెండు రోజుల క్రితం ఫెర్గుసన్ ట్రాక్టరు

ధర ఏడు వేల రూపాయలు పెంచారు. వ్యవసాయానికి పనికి వచ్చే ఎడ్ల జత 12-40 p. m
పెయ్యి రూపాయలకు వచ్చేది. ఇప్పుడు మంచి ఎడ్ల జత రు. 2500 లు పెడితే కాని దొరకవు. రైతు కొనవలసిన ప్రతీది ఈ రకంగా పెరిగిపోయింది కాని రైతు అమ్ముకునే వస్తువుల ధరలు ఏ మాత్రం పెరుగలేదు ధాన్యానికి ఈ రోజున ఉన్న ధర ఏ రకంగా చూచినప్పటికి రైతుకు గిట్టుబాటు ధర కాదు. తప్పనిసరిగా ఈ ధరను పెంచాలని ఇతర రాష్ట్రాలకు ప్రీగా ఎగుమతి చేసుకునే అవకాశం కల్పించాలని మనవిచేస్తున్నాను చెక్ పోస్టులు-వీటికి ఏ రకమైన నిబంధనలు లేకపోయినప్పటికి వీటి తతంగం మామూలుగానే కొనసాగుతున్నది. ప్రీ ఎక్స్‌పోర్టు ఉంటే ఇవి ఎందుకు? ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలని పెట్టారు కేంద్ర ప్రభుత్వం కొనడం లేదని వీరు, రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదని వారు అంటున్నారు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అవినీతి బాహాటంగా నడుస్తున్నది. బస్తారు రూపాయి, రూపాయిన్నర ఇస్తేనే తీసుకుంటాం అంటున్నారు ఏ రకమైన శ్రమ లేకుండా ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుంటూ రు 49-50 లకు ధాన్యాన్ని అమ్ముకోలేని పరిస్థితిలో ఉన్న రైతుల నుండి బస్తాకు రూపాయి, రూపాయిన్నర లాక్కుపోతున్నారంటే ఏమి చెప్పాలి? అటువంటి వారిపై చర్య తీసుకుంటున్నారా అంటే తీసుకోవడం లేదు నేను మనవి చేసేది కొనుగోలు కేంద్రాల వద్ద అనినీతికి పాల్పడ్డవారిపై కఠిన చర్య తీసుకోవాలని, ఇచ్చే రేటు తక్కువగా వున్నప్పుడు రైతులకు వచ్చే ఆదాయం తగ్గిపోతున్నది కనుక ప్రభుత్వం ఈ విషయాలను దృష్టిలో వుంచు కోవాలని కోరుతూ శ్రీనివాసులు రెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎం. ఆదయ్య :—అధ్యక్షా, మిత్రులు శ్రీనివాసులు రెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. వారు తమ తీర్మానంలో మూడు విషయాలను ప్రవేశపెట్టటం జరిగింది. రీజనబుల్ ప్రైస్ అనేది ఒక విషయం. ఎక్స్‌పోర్టుకు అదర్ స్టేట్స్ విత్‌డ్రాట్ ఎనీ రిస్ట్రిక్షన్స్ అనేది రెండవది, సఫిషియంట్ నెంబర్ ఆఫ్ ప్యాడి పర్చేజింగ్ సెంటర్స్ అనేది మూడవది. మంత్రిగారు చాలా అమాయకులు, నా చేతిలో ఏమీ లేదు, కేంద్రప్రభుత్వానికి వ్రాస్తాను అని తన అసమర్థతను ప్రతిసారి చెప్పుకుంటున్నారు అయిదు ఎకరాల లోపు గల రైతు పరిస్థితి నేడు చాలా అధ్వాన్నంగా వుంది. యెరువులు, క్రిమి సంహారక మందులు, లేబర్ చార్జీలు అన్నీ పెరిగి చాలా అవస్థ పడుతున్నాడు రైతు గురించి ఆలోచించి అతనికి సరైన స్థానం ఏర్పాటు చేయకపోతే దేశం ముందుకు పోలేదని మనవిచేస్తున్నాను. ఈ నాడు రైతు కష్టపడి ఎన్నో రకాల ధాన్యాలను పండిస్తున్నాడు శ్రీనివాసులు రెడ్డిగారి తీర్మానంలో రైతు పండించే వాటికి రీజనబుల్ ప్రైస్ వుండాలని అన్నారు. శ్రీనివాసులు రెడ్డిగారు ఎక్కువ ఇవ్వవలసిందని కూడా కోరలేదు. రైతులకు నష్టం రాకుండా గిట్టుబాటు అయే ధర, రీజనబుల్ ప్రైస్ ఇవ్వాలని కోరారు. ఇంతే కాకుండా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే సౌకర్యాలను కూడా

కలుగచేయాలని వారు కోరారు. అది చేస్తే రైతులకు గుర్తింపు ఇచ్చినట్లుగా వుంటుంది. కేంద్రాన్ని రీజనబుల్ ప్రైస్ ఇవ్వాలని కోరినా వారు ఒప్పుకోలేదు మన రాష్ట్రప్రభుత్వం చేయవలసిన పనులు కూడా కొన్ని వున్నాయి రైతులు పండించిన ధాన్యం నిల్వ చేయాలి మార్కెటు యార్డులు ఏర్పాటు చేయాలి. మిల్లర్స్ తను కిష్టమైన రేటుకు కొనకుండా యూనిఫారమ్ రేటు ప్రభుత్వమే నిర్ణయిస్తే రైతుకు లాభంగా వుంటుంది రైతుకు మేలు కలగాలంటే గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి వారి నుండి సరైన ధరకు కొనాలి. రైతుకు సరైన ధర ఇవ్వాలని, వారికి న్యాయం కలుగచేయాలని ఈ ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తీసుకువచ్చిందా అని అడుగుతున్నాను మంత్రులు తమ పదవులు తమకు వుంటే చాలు అనుకుంటే లాభం లేదు. రైతుల మేలు కూడా చూడాలి తను చేయవలసిన పని ముందుగా చేయాలి కొనుగోలు కేంద్రాలు తెరవాలి. ఈ నాడు చెరుకు పండించే రైతుకు గిట్టుబాటు ధర లేదు. పొగాకు పండించే రైతుకు గిట్టుబాటు ధర లేదు. ధాన్యం పండించే రైతుకు గిట్టుబాటు ధర లేదు. ఇక రైతు ఏ పంట పండించాలి?

(గోరం బెల్)

రెవెన్యూ అధికారులు మాత్రం ఖచ్చితంగా రెవెన్యూ వసూలు చేస్తున్నారు. రైతాంగం వద్ద డబ్బు లేకపోయినా వారిని అధికారులు ఇబ్బంది పెడుతున్నారు ఫుడ్ ఫర్ వర్క్స్ పోగ్రాం క్రింద కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి గోధుమలు ఇస్తున్నారు. గోధుమలు బదులు వారికి బియ్యం సప్లయి చేస్తే కొంతవరకు ఈ సమస్య పరిష్కారమవుందని మనవి చేస్తున్నాను. శ్రీ శ్రీనివాసులు రెడ్డిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12-50 p.m.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అధ్యక్షా, శ్రీనివాసులురెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానం పార్టీలకు అతీతంగా వుండి అందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నందుకు సంతోషం. ఈ పార్టి, ఆ పార్టి అని లేకుండా అందరు గౌరవసభ్యులు గ్రామీణ ప్రాంతంలోని రైతాంగం పడుతున్న బాధలను వ్యక్తం చేయడం సంతోషకరమైన విషయం. గ్రామాలలోని రైతాంగానికి ఇచ్చిన కొన్ని రాయితీలపై నిన్న ఇవాళ వచ్చిన పత్రికలలో వెలువడిన విమర్శలు చూస్తే చాలా విచారకరంగా వున్నాయి ఇది కులక్ బడ్జెటు అని, గ్రామాలలో వున్న పెద్ద రైతాంగానికి మాత్రమే ఉపయోగపడే బడ్జెటు అని కేంద్ర బడ్జెటుపై చేస్తున్న విమర్శలు వస్తున్న వ్యాసాలు చూస్తే చాలా కష్టంగా వుంది. ఆ విమర్శలకు ఈ తీర్మానం సమాధానం చెబుతున్నదని ఆ విమర్శలు చేసిన వారు, ఆ వ్యాసాలు వ్రాసిన వారూ గమనించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామాలలో పెద్ద రైతాంగం వుండట, వారికి మాత్రమే కేంద్రప్రభుత్వం ఇచ్చిన రాయితీలు ఉపయోగపడతాయట అనే విమర్శ వాస్తవం కాదు. పెద్ద పెద్ద రైతులంతా పట్టణాలకు చేరారు. ఇతరులంతా వేరే వృత్తులు చేపట్టారు. వారంతా సుఖంగా వున్నారు. సామాన్య

రైతు ఇబ్బంది పడుతున్నాడు పొగాకు పండించే రైతు, పత్తి పండించే రైతు చెరకు పండించే రైతు, నూనె గింజలు ఉత్పత్తి చేసే రైతు, ధాన్యం ఉత్పత్తి చేసే రైతు వీరికి గిట్టుబాటు ధర లభించడం లేదు. ఇది గ్రామంలోని ప్రతి ఒక్కరికి తెలుసు కేంద్రప్రభుత్వం బడ్జెటులో గ్రామీణ ప్రాంతాలను, గ్రామీణ ప్రాంతాలలో వున్న వెనుకబడిన వారిని, వ్యవసాయదారుడు కాని, ఇతర వృత్తుల వారిని కాని వారినందరినే దృష్టిలో పెట్టుకొని కొన్ని రాయితీలు ఇవ్వడం జరిగింది. దానిపై కొందరు పెద్ద ఆందోళన జరుపుతున్నారు. కొన్ని వర్గాలవారు పత్రికలలో వ్యాసాలు వ్రాస్తున్నారు పట్టణాలలో వున్న మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే కొన్ని వస్తువులపై ఎక్సైజ్ డ్యూటి విధిస్తే వాటిపై రాయితీలు కోరవచ్చును కాని కేంద్రప్రభుత్వం గ్రామాలలోని పెద్ద రైతులకే సహాయపడుతున్నది. ఇది కులక్ బడ్జెటు అని చెప్పడం సరైనది కాదని మనవి చేస్తున్నాను. వాటిని మనం ఎదుర్కోవలసివుంది. పొగాకు పండించే రైతు చాలా కష్టంలో వున్నాడు క్వింటాల్ 150 రూపాయలకు అమ్ముకుని ట్రాన్స్‌పోర్ట్ చార్జీకు 50 రూపాయలు కూడా మిగలని దుర్భరస్థితిలో రైతు వున్నాడు. కర్నూలు జిల్లాలో పరిసరప్రాంతాలలోని రైతు పరిస్థితి ఆది ఇక పత్తి విషయం చూస్తే సెంట్రల్ కాటన్ కమిటి హైదరాబాదులో సమావేశమైంది. ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అని కాకుండా మొత్తం రిప్రజెంటేటివ్స్ అందరూ కనీసం 10 లక్షల బేళ్లు అయినా ఎగుమతి చేయాలి, పత్తి పండించే రైతుకు గిట్టుబాటు ధర ఏర్పాటు చేయాలి. కేవలం టెక్స్‌టైల్ ఇండస్ట్రీని సేఫ్ గార్డుచేసే పద్ధతిలో చూడరాదని అక్కడ తీర్మానం చేశారు. కేంద్రప్రభుత్వం లక్ష అన్నర బేళ్లు ఎగుమతి చేయటానికి అవకాశం ఇచ్చారు. వది లక్షల బేళ్ళు ఎగుమతి చేయటానికి అవకాశం వున్నా కూడా, ఇక్కడ వుండే ఇండస్ట్రీయల్ లాబీ చాల పవర్ ఫుల్ లాబి. ఈ లాబి ప్రతి క్షణం లాభాలు తగ్గకుండా చూసుకుంటూ వుటారు అలాంటి ఇండస్ట్రీని వారి చేతుల నుండి తప్పించి రైతులకు లాభం చేకూర్చాలనేది పార్టి నిమిత్తం లేకుండా మనందరి అభిప్రాయం. ఈనాడు కేంద్రం కూడా కష్టపడి పండించే రైతుకు రక్షణ కల్పించాలనే దృక్పథానికి రావడం ముదావహమైన విషయం. ప్రధానంగా రైతు వర్గానికి చెందిన వ్యక్తి వ్యవసాయ పోర్టిఫోలియోను స్వీకరిస్తే ఎలా డీల్ చేయగలడో ఈనాడు ప్రతి ఒక్కరూ తెలుసుకుంటున్నారు. ఇలాంటి మార్పు రావాలని ఎప్పటినుండో ఎదురుచూస్తూ వున్న మనకు ఈనాడు మన కోరిక ఫలీకృతం అయింది.

This is just a beginning and not the end. There should be a change in the financial matter of the Central Government ఈ మార్పు రావడం చాలా అవసరం సంతోషకరం శ్రీనివాసుల్ రెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అన్ని వర్గాల మిత్రులు ఆమోదించడం హర్షదాయకం. ఎవరో కేంద్రంపై చేస్తున్న విమర్శలకు లోంగకుండా ఐక్యంగా, ఒకే త్రాటిపై నిలబడి రైతాంగానికి, ఇతర వృత్తుల వారికి రక్షణ కల్పించడం అవసరమని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. చిన మల్లయ్య :— అధ్యక్షా, నేను ఈ తీర్మానాన్ని బ_పరుస్తున్నాను. అయినా ఈనాడు వున్న ప్రభుత్వాన్ని విమర్శించకతప్పదు. ఈతీర్మానం అనధికారం రూపంలో వచ్చినందుకు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది కాంగ్రెస్ ఐ అయినప్పటికీ రైతు కుటుంబం నుండి వచ్చిన చెన్నారెడ్డిగారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వారు రైతుల ఇబ్బందులను, కష్టాలను తెలుసుకొని వారికి మేలు కలుగచేయాలి దేశానికి రైతే వెన్నముక, అన్నదాత అని చెబుతూ ఆచరణలో వారికి చెన్నారెడ్డిగారు రక్షణ కల్పించకపోవడం శోచనీయమైన విషయం. ఈనాడు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పగలు రాత్రులు కష్టపడుతూ కరెంటుకు, పాము కాటుకు, తేళ్ళ కాటుకు గురియై ప్రాణాలు కూడా కోల్పోతున్నాడు అతని ప్రాణానికి గ్యారెంటి లేకుండా వుంది. అతనికి కావలసిన వస్తువులు ఎరువులు కాని, ఆయిల్ ఇంజన్స్ కాని. ఆయిల్ కాని రైతుకు అందుబాటు ధరలో లభ్యం కావడం లేదు. అయినా అతను పండించే పంటకు గ్యారెంటి ధర లేదు నేను వ్యవసాయ కార్మిక సంఘ ఆర్గనైజర్‌గా వున్నాను. వ్యవసాయ కూలీలు ఎంత ఇబ్బందులకు. బాధలకు గురి అవుతున్నారో నాకు తెలుసు రైతాంగం నేడు వ్యవసాయ కూలీకు గూడు, గుడ్డ, కూడు కూడా ఇవ్వలేని స్థితిలో
1-00 p.m. వున్నారు. పండించిన పంటకు గ్యారంటీ లేనప్పుడు, ఆయనకు కావలసిన వస్తువులు దొరకనప్పుడు అతను ఎన్ని ఇబ్బందులకు గురి అవుతాడో ఒకసారి ఆలోచించండి మనంసోషలిస్టు దేశం వైపు పోతున్నాము.సోషలిస్టు దేశాలలో రైతుకు గ్యారంటి అనేది ఉంది తాను పండించేముందే నీవు ధాన్యం పండిస్తావా, ప్రత్తి పండిస్తావా, మిరపకాయలు పండిస్తావా, ఈ ధరకు గ్యారంటి ఉంటుందని అంతే ధరను ఎన్ను కొని రైతు తన పెట్టుబడికి అనుకూలంగా ఆపంట పండించే ప్రయత్నం చేస్తున్నాడు. కాని ఇక్కడ మనకు గ్యారంటి లేదు ఈనాడు కొన్న ధాన్యాన్ని బోంబే కాని కేరళ కాని ఇతర రాష్ట్రాలకు కాని ఎక్స్‌పోర్టచేసి లాభాలు సంపాదిస్తున్నటు వంటి పరిస్థితి ఈ ప్రభుత్వం గమనించడం లేదా? కేంద్ర ప్రభుత్వం దయాదాక్షిణ్యాలమీద కాకుండా తానే స్వయంగా రైతుకు గిట్టుబాటు అయిన ధర ఇచ్చి ఖరీదుచేసి తాను ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతి చేసి రైతాంగాన్ని కాపాడతామని చెప్పే ధైర్యం ఎందుకు కోల్పోతున్నది. ఈ ధైర్యం కోల్పోయి నటువంటి ప్రభుత్వం రైతాంగం ప్రభుత్వం అని చెప్పుకొనడానికి ఏమాత్రం అస్కారం లేదు. రైతులయొక్క యోగక్షేమాలను దృష్టిలో పెట్టుకొని చూడండి. ఈనాడు పత్తి రైతు పరిస్థితి ఏమిటి? వేరుశెనగ కాయ పండించే రైతు పరిస్థితి ఏమిటి? ఈనాడు పల్లి కాయ ధర 180, 190 రూపాయలు మాత్రమే ఉంది కాని పల్లినూనె ధర మాత్రం ఎక్కువగా ఉంది. దీనిని ఎందుకు కంట్రోలు చేయడం లేదు. ప్రత్తిని పండించిన రైతు క్వింటాలు 800,400 రూపాయలకు అమ్ముతున్నాడు. దానిని మిల్లు యజమాని కొని 3, 4 క్వింటాళ్ళ ప్రత్తిని కొని ఒ

క్వింటాలు దూదిగా చేసి 500 మీటర్ల బట్టను తయారుచేసి అమ్ము తున్నారు. మిల్లు యజమానికి అన్ని పోను క్వింటాలు దూదిమీద 1000 రూపాయలు మిగులు తున్నాయి ఇది న్యాయం కాదు రైతునికి ఇంత మిగలడం కన్నా ఇందులో కొంత తగ్గించి అది కార్మికుని కి పెంచండి. బట్ట కొనుక్కునేవానికి కొంత రేటు తగ్గించండి. రైతాంగానికి కొంత రేటు పెంచండి. ఈ వ్యత్యాసాన్ని ఎందుకు రూపు మాపటంలో మనం రైతాంగానికి ఏమి చేస్తున్నామము? ఇటువంటి వ్యత్యాసాలను రూపుమాపి సమాన స్థాయికి తీసుకొని రావడానికి యంత్రాంగం లేదా? ఈనాడు ఈ యంత్రాంగం అంతా రైతాంగం మీద, కార్మికుల మీద దమనకాండ చేయడానికి ఉపయోగిస్తున్నది. అమ్మబోతే అడవి కొనబోతే కొరివిలాగ వ్రతక మని చెప్పడానికే మన యంత్రాంగం ఉపయోగపడుతున్నది ఈ పరిస్థితి మారాలి. ఈ అనధికార తీర్మానాన్ని అన్ని పార్టీలవారు ఏకగ్రీవంగా బలపరచాలని కోరు తున్నాను. దీనిని అమలు చేయడంలో ఎంత యంత్రాంగం కావాలో అంత యంత్రాంగాన్ని ఇచ్చి దీనిని అమలు చేయడానికి పూనుకోవాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి సమ్మయ్య .—అధ్యక్షా శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డిగారు పరిచేశ పెట్టిన అనధికార తీర్మానం అందరూ అంగీకరించవగినటువంటిది. ఆంధ్ర పరిదేశ్‌లో పండించబడుతున్న వివిధ రకాల ధాన్యాలకు సమంజసమైన ధరలను నిర్ణయించాలని, ఎట్టి నిబంధాలు లేకుండా ఆ ధాన్యాలను రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి అనుమతించాలని, కొనుగోలు కేంద్రాలను ఎక్కువగా పారంభించాలని తీసుకొని వచ్చిన తీర్మానం. చాలా చక్కటి తీర్మానం. మన ఆంధ్ర పరిదేశ్‌కు మొదటి నుంచి వ్యవసాయంలో ఒక చరిత్ర ఉంది ఆంధ్ర పరిదేశ్ అన్నపూర్ణ అనే పేరు పరిదేశ్ కు ఉందో దానిని కొంత కాలంనుంచి సార్థకం చేసుకోలేక పోతున్నాం దేశానికి ధాన్యం పెన్నెముక అని మాటలద్వారా చెబుతున్నాము కాని ఆచరణలో అమలు చేయలేక పోయామని అనిపిస్తున్నది ఈ సంవత్సరం రైతులు ధాన్యమును చాలా బాగా పండించారు. అంతకుముందు కరువుకాటకాలతో ఉన్న ఆంధ్ర పరిదేశ్‌లో ఈనాడు పంటలు ఎక్కువగా పండాయి, బాగా పండితే అమ్ముకోడానికి వీలులేకుండా పోయింది ఈనాడు రైతులు పరిస్థితి ఏమిటి ? వారు పండించిన ధాన్యం కొనుగోలు కావాలి. వారికి సరైన గిట్టుబాటు ధర ఉండాలి. ఈ సమస్యలు అన్ని పరిజలకు, రైతులకు పరిస్వామికి మధ్య ఉన్నటువంటి సంబంధం దీనిని పూర్తి చేయవలసిన బాధ్యత పరిభుత్వ మీద ఉంది. ఈ మధ్యన రైతులు పండించిన ఫల్గుణ రకం ధాన్యంమీద మచ్చ ఉందని కొనుగోలు చేయలేదు. దానితో ఆ రైతులు బాధ పడవలసి వచ్చింది ఈ మధ్య దానిని రీసెర్చి చేసి దానిలో విషం ఏమి లేదని నిర్ధారణచేసి దానిని కొనుగోలు చేయడానికి కేంద్ర పరిభుత్వం మొన్న అనుమతి ఇచ్చింది. మన రాష్ట్రంలో ఉన్నటువంటి ఆ ధాన్యం అంతా కొనుగోలు అయిందా అంటే కొనుగోలు కాలేదు. ఇప్పటికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు చేస్తున్నటువంటి కొనుగోలు సక్రమంగా జరగడం లేదు. వరంగల్ జిల్లాలో ఫుడ్ కార్పొరేషనువారు డైరక్టుగా రైతుల

నుంచి ధాన్యాన్ని కొనడానికి నానాఅవస్థలు పెడుతున్నారు మధ్యవర్తులద్వారా కొంటున్నారు రైతుకు కేంద్ర ప్రభుత్వం చేసే సహాయం ఏమిటని అడుగుతున్నాను. పరకాల్ జిల్లాలో కొన్ని కంప్లయింట్స్ కూడా చేయవలసి వచ్చింది. ఆ రైతులు చాలా కష్టాలు పడుతున్నారు అంటే ఏమీ చర్యలు తీసుకోలేదు. కేంద్ర ప్రభుత్వంతో మాకు అజమాయిషీ ఉంది అనుక రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదని వారు వ్యవహారం చేస్తున్నారు కేంద్రంలో ఒక పార్టీ ప్రభుత్వం, ఇక్కడ ఒక పార్టీ ప్రభుత్వం ఉండడమే దీనికంటికీ మూల కారణమనిపిస్తున్నది. రైతులకు సౌకర్యాలు కలిగించడంలో ఎక్కడ ఏ ప్రభుత్వమున్నా సహాయం చేయాలి కాని ఇటువంటి విధానం మంచిది కాదని మనవిచేస్తున్నాను ఈనాడు వ్యవసాయంమీద జీవించే వారు చాలామంది ఉన్నారు. వారు పండించిన ధాన్యం కొనకపోతే వారు మరల వ్యవసాయ ఎట్లాగ చేయగలరు? వారి జీవనోపాధి ఏవిధంగా నడుస్తుంది. ఇది చాలా పెద్ద సమస్య. రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి ఆ ధాన్యం కొనుగోలు చేసే సౌకర్యం కల్పించాలి ఫుడ్ కార్పొరేషను వారు కొంటున్న ధాన్యానికి చెక్ ఇస్తున్నారు 40 మైళ్ల దూరంలో ఉన్నటువంటి బ్యాంకులలో మార్చుకోవాలని చెక్‌లు ఇస్తున్నారు. ఆ రైతులు అంత దూరం పోయి క్యాష్ తీసుకోలేక బాధలు పడుతున్నారు. ఈ విషయంలో ఫుడ్ కార్పొరేషనువారు తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను ఇచ్చటి ధాన్యమును ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి అనుమతించాలి ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యత కూడా ఉందని మనవిచేస్తున్నాను. ఈ సమస్యలను పరిష్కరించకుండా మేము రైతులను ఆదుకొంటున్నామని చెప్పలేము. మన రాష్ట్రంలో ఇప్పటికి సివిల్ సప్లయిస్ కార్పొరేషనువారు 17 జిల్లాలలో 57 సెంటర్సును ఓపెన్ చేయడం జరిగింది వాటి ద్వారా 15,143 టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. 35 మొబైల్ సెంటర్సు కూడా ఓపెన్ చేయడం జరిగింది 17 జిల్లాలలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు 213 సెంటర్సు ఓపెన్ చేయటం జరిగింది. దానికి 2 లక్షల 29 వేల 829 టన్నులు ధాన్యం కొనుగోలు చేయటం జరిగింది. ఇన్ని సెంటర్సు ఓపెన్ చేసినా కూడా ఈనాడు రాష్ట్రములోని ధాన్యం పూర్తిగా కొనుగోలు అయిందా అంటే కాలేదు రైతు చాల బాధపడవలసివస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడైతే ఇక్కడ సరి అయిన విధంగా సెంటర్సు ఓపెన్ చేసి కొనలేకపోయిందో అప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వము, మా చెన్నారెడ్డిగారు, ముఖ్యమంత్రిగారు, ఎంత నష్టము అయినా పరవాలేదు, ఈ రాష్ట్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలి అనే ఉద్దేశముతో వారు అంచనా వేసి చూసి రెండుకోట్ల రూపాయలవరకు నష్టము వస్తుందని, ఆ నష్టాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం భరించి కొనుగోలు చేస్తుందని వారు ఏది అయితే చెప్పారో అది అభినందించ తగిందే. కాని వీటితో సరిపోదు. ఈనాడు ఆచరణ రూపముగా అది అమలు జరుగుతున్నదా లేదా, మరి రైతు దగ్గర ఇంకా ఎంత ధాన్యము మిగిలి ఉన్నది ఇంకా ఎంత కొనవలసి ఉన్నది, రైతులకు పాక్టికల్‌గా ఎన్ని

1-10 p.m.

ఇబ్బందులు కలుగుతున్నాయి అనేటటువంటివి చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఈనాడు పరిహారం పెట్టబడినటువంటి తీర్మానం చాల అభినందించ తగింది. దానికి తగ్గట్టుగా రాష్ట్రప్రభుత్వము కొన్ని చర్యలు తీసుకుంటున్నది కనుక, ఈ చర్యతోనే సరిపోదు. కేంద్రప్రభుత్వము కూడా ఇంకా ముందుకు వచ్చి ఈ ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ఉన్నటువంటి ఇబ్బందులను తీర్చి వారి దగ్గర ఉన్న ధాన్యానికి సరి అయిన ధర ఇచ్చి వారికి అనుకూలమైన సెంటర్లు దగ్గరలో పెట్టించి వారికి తగిన సౌకర్యము కలుగచేయాలని మీద్వారా మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి.వి. తిరుమలయ్య :—అధ్యక్షా, ఇప్పుడు మన రాష్ట్రంలోపల నూటికి 31 మంది వ్యవసాయంమీద ఆధారపడి ఉన్నారు కాబట్టి దీనిని మనం కృషిలో పెట్టుకొని మనం ఇప్పుడు పంజాబునుంచో ఎక్కడ నుంచో బియ్యము తెచ్చి ఇక్కడ సప్లయి చేసి బజా మన ప్రభుత్వం ఖరీదు చేసి వాటిని ఫుడ్‌ఫర్ వర్క్ కింద ఇచ్చినట్లయితే కనుక ప్రజల దగ్గర ధాన్యము ఖరీదు చేసినవారము అవుతాము, ఫుడ్‌ఫర్ వర్క్ కింద మనకు వర్క్ కూడా సక్రమంగా నడుస్తుంది. మన దగ్గర ఇత ధాన్యము పెట్టుకొని విదేశాలనుంచి ఖరీదు చేసి తెస్తున్నారు. అంటే మనరాష్ట్రంలో పెట్టుకొని విదేశాలనుంచి తెస్తున్నారు. అది సరిఅయిన పద్ధతి కాదు. మన గవర్నమెంటు మొత్తం ధాన్యాన్ని ఖరీదు చేసి దానిని బియ్యము పట్టించి ఇక్కడ ఫుడ్‌ఫర్ వర్క్ మీద సప్లయి చేసినట్లయితే ఆ గోధుమలు తీసుకునేకన్నా మన ధాన్యాన్ని మనం సప్లయి చేసుకున్న వాళ్లము అవుతాము, మన రాష్ట్రము బాగుపడుతుంది. ఇది ప్రజలకు ధనవంతులకు కాదుచిన్నవాళ్లకు పెద్దవాళ్లకు వర్తిస్తున్నది కాబట్టి దీనిని నేనుబలపరుస్తున్నాను. మన హౌసు లోపల ఇప్పుడు బిల్లును బలపరచిన పెద్ద మనుషులకు నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎందుకంటే చాలమంది, నూటికి 80 మంది చిన్న రైతులు, సన్నకారు రైతులు. ధనవంతులు నూటికి 20 మంది ఉన్నారు. వీరి కోసరము అందరికీ కూడా అన్యాయం జరుగుతున్నది. 4, 5 ఎకరాలు పంటలు వేసుకున్న వారు ఈ వేళ కోపరేటివ్ బ్యాంకుకి కట్టాలి అన్నా పన్ను కట్టాలి అన్నా, ఏది కట్టాలి అన్నా సరి అయిన ధర లేనందువల్ల ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి సరి అయిన ధర ఇవ్వాలి అంటే మన గవర్నమెంటు దీనిమీద సరి అయిన చర్య తీసుకోవాలి. సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చింది అంతా ఆపుచేసి మన గవర్నమెంటు ఇక్కడనే బియ్యము తీసుకొని ఇవి అన్నీ సప్లయి చేసినవాడు మన రాష్ట్రం బాగుపడుతుంది. లేకపోతే ఇక్కడనుంచి ట్రాన్స్‌పోర్టు ఖర్చులు ఎక్కువ అవుతాయి. మన రాష్ట్రంలోనే మనం ఖరీదు చేసి సప్లయి చేసుకున్నట్లయితే ట్రాన్స్‌పోర్టు ఖర్చులుచాల తక్కువ పడతాయి. కాబట్టి వీటినన్నిటినీ మనందృష్టిలో పెట్టుకొని చేయాలి. ఈ ప్రజలు దేశానికి పంట పండించకపోతే మన హౌసు లేదు. మన ఎం.ఎల్.ఏ తనం లేదు, ఆహార ధాన్యాలు లేవు. ఇవి అన్నీ కూడా వారిమీదనే ఆధారపడి ఉన్నాయి. ఆ పంట పండించిన వాడే, రాష్ట్రము, దేశము,

ఇబ్బందులు కలుగుతున్నాయి అనేటటువంటివి చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఈనాడు ప్రకటన చేయబడినటువంటి తీర్మానం చాల అభినందించ తగింది. దానికి తగ్గట్టుగా రాష్ట్రప్రభుత్వము కొన్ని చర్యలు తీసుకుంటున్నది కనుక, ఈ చర్యతోనే సరిపోదు కేంద్రప్రభుత్వము కూడా ఇంకా ముందుకు వచ్చి ఈ ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ఉన్నటువంటి ఇబ్బందులను తీర్చి వారి దగ్గర ఉన్న ధాన్యానికి సరి అయిటువంటి గిట్టుబాటు ధర ఇచ్చి వారికి అనుకూలమైన సెంటర్సు దగ్గరలో ప్రారంభించి వారికి తగిన సౌకర్యము కలుగచేయాలని మిద్వారా మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ వి.వి. తిరుమలయ్య :—అధ్యక్షా, ఇప్పుడు మన రాష్ట్రంలోపల నూటికి 8౫ మంది వ్యవసాయంమీద ఆధారపడి ఉన్నారు కాబట్టి దీనిని మనం దృష్టిలో పెట్టుకొని మనం ఇప్పుడు పంజాబునుంచో ఎక్కడ నుంచో బియ్యము తెచ్చి ఇక్కడ సప్లయి చేసే బదులు మన ప్రభుత్వం ఖరీదు చేసి వాటిని ఫుడ్‌ఫర్ వర్క్ కింద ఇచ్చినట్లయితే మనం ప్రజల దగ్గర ధాన్యము ఖరీదు చేసినవారము అవుతాము, ఫుడ్‌ఫర్ వర్క్ కింద మనకు వర్క్ కూడా సక్రమంగా నడుస్తుంది. మన దగ్గర ఇంత ధాన్యము పెట్టుకొని విదేశాలనుంచి ఖరీదు చేసి తెస్తున్నారు అంటే మనరాష్ట్రంలో పెట్టుకొని విదేశాలనుంచి తెస్తున్నారు. అది సరిఅయిన పద్ధతి కాదు. మన గవర్నమెంటు మొత్తం ధాన్యాన్ని ఖరీదు చేసి దానిని బియ్యము పట్టించి ఇక్కడ ఫుడ్‌ఫర్ వర్క్ మీద సప్లయి చేసినట్లయితే ఆ గోధుమలు తీసుకునేకన్నా మన ధాన్యాన్ని మనం సప్లయి చేసుకున్న వాళ్లము అవుతాము; మన రాష్ట్రము బాగుపడుతుంది. ఇది ప్రజలకు ధనవంతులకు కాదుచిన్నవాళ్లకు పెద్దవాళ్లకు వర్తిస్తున్నది కాబట్టి దీనిని నేనుబలపరుస్తున్నాను. మన హౌసు లోపల ఇప్పుడు బిల్లును బలపరచిన పెద్ద మనుషులకు నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎందుకంటే చాలమంది, నూటికి 80 మంది చిన్న రైతులు, సన్నకారు రైతులు. ధనవంతులు నూటికి 20 మంది ఉన్నారు. వీరి కోసరము అందరికీ కూడా అన్యాయం జరుగుతున్నది. 4, 5 ఎకరాలు పంటలు వేసుకున్న వారు ఈ వేళ కోపరేటివ్ బ్యాంకుకి కట్టాలి అన్నా పన్ను కట్టాలి అన్నా, ఏది కట్టాలి అన్నా సరి అయిన ధర లేనందువల్ల ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి సరి అయిన ధర ఇవ్వాలి అంటే మన గవర్నమెంటు దీనిమీద సరి అయిన చర్య తీసుకోవాలి. సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చింది అంతా ఆపుచేసి మన గవర్నమెంటు ఇక్కడనే బియ్యము తీసుకొని ఇవి అన్నీ సప్లయి చేసినవాడు మన రాష్ట్రం బాగుపడుతుంది. లేకపోతే ఇక్కడనుంచి ట్రాన్సుపోర్టు ఖర్చులు ఎక్కువ అవుతాయి. మన రాష్ట్రంలోనే మనం ఖరీదు చేసి సప్లయి చేసుకున్నట్లయితే ట్రాన్సుపోర్టు ఖర్చులుచాల తక్కువ పడతాయి. కాబట్టి వీటినన్నిటినీ మనందృష్టిలో పెట్టుకొని చేయాలి. ఈ ప్రజలు దేశానికి పంట పండించకపోతే మన హౌసు లేదు. మన ఎం.ఎల్.ఏ తనం లేదు, ఆహార ధాన్యాలు లేవు. ఇవి అన్నీ కూడా వారిమీదనే ఆధారపడి ఉన్నాయి. ఆ పంట పండించిన వాడే, రాష్ట్రము, దేశము,

ప్రజలు అందరూ. మొత్తం ఏ పంటలేకపోయినా నడవదు అన్ని పంటలు కావాలి. అన్ని పంటలకు సరి అయిన ధరలు లేవు. చెరకు గాని, బెల్లముగాని, వడ్లుగాని దేనికీ కూడా సరిఅయిన ధర లేదు. వీరు చాల ఇబ్బందులపాలవుతున్నారు వ్యవసాయదారులు చాల ఇబ్బందిలు పడుతున్నారు పోయిన సంవత్సరం చెరకు టన్ను 180 రూపాయలు ఉంటే ఈ సంవత్సరం టన్ను 70 రూపాయలు. 60 రూపాయలకు తీసుకుంటాడు. 70 రూపాయలు వ్రాసి ఇస్తాడు రసీదు మీద పోయిన సంవత్సరం చెరకు తీసుకున్నారు. రసీదులు ఉన్నాయి. డబ్బు ఇవ్వలేదు. ఇట్లా ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ముఖ్యమంత్రిగారు దయచేసి వీటి అన్నిటి మీద చర్య తీసుకోవాలి. అందుచేత ఈవేళ సెంట్రల్ ప్రభుత్వం ఇచ్చినా ఇవ్వకపోయినా మన ప్రభుత్వం తీసుకోవాలి ధనవంతులను బాగా పెద్దగా చేస్తూ ఉన్నారు ఎట్లాగంటే డబ్బు ఉన్న మిల్లర్లు పావు కార్లు 70 రూపాయలకు 80 రూపాయలకు కొనుక్కుని పెట్టుకుని బియ్యము లేనప్పుడు రేపు 200, 300 కి మనకే అమ్ముతున్నారు. అది చాల అన్యాయము. గవర్నమెంటు తీసుకొని ఇదివరకు కూపన్లద్వారా గ్రామాలలో సప్లయిచేసినట్లుగా ఇప్పుడుకూడా చేయాలి. ఇప్పుడు అది ఎత్తివేసినారు అందువల్లనే చెక్కెరగాని, గోధుమలుగాని బియ్యముగాని అవి అన్నీ కూడా దెబ్బ తిన్నాయి. అందుచేత ఇదివరకు ఉన్నటు వంటి సక్రమమైన పద్ధతిలో కల్పించి పల్లె పల్లెకు బియ్యము పోయేటట్లు వారి అందరికి సప్లయి చేసేందుకు గవర్నమెంటు ఎందుకు వెనుకాడుతున్నదో నాకు అర్థము కావడంలేదు దీనిని మనము అందరము కలిసి కాంగ్రెసు గాని, జనతా గాని కమ్యూనిస్టుగాని అదంతా కలిసి అన్ని పార్టీలు కలిసి, ఇది పబ్లిక్ విషయం కాబట్టి ప్రజల విషయం కాబట్టి దీనిని ఏకగ్రీవంగా తీర్మానం చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. నేను దీనిని బలపరుస్తూ ఇంతటితో విరమించుకొంటున్నాను.

శ్రీ వి. ఎల్లయ్య .— అధ్యక్షా. ఈనాడు రైతులు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర లేకాదు, కొనే నాధుడు లేకుండా పోయింది రైతులు కొనాలి అంటే చుక్కలు అంటుకునే ధరలతో సతమతమవుతున్నారు. ఒక బండి చక్రము పట్టా కావాలి అన్నా నాగటి కర్రుగాని, లేక పలుగుగాని పారో ఏది కావాలి అన్నాకూడా ఎన్నో బాధలకు గురవుతున్నాడు. రైతు పండించిన పంటకుమాత్రం ఏవిధమైన మార్కెట్టుగాని ఏవిధమైన దిక్కుగాని లేకుండా పోయింది, ఎందుకంటే ఆంధ్ర రాష్ట్రంలో పండిన 1 లక్ష 49 వేల ఎకరాల పొగాకుకి ఒక్క ప్రకాశం జిల్లాలోనే 70 వేల హెక్టార్లలో పొగాకును పండించిన రైతాంగం వున్నారు. ఈ 70 వేల హెక్టార్లలో పండించిన పొగాకుని ఇప్పుడు మన ప్రభుత్వ ప్రయత్నంతో 15 వేల టన్నుల పొగాకుకు ఆర్డర్సు రావడం జరిగింది ఒక్క ప్రకాశం జిల్లాలో 50 టన్నుల పొగాకును ఉత్పత్తిచేసిన రైతులు ఉన్నారు. ఇది ఒక స్మాల్ ఫార్మర్స్‌కి 5 వేలు, సొసైటీలద్వారా 5 వేలు, స్మాల్ డీలర్స్ 5 వేలు మొత్తం 15 వేలే పొగాకు కొనుగోలు చేయబడుతోంది స్టేటు మొత్తంమీద ప్రకాశం జిల్లాకు వచ్చేసరికి 2½ వేల పొగాకునే కొనుగోలు చేయడానికి ఆర్డర్సు మాత్రము

ఉన్నవి ఇప్పుడు ఈ మార్కెట్, ఈ పొగాకులో ఉన్నటువంటి డీలర్సు ఈ ఆర్డర్సు 127ని రూపాయలు మార్కెట్ మాత్రం ఎక్స్‌పోర్టుద్వారా చేయడం జరుగుతోంది ఈనాడు రైతు పొగాకునుమాత్రము మన గౌరవ సభ్యులు అయ్యపురెడ్డిగారు చెప్పారు, 100, 150 రూపాయలకు అనేటటువంటి దిక్కు లేనటువంటి పరిస్థితులు ఉన్నాయి ఇది కేవలం మన రాష్ట్రప్రభుత్వానిదే కాదు. కేంద్ర ప్రభుత్వము లోనికి రాష్ట్ర ప్రభుత్వము ఇతర దేశాలతోటి కొన్ని ఆర్డర్లను కేటాయించి ఈ పొగాకుని కొనుగోలు చేసే కేంద్రాలుకూడా ఏర్పాటుచేసి ఎన్నో అవకాశాలు కల్పించింది. అలాగే లోగడ రొడీషియాలో పొగాకు ఉత్పత్తి చేస్తే, ఆ అర్డరు తీసుకున్న తరువాత లక్షల ఆర్డరుని వారు తీసుకోకుండా ఉంటే కేంద్ర ప్రభుత్వం పొగాకు కొనుగోలుచేసి ఆ రైతులకు కావలసిన సదుపాయాలు కల్పించింది ఈనాడుకూడాను ఈ పొగాకు పంటని, ప్రకాశం జిల్లాలో 70 వేల హెక్టారులు పండించినటువంటి పంట అంటే 50 వేలు ఎక్కువ ఉత్పత్తి చేసిన రైతులు దగ్గర రెండువేల పొగాకు కొనుగోలు చేయడానికి ఆర్డర్సు ఉంటే ఎంత ఘోరమయిన పరిస్థితో చూడండి. ఈనాడు 75, 76, 77, 78 నిలవలు. ఈ పొగాకు కంపెనీ వారిదగ్గర ఎన్నో కోట్ల రూపాయల పొగాకు నిల్వ ఉన్నది. ఈ వ్యాపారస్తులు కూడాను ఆర్డర్సుకోసం ఇతర దేశాలమీ ఆధారపడి వారి ప్రయత్నాలు వారు చేసుకుంటు, ఈ సంవత్సరం ఉత్పత్తి అయిన 50 వేల పొగాకు కొనుగోలు చేసే దిక్కులేక ఎన్నో బాధలకు గురి అవుతున్నారు. కాబట్టి ఇది కేంద్ర ప్రభుత్వానికి ఏవిధంగానైనా ప్రయత్నం చేసి దీనిని కొనుగోలు చేయించాలని మనవి చేస్తున్నాను. ఇందులో పార్టీ ప్రమేయము లేదు. రైతు లేనిదే రాజ్యములేదు అని మనం చెబుతున్నాము. దేశం అంతా చెబుతున్నారు అందుచేత అందరు సభ్యులు మన ముఖ్యమంత్రిగారు అందరూ సహకరించి ఈ రైతు పండించిన పంటలకు సరి అయినటువంటి మార్కెటు రేటు అన్నప్పుడు వీటినికూడా పండించిన పంటను కొనుగోలు చేయడాని కూడా ఏర్పాట్లు చేయాలి. ఈ అవకాశం కలిగించినటువంటి అధ్యక్షుల వారికి ఈ తీర్మానం ప్రవేశపెట్టిన శ్రీ శ్రీనివాసులురెడ్డిగారికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాన్ని బలపరుస్తూ ఆపేక్షిస్తున్నాను.

శ్రీ జి. రామచంద్రరాజు:—అధ్యక్షా, దేశానికి తగిన సైములో తగిన 1-20 p. m.
తీర్మానం పెట్టినందుకు శ్రీనివాస్ రెడ్డిగారిని అభినందిస్తున్నాను. కారణం ఇప్పుడు మా జిల్లాలో రెండవ పంట ధాన్యం లక్షల టన్నులు పండించారు. అప్పుడే వస్తున్నాయి. పంట పండించడి అనేటటువంటి ఆలోచన కాకుండా ధర ఉంటుందా లేదా అనే ఆత్రుదా విపరీతంగా పెరిగిపోయింది రైతాంగంలో. కారణం ఏమంటే ఈ ధాన్యం కొనే హక్కు రాష్ట్రప్రభుత్వానిదా, కేంద్రప్రభుత్వానిదా అనే మీమాంస మాత్రం ఇవ్వాళ వస్తున్నది కారణం మేము ధాన్యం పండించే రోజులలో 1974-75లో రైతు దగ్గిరకు వచ్చి రైతు ధాన్యాన్ని బలవంతంగా తీసుకొని, కేంద్రప్రభుత్వానికి కోటా పూర్తి చేయడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేసేది. అంటే దీనిమీద కేంద్రానికి అధికారం ఉంది, ధర నిర్ణయించడంలో అధికారం కేంద్రానిది. రవాణాలో కేంద్రానిది. కాని

కావలసిన సరుకు తీసుకువెళ్ళడంలో కూడా కేంద్రానిది అధికారం అని నేను అభిప్రాయ పడుతున్నాను. అయితే రాష్ట్రప్రభుత్వానికి కేంద్రానికి ఉన్న అవినాభావ సంబంధంలో వారికి ఉన్న పరిస్థితులలో కొంతవరకు మాత్రమే రాష్ట్రంవారు కొన లిగారు. కేంద్రానికి పోయిన సంవత్సరం మేమంతా డెప్యుటేషన్ వెళ్ళి చాలా వత్తిడి చేశాము, మా ధాన్యానికి ధరలు లేవు, చాలా అవస్థపడుతున్నామని చెప్పాము చాలా దారుణమైన పరిస్థితి ఉందని చెప్పాము. పోయిన సంవత్సరం రైతు దగ్గిర చాలా తక్కువకు కొని చాలా ఎక్కువకు మళ్ళి మిల్లరు అమ్మాడు. మిల్లర్లు లక్షలు, కోట్లు సంపాదించారు. రైతు మాత్రం నాశనం అయిపోయాడు. మేము ముందుగా వెళ్ళి కేంద్రానికి చెప్పాలి కేంద్రవారు నిరుటి కంటే ఈ సంవత్సరం ఎక్కువగా ఫుడ్ కార్పొరేషన్ ద్వారా డిపోలు ప్రారంభిస్తారని ఆశ మాకు కలిగింది కొంత మాత్రం చేస్తున్నారు. అయితే ఇందులో ఇంకొక దారుణం ఎక్కడంటే ఇవాళ ధాన్యం ధర మాత్రం తగ్గింది బియ్యం ధర మాత్రం అలాగే ఉంది. దీనికి కారణం ఏమిటి ఒక క్వింటాలు ధాన్యాన్ని మిల్లు పట్టించి ఆడి బియ్యంగా చేసి అమ్మాలంటే 30 రూపాయలు లాభం వేసుకుంటారు ఫుడ్ కార్పొరేషన్ వారు. అదే ధాన్యాన్ని రైతు ఆడించుకొని అమ్ముకోడానికి వీలులేకుండా మిల్లర్ల మీద నిర్బంధాలు విధించారు రాష్ట్రప్రభుత్వంవారు. ఈ సందర్భంలో రాష్ట్రప్రభుత్వానికి కూడా ఒక సలహా చెబుతున్నాను. ఏ రైతు అయినా సరే ధాన్యం మిల్లులలో ఆడించుకొనడానికి కనీసం హక్కు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. అది కోరినప్పుడు ఈ ఫుడ్ కార్పొరేషన్ వారు ఇంత ధర పెట్టి ఇక్కడ ఉన్న ధాన్యాన్ని రిలీజ్ చేయినప్పుడు ఈ పేదవాడు, ఈ రైతు దగ్గిర పనిచేసే కూలివాడు అంత ధర పెట్టవలసిన అవసరం ఉండదు. బహు తక్కువ ధరకు ఈ వ్యవసాయ కూలీకి బియ్యం దొరుకుతాయి. ఈ విషయం గ్రహించి వారు వెంవ్వెంటనే ఆర్డర్సు ఇవ్వాలని కోరుతున్నాను ఇలా ఇచ్చినట్లయితే పేద వారు కొనుక్కొని బియ్యం అడించుకునే ఒక సౌకర్యం కలుగుతుంది. వారు పెట్టిన తీర్మానమును బలపరుస్తున్నాను. చిన్న ఎమెండ్‌మెంట్ కూడా ఉంది ఇవాళ కేంద్రప్రభుత్వంవారు సస్యవిప్లవం లేవతీశారు. కాని రైతుకు సంతోషం పోయి ఏడుపు ప్రారంభం అయింది కారణం ఈ విపరీతంగా పండించడంలో సస్య విప్లవం, రైతుకు జిందాబాద్ అని కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం నినాదాలు ఇచ్చారు ఇవాళ రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో కలిసి రాష్ట్రంలో ఉన్న ధాన్యాన్ని బియ్యంగా ఆడించి ఇతర దేశాలకు, గల్ఫు కంట్రీస్‌కు, అరేబియన్ కంట్రీస్‌కు ధాన్యం కావాలి, కేంద్రప్రభుత్వంవారు ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసుకునే హక్కు ఈ రైతుకు కల్పించాలని కూడా కేంద్రప్రభుత్వానికి సూచించాలి రాష్ట్రప్రభుత్వం. అప్పుడు మన ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న రైతులకు ధర వస్తుంది. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వారు ధాన్యం కొన్నారు. 12 వేల టన్నులు కొని కేంద్రంవారికి వ్రాసారు మా ధాన్యం తీసుకోండి మాకు డబ్బు ఇవ్వండి అంటే ఈ రోజువరకు ఇవ్వలేదు. అందుచేత

వాళ్ళకు డబ్బు చాలక వెనక అడుగు వేసినప్పటికి కూడా మళ్ళి ధైర్యం చేసి రెండు కోట్లూ, మూడు కోట్లూ వచ్చింది ఇవాళ రాష్ట్రప్రభుత్వం చేత ఏర్పాటు చేయబడిన సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వారు అంటున్నారు అది చాలదు కేంద్రం వారు కొనాలని. 1975-76లో 70 లక్షల టన్నుల ధాన్యం పండితే అప్పుడు వాళ్లు మన మీద వత్తిడి చేసి 12 లక్షల టన్నులు కేంద్రప్రభుత్వంవారు తీసుకున్నారు ఇవాళ 80 లక్షల టన్నులు పండింది. అయితే కనీసం 16 లక్షలు అయినా కేంద్రప్రభుత్వం తీసుకుంటే ఇక్కడ రైతుకు గిట్టుబాటు ధర వస్తుంది ఇదే పరిస్థితులలో పంజాబు లెక్కలు సేకరించాము. ఒక్క ఆంధ్రరాష్ట్రంలో తీసుకున్నంత ధాన్యం పోయిన సంవత్సరం, పంజాబులో ఒక జిల్లాలో తీసుకున్నారని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టిల వారు, రైతులు ఢిల్లీ వెళ్ళి ఈ విషయం చెప్పాలి. కానీ రాష్ట్రం మీద కేంద్రంవారు, కేంద్ర మీద రాష్ట్రంవారు మీటింగులు పెట్టి ఆ విషయం తెలుసుకోకుండా విమర్శించడం అనేది విచారకరమైన విషయం. మన రైతు ప్రతినిధులుగా ఈ ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఆ ప్రభుత్వంతో సంబంధం లేకుండా అందరూ కలిసి ఒక అనధికార కమిటీగా పర్వడి వెంకయ్యనాయుడుగారి లాంటి ఉత్సాహవంతులైన యువకులను కూడా ఢిల్లీ తీసుకొని వెళ్ళి ఈ రాష్ట్రం వారికి జరుగుతున్న అన్యాయం చెప్పి న్యాయం జరిగేట్లుగా ప్రయత్నించాలి. జబ్బు ఒక దగ్గర ఉంటే వైద్యం ఇంకో దగ్గర చేస్తే ఈ దేశంలో జబ్బుపోదు. ఎవరికి జబ్బు ఉంటే, ఎక్కడ జబ్బు ఉందో, ఏమి జబ్బుఉందో తెలుసుకొని తగినట్లుగా వైద్యం చేయాలి. అన్నిపార్టీలలో ఉన్న శాసనసభ్యులు, రైతులు కలిసి ఈ తీర్మానం తీసుకొని వెళ్ళి, ఢిల్లీయాత్ర వెళ్ళి, ఢిల్లీలో కూర్చుని ఈ విషయంలో అన్ని సంగతులు బయటపెట్టడానికి ఈ తీర్మానం దోహదం చేస్తుందని ఈ తీర్మానం పెట్టిన శ్రీనివాసుల్ రెడ్డి గారిని అభినందిస్తున్నాను.

Mr Deputy Speaker — On the next Friday, we can continue this Non-Official Resolution I think Mr. Srinivasul Reddy is not having any objection.

Sri N. Srinivasul Reddy — I have no objection, Sir.

Mr. Deputy Speaker:— With the consent of the House, I am to inform that we will continue the same Non-Official Resolution on the next Non-Official day.

The House now stands adjourned till 8-30 a m. on 12th March, 1979.

(The House, then adjourned to meet again at 8–30 a.m on Monday, the 12th March, 1979).

CONTENTS—(Contd.)

PAGE

Government Motions:

re: (1) Constitution of the Committees on Public Accounts, Estimates and Public Undertakings, for 1979-80. .. 569

re: (2) Election of 4 M.L.As. to serve on State Library Committee. .. 570

re: (3) Nominations of the representatives of the State Legislature to serve on various Railway Users Consultative Committees.. 571

re: (4) Nomination of 2 M.L.As. for consultation of Regional Postal Advisory Committee. .. 572

Government Bill:

The A. P. Motor Vehicles Taxation (Amendment) Bill, 1979. .. 573

Annual Financial Statement (Budget) for 1979-80 :—
Demands for Grants. .. 574

Co-operation, Animal Husbandry, Agriculture, Forests, Fisheries

Non-Official Resolutions:

re: Fixing up reasonable prices of paddy and allowing export of paddy to other States.